## పాతబస్తీలో భగ్గుమన్న ముస్లిం సంఘాలు

హైదరాబాద్,అక్టోబర్ 05: ముస్లింలను, ఇస్లాం మతాన్ని కించపరిచేలా యూపీకి చెందిన ప్రముఖ పూజారి యతి నరసింహానంద చేసిన వ్యాఖ్యలపై పాతబస్తీలో ముస్లిం సంఘాలు భగ్గుమన్నాయి. యూపీలోని దాస్నాదేవి ఆలయంలో ఆయన పూజారిగా పనిచేస్తున్నారు. మహ్మద్ ప్రవక్తపై ఆయన చేసిన వ్యాఖ్యలపై నిరసన చేపట్టాయి. హైదరాబా -ద్‌లోని వివిధ ప్రాంతాల్లో యతి నరసిం హానందకు వ్యతిరేకంగా ముస్లింలు ప్రదర్శనలు, నిరసనలు చేస్తున్నారు. నరసింహానందపై చర్యలు తీసుకోవాలని ఎంఐఎం డీజీపీని కోరనుంది.


# నిజం చెప్తాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


## హర్యానాలో పోలింగ్ ప్రశాతం

న్యూఢిల్లీ,అక్టోబర్ 05: హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ప్రశాతంగా ముగిసింది. శనివారం సాయంత్రం 5గంట ల వరకు 60 శాతం పోలింగ్ నమోదు అయింది. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. వెయ్యి 27 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఓట్ల లెక్కింపు అక్టోబర్ 8న జరగ నుంది. శనివారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సా యంత్రం 6 గంటలకు ముగిసింది.


సూర్యాపేట | ఆదివారం 06-10- 2024 | ఎడిటర్: కాముళ్ల కాంతయ్య | సంపుటి : 3 | సంచిక : 216 | పేజీలు : 4 | వెల: రూ.1/-


# హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం



హైదరాబాద్,అక్టోబర్ 05: హైడ్రా ఆర్డినెన్స్‌కు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మఆమోదం తెలి పారు. హైడ్రాకి చట్టబద్ధత కల్పి స్తూ ఆర్డినెన్స్‌పై సంతకం చేశారు. అయితే.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన హైడ్రా ఆర్డినె న్సుకు గవర్నర్ ఆమోదం తెలపడంతో తక్షణం అమల్లోకి వచ్చింది. హైడ్రా కు చట్టబద్ధత లేదంటూ విపక్షాల నేతలు విమర్శలు చేస్తుండడం, హైకోర్టులో పిటీషన్లు దాఖలు చేస్తున్న సమయంలోనే ప్రభుత్వ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలపడం విశేషం.కూల్చివేతలపై దాఖలైన వేర్వేరు పిటీషన్లపై జరిగిన విచారణల్లో వివరణ ఇవ్వాలంటూ హైడ్రా కమిషనర్‌కు, రాష్ట్ర ప్రభు త్వానికి ఇప్పటికే నోటీసులు జారీ అయ్యాయి. తదుపరి విచారణ ఈ నెల 14న జరగనున్నందున ఆర్డినెన్సు విషయమై హైకోర్టుకు అడ్వొకేట్ జనరల్ వివరించే అవకాశమున్నది హైడ్రాకు చట్టబద్ధత కల్పించడంతో గెజిట్ విడుదలైన తేదీ నుంచే హైడ్రా ఉనికిలో ఉ న్నట్లయింది.

# ఎవరినీ అనాథలను చేయబోం...

## ప్రత్యామ్నాయం చూపిస్తాం - మూసీ నిర్వాసితులపై సీఎం రేవంత్ కీలక ప్రకటన..



హైదరాబాద్,అక్టోబర్ 05: మూసి నిర్వాసితులను ఆదుకునే అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వారందరినీ ఆదుకుంటుంద న్నారు. ఎవరినీ అనాదలను చేయబోమన్నారు. ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు సీఎం. అంతేకాదు.. ఎవరైనా వచ్చి రెచ్చగొడితే వారి మాటలను నమ్మొద్దని, వారి ఫామ్ హౌ జ్‌లను కాపాడుకోవడానికే డ్రామాలాడుతున్నారని సీఎం విమర్శించారు. శనివారం నాడు కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భం గా ప్రసంగించిన ఆయన.. మూసీ నిర్వాసితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మూసీ నిర్వాసితులు అధైర్యపడొద్దని.. ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. మూసీ బాధితులకు అండగా ఉన్నట్లు మాట్లాడే వారంతా పేదలకు ఏం చేద్దామో.. వారిని ఎలా ఆదుకుందామో చెప్పాలని కోరారు. ఇళ్లు ఇద్దామా..డబ్బులు ఇద్దామా.. ప్రభు త్వ స్థలాలు ఇద్దామా.. అని వి పక్ష నేతలను సీఎం ప్రశ్నిం చారు. హైదరాబాద్ నగరా న్ని నీటి ప్రమాదం నుంచి కాపాడాలని.. ప్రజల మం చి కోసమే ప్రభుత్వం ఆ లోచిస్తోందన్నారు సీఎం రేవంత్. మూసీ దగ్గర ఉన్న వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరంలో ఒక్క కుటుంబమే లక్ష కోట్లు మింగిందంటూ కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు సీఎం రేవంత్. మూసి బాధితులు అందరిని ఆదుకోవడానికి పట్టుమ ని రూ.పదివేల కోట్లు కూడా కావన్నారు. పేదల కోసం పదివేల కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం వెనుకాడబోదన్నారు. ఈటెల రాజేందర్, కేటీఆర్, హరీష్ రావు సచివాలయానికి రావాలని.. ప్రజలకు ఏం చేద్దామో చర్చిద్దామని సీఎం రేవంత్ పిలుపుని చ్చారు. మూసీ విషంతో బతుకుతున్న నల్లగొండను ఎలా ఆదుకోవాలో చర్చిద్దామన్నారు. ఇలాగే వదిలేసి మూసీని మూసేద్దామా? అని ప్రశ్నించారు. ప్రధా ని మోదీ సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటుంబాలనుతరలించారని.. కేవలం 16వేల కుటుంబాలకే పరిహారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిదే హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రం ట్ చేస్తే ఈటెల రాజేందర్‌కు వచ్చిన ఇబ్బంది ఏంటి? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అకౌం ట్‌లో రూ. 1,500 కోట్లు ఉన్నాయని.. అందులోంచి మూసీ బాధితులకు రూ. 500 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ డిమాండ్ చేశారు. ఈ డబ్బులను మూసీ నిర్వాసితుల కుపంచిపెడదా మన్నారు. గజ్వేల్‌లో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉందని.. అందులోకి 500 ఎకరాలు దానం చేస్తే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని సీఎం అన్నారు.

## పదేళ్ల బాలికపై హత్యాచారం... పోలీస్ స్టేషన్‌ను తగులబెట్టిన ఆందోళనకారులు

కోల్‌కతా,అక్టోబర్ 5: పశ్చిమబెంగాల్ లోని సౌత్ 24 పరిగణాల జిల్లాలో మరో ఘాతుకం చోటుచేసుకుంది. పదేళ్ల బాలికపై అత్యాచారం జరిపి హత్య చేసిన ఘటన తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. బాలిక మృతదేహం కృపాఖాలి గ్రామంలోని గంగానది ఒడ్డున కనిపించడంతో ప్రజలు ఆందోళనకు దిగారు. సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు ఆందోళనకారులు నిప్పుపెట్టారు.

నాలుగో తరగతి చదువుకుంటున్న విద్యార్థిని శు క్రవారం రాత్రి ట్యూషన్ నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా కనిపించకుండా పోయింది. శనివారం ఉదయం ఆమె మృతదేహం కనిపించింది. దుండగులు ఆమెపై అత్యాచారం జరిపి హత్యానంతరం మృతదేహాన్ని కాలువ పక్కన విసిరేశారు. హత్యాచార ఘటన వెలుగుచూడటంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది.

## డిసెంబర్ నాటికి అర్హులైన పేదలకు ప్రభుత్వ భూములు: మంత్రి పొంగులేటి



తిరుమలగిరి(సాగర్),అక్టోబర్ 05: ధరణి పోర్టల్‌తో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటలు ఆడిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పే ర్కొన్నారు. శనివారం మంత్రి పొంగులేటి నల్లగొం డలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధరణిలోని లోపాలను పరిష్కరిస్తు న్నట్లు తెలిపారు. యాచారం, తిరుమలగిరి మండ లాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసినట్లు పేర్కొ న్నారు. భవిష్యత్‌లో భూమి విషయంలో రైతన్నకు ఎలాంటి భయం లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ధరణి ప్రక్షాళన విషయంలో ప్రతిపక్షాల సలహాలు, సూచనలు స్వీకరిస్తామని అన్నారు. గతంలో భూమి లేకున్నా పాస్ పుస్త కాలు సృష్టించి రైతుబంధు తీసుకున్నారని గుర్తుచే శారు. నిజమైన రైతులకు లబ్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. డిసెంబర్ నాటికి అర్హులైన పేదల కు ప్రభుత్వ భూములు పంచుతామని కీలక ప్రకటన చేశారు. నాగార్జున సాగర్ నియోజకవర్గా నికి 5 వేల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ధరణి ప్రక్షాళన విషయంలో ప్రతిపక్షాల సలహా లు, సూచనలు స్వీకరిస్తామని అన్నారు. గతంలో భూమి లేకున్నా పాస్ పుస్తకాలు కాగా, తెలంగాణ లో త్వరలోనే కొత్త ఆర్వోఆర్ చట్టం అమల్లోకి రానుంది. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండే విధంగా చట్టాన్ని రూపొందించినట్లు పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈ కొత్త చట్టం రూపకల్పన విషయంలో ప్రజల అభిప్రా యాలు పరిగణలోకి తీసుకుంటామని పొంగులేటి పేర్కొ న్నారు. ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. ఇప్పటికే చాలా భూసమస్యలు పెండింగ్‌లో ఉ న్నాయని మంత్రి వివరించారు. కొత్త చట్టం తీసు కొచ్చి.. అందరి భూ సమస్యలను వీలైనంత త్వర గా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిఘా పెట్టాలి..

### అధికారులతో మంత్రి దామోదర



హైదరాబాద్,అక్టోబర్ 05: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను అభ్యంతరాలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు ఆదేశాలిచ్చారు. మంత్రి అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలుపై తాజాగా జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. సన్నాలను, దొడ్డు ధాన్యమును విడిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సన్నాలకు 500 రూపాయల బోనస్‌ను అందించాలని తెలిపారు. జిల్లాలో ధాన్యపు కొనుగోలు కేంద్రాలను పెంచాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, రవాణా వాహనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు చేరే వరకు అధికారులు బాధ్యత వహించాలని మంత్రి అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిఘా ఉంచాలని, ఇతర రాష్ట్రాల నుంచి సన్నరకం ధాన్యం రవాణా కాకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని అప్రమత్తం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు రైతులకు 48 గంటల్లో వారి ఖాతాలో జమ అయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలులో రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, పోలీసులు, సహకార శాఖ, ఐకేపీ, రవాణా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## చేసిందంతా చేసి ఇప్పుడు తలవంచుకుంటే ఏం లాభం..?

# మోదీపై రాహుల్ విసుర్లు...



ముంబై అక్టోబర్ 05:, ప్రజాస్వామ్యాన్ని, దేశంలోని వ్యవస్థలను బీజేపీ ప్రభుత్వం నీరుగారుస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీఆక్షేపిం చారు. ప్రజలను భయపెడుతూ, రాజ్యాంగాన్ని, ఆయా సంస్థలను నాశనం చేస్తూ ఇప్పుడు ఛత్రపతి శివాజీ ఎదుట తలవంచి నమ-స్కరించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉ ండదని అన్నారు. కొల్హాపూర్‌లో శనివారంనాడు జరిగిన ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాహుల్ పాల్గొన్నారు. ఇటీవల సింధుదుర్గ్ జిల్లా రాజ్‌కోట ఫోర్ట్‌లోని 35 అడుగుల శివాజీ విగ్రహం కుప్పకూలిన ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ రాహుల్ తాజా వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ 2023 డిసెంబర్ 4న రాజ్‌కోట ఫోర్ట్‌లోని శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అయితే, భారీ వర్షాలతో గత ఆగస్టు 6న ఆ విగ్రహం కూలిపోవడం రాజకీయ దుమారానికి దారితీసింది. ఆ ఘటన అనంతరం గత ఆగస్టులోనే మహారాష్ట్రలో పర్యటించిన సందర్భంగా శివాజీ విగ్రహం ఘటనపై ప్రధాని క్షమాపణలు చెప్పుకున్నారు. ఛత్రపతి శివాజీ అంటే ఒక పేరో, రాజో కాదని, తమకు దైవమని అన్నారు. ఈరోజు ఆయనకు తలవంచి క్షమాపణలు చెప్పుకుం టున్నానని అన్నారు. కాగా, కొల్హాపూర్‌లో శివాజీ విగ్రహావిష్కరణకు వచ్చిన రాహుల్ గాంధీ పరోక్షంగా ఇటీవల కూలిన శివాజీ విగ్రహాన్ని ప్రస్తావిస్తూ, శివాజీ సందేశం దేశప్రజలందరికీ వర్తిస్తుందన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజు, షాహు మహారాజ్ వంటి వీర యోధులు లేకుంటే అసలు రాజ్యాంగమే ఉండేది కాదని అన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని, కీలక సంస్థలను బీజేపీ ప్రభుత్వం నీరు గారుస్తోందని ఆరోపించారు.

## ఇరాన్ అణుస్థావరాలను ధ్వంసం చేయాలి: ట్రంప్



న్యూఢిల్లీ,అక్టోబర్ 05: ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ అణుస్థావరాలను ఇజ్రాయెల్ ధ్వంసం చేస్తుందని తాను భావిస్తున్నానని పేర్కొన్నారు. నార్త్ కరోలినాలోని ఫయెట్‌విల్లేలో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన ఈమేరకు వ్యాఖ్యానించారు. ఇరాన్ అణు కేంద్రాలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుందనే అంశంపై ఇటీవల అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌ను ఓ విలేకరి ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు బైడెన్ స్పందించలేదు. ఈ క్రమంలో ట్రంప్ బైడెన్ వైఖరిని తప్పుబట్టారు. 'ఇరాన్ ఇటీవల ఇజ్రాయెల్‌పై జరిపిన క్షిపణి దాడులకు ప్రతిస్పందనగా.. ఇరాన్ అణుస్థావరాలను ధ్వంసం చేయాలి. ఆ తర్వాత వాటి గురించి చింతించాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ చమురు కేంద్రాలపై కాకుండా ఇజ్రాయెల్ ప్రత్యామ్నాయం ఆలోచించాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పేర్కొన్నారు.

## నటుడు రాజేంద్ర ప్రసాద్ ఇంట్లో తీవ్ర విషాదం.. - గుండెపోటుతో కూతురు మృతి



హైదరాబాద్,అక్టోబర్ 05: టాలీవుడ్ నటుడు, నట కిరీటి రాజేంద్రప్రసాద్ ఇంట్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి ఆయన కూతురు గాయత్రి (38)కి హఠాత్తుగా గుండెపోటు రావడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తుండగానే తుది శ్వాస విడిచారు. అయితే, గాయత్రికి భర్త, ఓ కుమారుడు, కూతురు ఉన్నారు. చిన్న వయసులోనే తమ కళ్ల ముందే కూతురు గుండెపోటుతో ప్రాణాలు కోల్పోవడాన్ని చూసిన రాజేంద్ర ప్రసాద్ దంపతులు కన్నీరుము న్నీరు అవుతున్నారు. గాయత్రి పార్థివ దేహాన్ని రాజేంద్ర ప్రసాద్ నివాసం ఉంటున్న కేపీహెచ్‌బీ కాలనీలోని ఫార్చ్యూన్ విల్లా 226 లో సందర్శనకు ఉ ంచారు. ఈ వార్త తెలిసిన పలువురు సినీ ప్రముఖులు ఒక్కొక్కరుగా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శిస్తున్నారు.టాలీవుడ్ సీనియర్ నటుడు, నటకిరీటి రాజేంద్రప్రసాద్ కుమార్తె గద్దె గాయత్రి (38) శుక్రవారం నాడు హార్ట్‌ఎటాక్‌తో మరణించడంతో సినీ ఇండస్ట్రీలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుమార్తె మరణాన్ని జీర్ణించుకోలేక రాజేంద్రప్రసాద్ కన్నీరుమున్నీరవుతుండగా.. పలువురు సినీ ప్రముఖులు ఆయనను పరామర్శించారు. ఈ క్రమంలోనే టాలీవుడ్ హీరోలు పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీయార్ రాజేంద్ర ప్రసాద్‌కు తలమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.'ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ కుమార్తె గాయత్రి హఠాన్మరణం దిగ్భ్రాంతి కలిగించింది. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. పుత్రిక వియోగాన్ని తట్టుకొనే మనోధైర్యాన్ని ఆయనకు ఇవ్వాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నాను" అంటూ స్టార్ హీరో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన సానుభూతిని ప్రకటించారు.అలాగే మరో స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. "నాకు అత్యంత ఆప్తులైన రాజేంద్ర ప్రసాద్ గారి కుమార్తె గాయత్రి గారి మరణం చాలా విషాదకరం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.

## ఆర్థిక సాయం అందజేసిన ప్రజల మనిషి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం అక్టోబర్5,(నిజం చెప్తుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన ఉప్పరమెని ఆగయ్య ముదిరాజ్ అనారోగ్యంతో మృతి చెందాడు. వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి 5000 ఐదు వేల,రూపాయలు ఆర్థిక సాయం గా అందజేసిన ప్రజల మనిషి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ ఆర్థిక సహాయం మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరమెని యాదయ్య,క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్ చేతుల మీదుగా కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు నయీమ్ షరీఫ్,పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,జక్క ఋషి,పూలమోని నరసింహ,గట్టు గోపాల్,మారగోని లక్ష్మయ్య,ఎర్రోళ్ల లింగస్వామి,రేవన పెల్లి గోపాల్,పుచ్చుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ చిల్క మధుసూదన్ రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేపల్లి రవీందర్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం ,అక్టోబర్5,(నిజంచెప్తుతాం) :సంస్థాన్ నారాయణపురం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా గఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్గా చిలక మధుసూదన్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లేపల్లి రవీందర్ రెడ్డి ఆయనను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

## రేషన్ కార్డుతో సంబంధం లేకుండా 2లక్షల రైతు రుణని మాఫీ చేయాలి




. టీఎస్సీవీ అధ్యక్షుడు నర్రి స్వామి కురుమ

సంస్థాన్ నారాయణపురం అక్టోబర్5,(నిజం చెబుతాం): తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గం కంటెస్టెండ్ ఎమ్మెల్యే అభ్యర్థి బోనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్టెండ్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాల వల్ల అనేకమందికి కొత్త రేషన్ కార్డులు 10 సంవత్సరాల నుంచి రాలేదు కాబట్టి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రెండు లక్షల రుణమాఫీని వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు అనిమల్ల శ్రీరామ్,రామ్ ప్రతిజ్ఞ చారి, ముషాం చంద్రశేఖర్, వీరస్వామి,రసమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాక వెంకటస్వామి జయంతి వేడుకలు



తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి కాక

మునుగోడు అక్టోబర్ 05 :(నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ మాలమహానాడు ఆధ్వర్యములో పేదల పక్షపాతి బడుగుబలహీనవర్గాల ఆశాజ్యోతి కాక వెంకటస్వామి 95 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా కాక చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు..ఆయన సేవలను కొనియాడారు.జాతీయ మాలమహానాడు నాయకులు పెరుమాల్ల ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ... బడుగు బలహీనవర్గాల ప్రజల్లో వెలుగులు నింపిన వ్యక్తి కాక అని అన్నారు.కార్మిక ఉద్యమాల్లో ఆయన ప్రత్యక్షంగా పోరాటం చేశారని, పెద ప్రజల ఇండ్ల స్థల సౌకర్యం కల్పించిన మహనీయుడు కాక అని గుర్తుకు తెచ్చారు.కాక అందరివాడు అని తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి కాక అన్నారు.జాతీయ మాలమహానాడు నాయకులు సీనియర్ నాయకులు ముచ్చపోతుల నర్సింహ,మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లపు బాల శివ రాజు, మాలమహానాడు నాయకులు బోళ్ల సైదులు, ఈద యాదయ్య,గోలి హుస్సేన్,కట్ట నర్సింహ,గంగుల కృష్ణయ్య,దాసరి సాయి కుమార్,గోలి వెంకటేష్ ,

## ఓయూలో ఘనంగా కాక వెంకటస్వామి 95వ జయంతి వేడుకలు



మిర్యాలగూడ అక్టోబర్ 5 (నిజం న్యూస్)

దివంగత నేత కాక వెంకటస్వామి 95వ జయంతి వేడుకలను ఆల్ మాలా స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓయూ అంసా అధ్యక్షుడు నామ సైదులు మాట్లాడుతూ, దళిత, బడుగు బలహీన వర్గాల కోసం, స్వరాష్ట్ర తెలంగాణ సాధన కోసం తన జీవితాంతం పాటుపడ్డ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి (కాకా) పాత్రను గుర్తుచేశారు. పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నేత కాకా అని, ఆయన పేరును పెద్దపెల్లి జిల్లాకు పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ వేడుకలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ, "కాక వెంకటస్వామి ప్రజాసేవలో అద్భుత వ్యక్తిత్వం కలిగిన నేత. అతని జీవితపర్యంతం పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడ్డారు. దళిత, బడుగు బలహీన వర్గాలకు ఆయన అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వలిగొండ నరసింహ, టీఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్, టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ నాయక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరబోయిన లింగం యాదవ్, విద్యార్థి నాయకులు కరుణాకర్, రమేష్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ అక్టోబర్ 5 (నిజం న్యూస్)

ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డ్, ఇందిరమ్మ కాలనీలో జరిగిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అమ్మవారి దయవల్ల ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు బాగా పండాలని, నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా జీవించాలంటూ" ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## యాదగిరి పల్లి శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రుల మహోత్సవం - మూడవ రోజు విశేషాలు



మిర్యాలగూడ అక్టోబర్ 5 (నిజం న్యూస్)

యాదగిరి పల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవి శరన్నవరాత్రుల మహోత్సవం మూడవరోజు భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఈ సందర్భంగా అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవాలయ నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గ్రామ పెద్దల సహకారంతో గత 24 సంవత్సరాలుగా వైదిక విధానాల్లో శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులు దుర్గమ్మను సేవించి తరించవలసిన అవసరాన్ని పేర్కొన్నారు.మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరీ శ్రీనివాస్ దంపతులు ఈరోజు అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానం చేశారు. ఈ పూజా కార్యక్రమంలో పీటల మీద కూర్చున్న అప్పనబోయిన రామకృష్ణ దంపతులు, పాక మధు దంపతులు, పాక అంజయ్య దంపతులు, అలాగే తిప్పన ప్రతాప్, దుండిగాల శివ, మండే మణిదీప్, ఊరుకొండ రవి, నక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో అన్నదానం నిర్వహించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడ బోయిన అర్జున్

మిర్యాలగూడ అక్టోబర్ 5 (నిజం న్యూస్)



మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేటలో దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడ బోయిన అర్జున్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపియన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్ హాజరై పూజలు నిర్వహించి, అన్నదానం ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలగాని వెంకటేష్ మాట్లాడుతూ, "తమ్ముడు బోయిన అర్జున్ అన్న ప్రసాదం చేయడం ఎంతో సంతోషకరం. ఆయన బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి. ఏ పని చేయమన్నా ఎప్పుడు ముందుంటారు. పదో వార్డులో వినాయక చవితి, నవరాత్రుల ఉత్సవాలలో కూడా ఆయన అన్నదానం చేయడం వల్ల గల్లీ గల్లీకి మంచి కార్యక్రమాలు అందుతున్నాయి," అని పేర్కొన్నారు.ఆయన తమ ప్రసంగంలో, "తమ్మడ బోయిన అర్జున్ కి, వారి కుటుంబానికి దేవుడు ఆశీస్సులు అందించాలని, రాబోయే రోజుల్లో వారు మరింత పెద్ద స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను," అని అన్నారు. అదేవిధంగా, "మిర్యాలగూడ ఎమ్మెల్యే గెలుపు కోసం అర్జున్ నియోజకవర్గం మొత్తం సుడిగాలి పర్యటన చేసి, కష్టపడి ప్రచారం నిర్వహించారు. చిన్నతనం నుండే సలుకునూరు ఎంపిటిసిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, మంచి పేరు తెచ్చుకున్నారు," అని పొగడ్తలు అందించారు.

## విద్యార్థులను అభినందించిన ఆలేరు ఎస్ఐ రజినికర్




ఆలేరు అక్టోబర్ 5 (నిజం చెప్తుతాం)

రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రెసిడెంట్ మాస్టర్ దర్శనం క్రాంతి ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో సుమారు 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆలేరు ఎస్ఐ రజినికర్ చేతుల మీదుగా బెల్ట్ లు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు తోపాటు కరాటే నేర్చుకోవడం చాలా అవసరం అని తెలిపారు.ప్రస్తుతం సమాజంలో అమ్మాయిలపై జరుగుతున్నా అకృత్యాలను అరికట్టడానికి ప్రతి విద్యార్థి కరాటే నేర్చుకోవాలని అన్నారు.అనంతరం మెడల్స్ సాధించిన విజేత లందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## కాక వెంకట్ స్వామి 95వ జయంతి సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి నివాళులు



మిర్యాలగూడ అక్టోబర్ 5 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని వై జంక్షన్ వద్ద నేడు కేంద్ర మంత్రి స్వర్గీయ కాక వెంకట్ స్వామి గారి 95వ జయంతి సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాక వెంకట్ స్వామి గారి జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధనకు అంకితం చేసిన దార్శనిక నేతగా గుర్తించారు. ఆయన చేసిన సేవలు పేద ప్రజల సంక్షేమం కోసం నిలిచిపోయిన అజరామరమైన ఆదర్శం అని కొనియాడారు.వారి జీవితం, ప్రజా సేవా మార్గదర్శకత్వం యువతకు పునాదులు అందించిందని, ఈ సమాజంలో అనేక నాయకులకు ప్రేరణగా నిలిచారని పేర్కొన్నారు. కాక వెంకట్ స్వామి గారి సేవలను ఆయన కుమారులు, మనవళ్లు మరింత విస్తృతం చేస్తున్నారని, వారి కుటుంబం సమాజం పట్ల నిబద్ధత చూపుతూ ముందుకు సాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి.ఎల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచడంపై మండిపడ్డ సిపిఐ పార్టీ నాయకులు




ఆలేరు అక్టోబర్ 5 (నిజం చెప్తుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం సమావేశానికి చౌడబోయిన పరశు రాములు అధ్యక్షుడ వహించారు.ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచడం వల్ల సామాన్యులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఏర్పడిందని,పప్పు దినుసులు,నూనె ఉల్లిపాయ, కూరగాయలు ఇలా అనేక వాటిపై రేట్లు పెంచడం వల్ల పేదలు సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వీటిపై ధరలు తగ్గించాలని అనేక పోరాటాలు సిపిఐ పార్టీ చేపట్టడం జరుగుతుందనీ,కేంద్రంలో ప్రధాన మంత్రి మోడీ ప్రభుత్వం ధరలను అదుపులో పెట్టకుండా ప్రజలతో చెలగాటమాడుతున్నరని అన్నారు.ఇప్పటికైనా పెరిగిన ధరలను తగ్గించకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజలను చైతన్య చేసి పెద్ద ఎత్తున ఆందోళ కార్యక్రమాలను చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం 11 గంటలకు ఆలేరులో బస్ స్టేషన్ దగ్గర నిరసన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమాలకు ప్రజలు రైతులు రైతు కూలీలు కార్మికులు శ్రమజీవులు కష్టజీవులు ప్రజలు అందరు కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెక్క వెంకటేష్ కోరారు. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య,శాఖ కార్యదర్శి రవి,పోతు ప్రవీణ్,గిరబోయిన సామి,ఆంజనేయులు,బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో గ్రామ అభివృద్ధి చేస్తున్న గుర్రాల ప్రశాంత్



తుర్కపల్లి,అక్టోబర్ 05(నిజం చెప్తుతాం) :

తుర్కపల్లి మండలం ఇంద్రనగర్ గ్రామ పరిధిలోని భీమరి గూడెం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఇంద్రనగరం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రాల ప్రశాంత్ అన్నారు . శనివారం బతుకమ్మ పండుగ సందర్భంగా భీమరి గూడెంలో తన సొంత నిధులతో గ్రామం లోని వీధులను శుభ్రపరిచారు. అనంతరం బతుకమ్మ ఆడే స్థలాన్ని డోజర్ ట్రాక్టర్ సహాయంతో మైదానాన్ని శుభ్రపరిచారు. ఆయన చేస్తున్న పనులకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ దాకు నాగేష్, నాయకులు మోర ఇస్తారి, రమణబైన శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీజేపీ నాయకులు డొంకెన రాజు గౌడ్



తుర్కపల్లి, అక్టోబర్ 05(నిజం చెప్తుతాం ) :

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ పాల సంఘం చైర్మన్ బందారి నరసింహులు అనారోగ్యంతో మరణించడంతో బీజేపీ నాయకులు డొంకెన రాజు గౌడ్ శనివారం 50 కిలోల బియ్యం మరియు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మడిగే వెంకటస్వామి, భాను,శేఖర్, సతీష్, కార్తీక్, వేణు వంశీ, దుర్గా, బషీర్, రాజు, కృష్ణ, బాలరాజు, నితీష్ ,మహేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలలో బతుకమ్మ సంబరాలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 05(నిజం చెప్తుతాం)

వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు మరియు పాలిటెక్నిక్ విద్యార్థులు మరియు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు బతుకమ్మ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాత్సల్య విద్యాసంస్థల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ...తీరొక్క పూలను తెచ్చి పేర్చి ఆడబిడ్డలు సంతోషంగా బతుకమ్మ ఆడుకున్నారు భాద్రపద బహుళపంచమి మొదలుకొని మహాలయ అమావాస్య పితృ అమావాస్య వరకు ఆడబిడ్డలు బతుకమ్మలు ఆడుతారు అనంతరం బతుకమ్మ పండుగ మొదలవుతుంది. నేడు రెండవ రోజు అటుకుల బతుకమ్మ ను మన కళాశాలలో సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరుపుకున్నందుకు విద్యార్థులకు ఆడపడుచులకు బతుకమ్మ సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేశారు. వాత్సల్య విద్యాసంస్థల మరియు శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో తొమ్మిది రకాలుగా బతుకమ్మలను పేర్చి నైవేద్యాలను సమర్పిస్తారు. పూలను పూజించే ఏకైక పండుగ మన తెలంగాణలోని బతుకమ్మ పండుగనే అంటూ తెలంగాణ ఆడబిడ్డల అతిపెద్ద వేడుక బతుకమ్మ అని అన్నారు. శ్రీ చైతన్య జూనియర్ కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ... బతుకమ్మ పండుగను మన తెలంగాణలో మాత్రమే అని అన్నారు.ఈ సందర్భంగా వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గాప్రసాద్,

అకాడమిక్ ఇంచార్జ్ గొల్లపల్లి సురేష్, రామకృష్ణ వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి వెంకట్ రెడ్డి,అకాడమిక్ ఇంచార్జ్ గొల్లెపల్లి సురేష్,హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ కక్కెర్ల రామకృష్ణ,గోగురి వెంకటేష్,సరుగు కరుణాకర్,బేతాళ నర్మద, గోధుమల ప్రతిభ,మధిర పరమేశ్వరి, రామాంజనేయులు,కొంక రేఖ, బత్తిని నర్మద,శృతి నాన్ టీచింగ్ స్టాఫ్ స్వాపిక,కావ్య కల్పన, గోపాలకృష్ణ,శంకర్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అంబోజు మల్లేష్,డైరెక్టర్ యంపల్ల కొండల్ రెడ్డి, సదానందం,భవిత, శ్రీకాంత్,రాము,శైలేష్ , మురళీ,రఫీ,శ్రీ లత, పసల బాలరాజ్,చైతన్య, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ కమిటీలు



సంస్థాన్ నారాయణపురం అక్టోబర్5(నిజం చెపుతాం):

సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం,పొర్లగడ్డ తండా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ అభివృద్ధి కమిటీల ఎంపిక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఆదేశానుసారం గ్రామ అభివృద్ధి కమిటీలను వేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరెంటు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ సంక్షేమ సామాజిక పథకాలు ప్రజలకు గ్రామాల వారుగా చేరవేసే విధముగా గ్రామ అభివృద్ధి కమిటీలు వేయడం జరుగుతుందని చెప్పారు.ప్రతి ఒక్కరు భాగస్వామ్యం ప్రభుత్వ విధానాలను ప్రజాపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పానుగోడు బాలు నాయక్,డిసిసి ప్రధాన కార్యదర్శి కరెంటోతు బిక్షపతి నాయక్,డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమల్ల వెంకటేష్ గౌడ్,కత్తుల లక్ష్మయ్య, జక్కలి ఐలయ్య యాదవ్,మాజీ ఎంపీపీ బుజ్జి నాయక్,పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



సంస్థాన్ నారాయణపురం ,అక్టోబర్5,(నిజం చెపుతాం):గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన సంస్థాన్ నారాయణ పూర్ మండలం వాచ్యతండా సీనియర్ డీలర్ వాంకుడొతు రత్తు నాయక్,కుటుంబ నికి జిల్లా రేషన్ డీలర్లు సంఘము ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు50,000 యాభై వేల,రూపాయల ఆర్థిక సహాయం జిల్లా అధ్యక్షుడు ఎలాగల రాజయ్య,రాష్ట్ర కార్యదర్శి కందుల శంకర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోయలగూడెం వెంకటేశం,జిల్లా ఉపాధ్యక్షుడు ఐతరాజు యాదయ్య,జిల్లాకోశాధికారి ఎడ్ల దర్శన్ రెడ్డి,మండల అధ్యక్షుడు దూడల బుచ్చయ్య,డీలర్లు చిలుకూరి శ్రీనివాస్,కొలను సుదర్శన్,సిహెచ్ సత్యనారాయణ,కొనరెడ్డి లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధికి రూ. 5 లక్షలు ప్రకటించిన: ఫౌండేషన్ చైర్మన్ వేధిరే మేఘా రెడ్డి



మునుగోడు అక్టోబర్ 05 (నిజం న్యూస్): మునుగోడు మండలం కొంపల్లి గ్రామాల్లో పూర్తిగా గొలుసు దుకాణాలు నిర్మూలన చేస్తే ఆ గ్రామ పంచాయతీ అభివృద్ధికి రూ. 10 లక్షలు నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఇప్పటికే అమలు చేస్తున్నారు... ఎమ్మెల్యే అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకోని కొంపల్లి గ్రామంలో మద్యం పూర్తిగా నిర్మూలిస్తే వేదిరే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 5 లక్షలు సొంతంగా ఇస్తామని ప్రకటించిన ఫౌండేషన్ చైర్మన్ వేదిరే మేఘారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రమాదానికి కారణమైన రోడ్డు కిరువైపుల చెట్లను తొలగించిన మాణిక్ రెడ్డి



రాజాపేట,అక్టోబర్ 5 (నిజంచెపుతాం)పొట్టిమర్రి నుండి చల్లూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న చెట్లని మాణిక్ రెడ్డి తొలగింపజేశారు పలుమార్లు యాక్సిడెంట్లు కావడంతో అడిగిన వెంటనే స్పందించి సహకరించి శనివారం ఇరువైపుల చెట్లను ధర్మగారి మాణిక్ రెడ్డి తొలగింప చేశారని గ్రామస్తులు చెప్పారు.గ్రామ ప్రజల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదములు చెప్పారు. ఈ కార్యక్రమంలో గంగు రాజు రెడ్డి,బొంత సుధాకర్,సామల రమేష్,గుంటి భగవంతు,గంగు పాపిరెడ్డి,గుంటి శ్రీరాములు, గంగు జలంధర్ రెడ్డి,సాగ నవీన్,చాడ స్వామి,ఆముదాల అజయ్, రేణిగుంట సాయి,బండపల్లి ప్రశాంత్, గుమ్ముల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత జీవితాన్ని సమాజసేవలో గడపాలి



మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

మిర్యాలగూడ అక్టోబర్ 5 (నిజం న్యూస్)

పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులంతా వారి విశ్రాంత జీవితాన్ని సమాజసేవలో గడపాలని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సూచించారు. మిర్యాలగూడ పట్టణంలో విద్యా నగర్ కాలనీకి చెందిన వైద్య, ఆరోగ్య శాఖలో కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్ గా (సీహెచ్ఓ) పలు ప్రాంతాల్లో సేవలందించిన ఓంకారమ్మ శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఓంకారమ్మ నివాసానికి భాస్కర్ రావు వెళ్లారు. ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, అంగోతు లలిత హాతీరాంనాయక్, దామరచర్ల మాజీ ఎంపీటీసీ సోము సైది రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. హమీద్ షేక్

# రైతులందరికి రుణ మాపి



తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

నియోజకవర్గం అభివృద్ధి కి రాజగోపాల్ రెడ్డి పక్క ప్రణాళికలు

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్5,(నిజం చెపుతాం):కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి రైతుకుటుంబ నికి 2 రెండు లక్ష ల వరకు పంట ఋణ లను ప్రభుత్వం మాపి చేస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు.శనివారం చిల్లపురం లో కాంగ్రెస్ మండలం పార్టీ అధ్యక్షులు కరెంటోతూ శ్రీనివాస్ అధ్యక్షతన డాకుతండా, కొర్రతండా,చిల్లాపూర్, లచ్చమ్మగూడెం,గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏక కాలం లో రాష్ట్రంలో 22లక్షల మంది కి18 వేల కోట్ల రూపాయలును కాంగ్రెస్ ప్రభుత్వం మాపి చేసిందని మిగిలిన రైతులకు కూడా మాపి అవుతుందని చెప్పారు.బిర్ఎస్,బీజేపీ లు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మబోరాని పేర్కొన్నారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుజ్జి,జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శిలు ప్రేమిచేందరరెడ్డి,బిక్షపతి నాయక్,జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,సీనియర్ నాయకులు కత్తుల లక్ష్మయ్య, చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పానుబోతు బాలు నాయక్,యువజన నాయకులు రెడ్యా నాయక్,ఏర్పుల సుదర్శన్, జక్కలి విక్రమ్,మాజీ సర్పంచ్ లచ్చిరాం,మాజీ ఎంపీటీసీ బస్సిలాల్,కొర్ర శంకర్, మేరుగు జంగయ్య,లాలు,పడుసగోని నరసింహ,నాను,రామోజు కుమార్,జాగ్రం, రాజు,పగిల్ల శేఖర్,రవీందర్,నాయకులు పాల్గొన్నారు,తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో దుర్గామాతకు ప్రభుత్వ విప్ బీర్ల ప్రత్యేక పూజలు



నమిల కేదారి నర్సమ్మ నిర్వహించిన మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన బీర్ల ఐలయ్య

రాజాపేట,అక్టోబర్ 5( నిజంచెపుతాం)

రాజపేట మండల కేంద్రంలో రాక్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో శనివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజారి చలివేదుల రాజేశ్వరి శర్మ మంత్రోచ్చారణలు చేస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం నమిల కేదారి నరసమ్మ దంపతులు నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. నమిల కేదారి నరసమ్మ దంపతులను రాక్స్ యూత్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్,ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్,నమిల నరేష్ గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, భక్తులు గ్రామస్తులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం రేణిగుంట గ్రామంలోని దుర్గామాత అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

# భూసమస్యల పరిష్కారానికి తిరుమలగిరి పైలెట్ ప్రాజెక్టు-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ అక్టోబర్ 5 (నిజం న్యూస్)

సాగర్ మండలంలోని మండల మరియు గ్రామస్థులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డి నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ, ఆడవిదేవులపల్లి, దామరచర్ల మండలాలలో అటవీ పరిసర గిరిజన రైతుల కోసం కూడా పైలెట్ ప్రాజెక్టు తీసుకొని రావాలని మంత్రి గారిని కోరడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ కూడా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం తెలంగాణలో భూసమస్యల పరిష్కారానికి ఒక కీలకమైన దిశగా మార్గదర్శనమివ్వడమే కాకుండా, ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయాన్ని పెంచే అవకాశం కల్పిస్తుంది.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న భాస్కర్ రావు



మిర్యాలగూడ అక్టోబర్ 5 (నిజం న్యూస్)

మిర్యాలగూడ నియోజకవర్గంలో దామరచర్ల మండలంలో వీర్లపాలెం గ్రామానికి చెందిన కటికం మల్లారెడ్డి కూతుర్ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవాన్ని హౌజింగ్ బోర్డు కాలనీలోని ఎస్పీ కన్వెన్షన్ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు లావూరి మేగ్యానాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, యెడవెల్లి శ్రీనివాస రెడ్డి, లలిత హాతీరాం నాయక్, మాజీ వైస్ ఎంపీపీ కటికం సైదులు రెడ్డి, నాయకులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, సోము సైది రెడ్డి, ధీరావత్ పాచ్చు నాయక్, కామేపల్లి అనంత లక్ష్మీ, వింజం శ్రీధర్, కందుల నాగిరెడ్డి, హనిమి రెడ్డి, రాంపాల్ రెడ్డి, రమావత్ వినోద్ నాయక్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. -హమీద్ షేక్

# 6% ఉన్నోళ్లకు 10% రిజర్వేషన్లు ??




55% ఉన్నోళ్ళకు 27% రిజర్వేషన్లా ?? ఇదెక్కడి న్యాయం...... లింగంగౌడ్

మిర్యాలగూడ అక్టోబర్ 5 (నిజం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలు వల్ల బీసీ,ఎస్సీ,ఎస్టీ లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద మాట్లాడుతూ మొన్న ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో బీసీ లకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు.ఈడబ్ల్యూఎస్" అంటే, ఉన్నత కులాల్లో ఆర్థిక వెనుకబాటు ఆధారంగా విద్య, ఉద్యోగాలలో ఇచ్చే రిజర్వేషన్. వీరికి మొత్తం ఉద్యోగాలలో 10శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారు. సమాజంలో 6శాతం ఉన్న వారికి 10శాతం రిజర్వేషన్లు ఇవ్వ డం దుర్మార్గం. దీనివల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అవకాశాలు కోల్పోతున్నారు. ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు ఉండగా, సమాజంలో 55శాతం పైగా ఉన్న బీసీలకు 27శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయి.ముఖ్యమంత్రి ఒక్కసారి పున పరిశీలించాలి.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాత్రికి రాత్రి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తెచ్చి బీసీలను నట్టేట ముంచారని అన్నారు.ఎవరి జనాభా దామాషా ప్రకారం వాళ్లకు రిజర్వేషన్లు పెంచాలని జాజుల కేంద్ర ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరబోయిన లింగయ్య యాదవ్, తెలంగాణా స్టూడెంట్స్ అసోసియేషను రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, విజయ్ నాయక్

# హైదరాబాదులోనీ పీపుల్స్ ప్లాజా లో సరస్ ఫెయిర్



పుట్టపాక అలేఖ్య సంఘం వారి చేనేత ప్రదర్శన అమ్మకం

చేనేత వస్త్రాలను సందర్శించిన యాదాద్రి భువనగిరి జిల్లా సీఈవో శోభారాణి

సంస్థాన్ నారాయణపురం అక్టోబర్5,(నిజం చెపుతాం):సరస్ ఫెయిర్,ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ పుట్టపాక అలేఖ్య సంఘం వారి నిర్వహించిన వస్త్రాలను సందర్శించిన యాదాద్రి భువనగిరి జిల్లా సీఈవో శోభారాణి,ఎగ్జిబిషన్లో పుట్టపాక చేనేత వస్త్రాలను ప్రదర్శించారు. పుట్టపాక లో తయారై తేలియా రుమాల్,వస్త్రాలను సిల్క్ చీరలు,ఫ్యాబ్రిక్ డ్రెస్ మెటీరియల్,దుప్పట,డబుల్ ఇక్కత్,సారీస్ సికో,సిల్క్ ఫ్యాబ్రిక్ ఇక్కత్ టాప్స్,ఇక్కత్ టవల్స్ ఇక్కత్ లుంగీలు. ఇక్కత్ బెడ్ షీట్స్,వస్త్రాలను అమ్మకం చేస్తున్నారు.ఈ ఎగ్జిబిషన్లో గజం స్వప్న,సంస్థాన్ నారాయణపురం మండల పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గజం శ్రవణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# సంచార జాతులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 05(నిజం చెపుతాం)

సంచార జాతకులకు డిఎన్ టీ నుండి కుల ధ్రువీకరణ పత్రములు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మందుల రవి రేవంత్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సంచార జాతుల జిల్లా సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సంచార జాతులలో చదువుకున్న వారు అతి తక్కువ మంది ఉన్నారు ఆ తక్కువ ఉన్న వారికి కూడా ఉద్యోగాలు లేక ఉపాధి లేక నివాసాలు లేక దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు నేడు సంచార జాతులు ఆర్థికంగా సామాజికంగా భౌతికంగా ఉద్యోగ పరంగా విద్యాపరంగా రాజకీయంగా అన్ని రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రలు అయినటువంటి తమిళనాడు, మాహరాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో సంచార జాతకులకు డిఎన్ టీ నుండి కులదీవికరణ పత్రములు ఇస్తున్నారు కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో కూడా సంచార జాతులకు డిఎన్ టీ ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.సంచార జాతులకు ఇటువంటి రుసుము లేకుండా పోటీ చేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిన్నపురల గుట స్వామి కుమారస్వామి అడివయ్యా రవి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కు హర్షం ప్రకటించిన టి.జె.యు యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 05(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థానిక రహదారి బంగ్లాలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ శనివారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం ప్రభుత్వం మానుకోవాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తీర్పు ఇచ్చిన సందర్భంగా వారికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తరుపున ధన్యవాదాలు తెలిపారు. అభిషేక్ ఉపాధ్యాయ్ అనే జర్నలిస్టుపై యూ పి పోలీసులు నమోదు చేసిన కేసును పరిశీలిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ఐ ఎన్ టి యు సి కృషి



హుజూర్ నగర్ అక్టోబర్ 5 నిజం చెపుతాం

అపరిష్కృతంగా ఉన్నటువంటి ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ఐ ఎన్ టి యు సి కృషి చేస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు.ఫ్రెండ్ షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ సంస్థ వివిధ రంగాలలో సేవ చేస్తున్న వారికి అందించే విశిష్ట డాక్టరేట్ పురస్కారానికి యరగానినాగన్న గౌడ్ ను ఎంపిక చేయటం పట్ల తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ హుజూర్నగర్ ఆధ్వర్యంలో నాగన్న గౌడ్ ని సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది.

ఈ సందర్భంగా యరగాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామీణస్థాయి ఆశా కార్యకర్తల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఫిక్స్డ్ వేతనాలు , ప్రమాద బీమా, హెల్త్ కార్డులు అందించేందుకు గౌరవ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారి సహకారంతో కృషి చేయనున్నట్లు తెలియజేశారు.హుజూర్నగర్లో ఐటిఐ కళాశాల నిర్మాణానికి 14 కోట్లు నిధులు విడుదల చేసినందుకు ఉత్తంకుమార్ రెడ్డి కి ఐ ఎన్ టి యు సి పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య జిల్లా సహాయ కార్యదర్శి చింతకాయల రాము. పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్. ఆశాసంఘ నాయకులు జానకి, నిర్మల, సబిత, సంధ్య ,ఆశాకార్యకర్తలుపాల్గొన్నారు.

### తమిళనాడు తరహాలోవిలేకరులకు పెన్షన్లు అందించాలి



ప్రభుత్వానికిజి సిపిఐ నాయుడు విజ్ఞప్తి

పెన్ పహాడ్ అక్టోబర్ 5 నిజం చెపుతాం:

మన పొరుగున ఉన్న తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా తెలంగాణలో కూడా పాత్రికేయులకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఆయనపెనపహాడ్ మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలుకరాజు శ్రీను తో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.... పాత్రికేయులు ఎలాంటి ప్రతిఫలాపేక్షలేకుండా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులు లాగా పనిచేస్తున్నారని, పత్రిక యాజమాన్యాలు ఎలాంటి జీతభత్యాలు ఇవ్వకున్నా అనేక వ్యయప్రయాసాలకోర్చి, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి పాలకుల దృష్టికి తీసుకెళుతున్నారని ఆ క్రమంలో అనేకమంది పాత్రికేయులు తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకున్నారని కొంతమంది పత్రిక యజమానులు ఎడిటర్లు హత్య గావించబడ్డ సంఘటనలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేకం ఉన్నాయని పాత్రికేయులకు కూడా రాజకీయ రంగు పులిమి వారి పట్ల అనేకమంది అమానుషంగా ప్రవర్తిస్తున్నారని అయినప్పటికీ కేవలం సేవా భావంతోనే పాత్రికేయులు తమ వృత్తిని కొనసాగిస్తున్నారని అలా తమ యావత్ జీవితం పనిచేసి వృద్ధాప్య దశలో అనేక ఆరోగ్య సమస్యలతో ఆర్థిక సమస్యలతో అల్లాడుతున్న వారిని గుర్తించి వారికి నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం సముచితంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారువిలేకరుల యొక్క ఈతి బాధలను గమనంలో ఉంచుకొని వారి న్యాయమైన కోరికలను విశాల హృదయంతో అర్థం చేసుకుని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకొని పాత్రికేయులను ఆదుకోవాలని ఆయన కోరారు

## కరవమంటే కప్ప కోపం.... విడమంటే పాము కోపం.

**అగ్రవర్ణాల వలయంలో చిక్కుకున్న తుంగతుర్తి నియోజకవర్గం.**

**దళిత ఎమ్మెల్యే పై చిన్న చూపు.... తగదు.**

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 5 నిజం చెపుతాం

ఒక్కసారి ఒక మాదిగ సామాజిక వర్గం నుంచి స్థానికుడు ఎమ్మెల్యే అయితే, బాబోయ్.... ఎంతటి వివక్ష చూపిస్తున్నారు.

ఒక దిక్కు తుంగతుర్తి లో కాంగ్రెస్ పార్టీ నిలబెట్టింది నేనే అంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి,ఒకవైపు టికెట్ ఇప్పించింది మేమే అంటూ ఒకవైపు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , రాజగోపాల్ రెడ్డి అదేవిధంగా మీకు ఎమ్మెల్యే ఎలక్షన్లో అన్ని రకాల సహాయ సహకారాలు అందించిన అంటూ ప్రస్తుత ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ విధంగా చెప్పుకుంటూ... పోతే అగ్రవర్ణాలు అంతా కలిసి మూ గుమ్మడిగా దళిత ఎమ్మెల్యే మందుల సామేలుపై, కావాలనే కక్షలు కట్టడం విడ్డూరంగా ఉన్నది.

వీటన్నిటికంటే పలుమార్లు స్టేజీల మీద మా పార్టీ దళితులకు టిక్కెట్ ఇచ్చిందని చెప్పినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరి మాట వినాలి అనే నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

తుంగతుర్తి మాదిగ ఎమ్మెల్యే మందుల సామేలు మీద ఇంత కక్ష... ఎందుకో మరి... కక్షలు కట్టిన వారి ఆటలు సాగుతలేవా... వారి పనులకు అడ్డుపడుతున్నారా.. అన్న సంగతి అర్థం కావడం లేదు..

ఏమన్నా అంటే ఆయన టిఆర్ఎస్ లో ఉన్నటువంటి వారికే ప్రాథమిక ఇస్తున్నారు కాంగ్రెస్ ను కాపాడుకున్నటువంటి కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఒక ఆరోపణ... అయ్యా స్థానిక తుంగతుర్తి నియోజకవర్గం 9 మండల అధ్యక్షులు వారికి నా యొక్క ప్రశ్న మీరందరూ కలిసి తుంగతుర్తి జండా మోసి కష్టపడిన నాయకునికే టికెట్ ఎందుకు ఇప్పించుకోలేకపోయారు ...మీరు ఎవరు కూడా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిర్ణయాలను గౌరవించలేదా అదేవిధంగా గడచిన 20 సంవత్సరాల నుండి పార్టీ కోసం కష్టపడిన వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా ఆయన పైన ఉందని మరొకమారు గుర్తు చేస్తూ....

# మేరీ మదర్ పాఠశాల రూటే.... సపరేటు?

- విద్యాశాఖ ఆదేశాలు.. బేకాతారు.
- సెలవుల్లో యదేచ్ఛగా పాఠశాల నిర్వహణ.
- అధికారులు పట్టించుకోని వైనం•
- సెలవుల్లో పాఠశాల ఎలా నడుపుతారంటూ విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీత...

తుంగతుర్తి అక్టోబర్ 5 నిజం చెపుతాం

ఒకపక్క దసరా సెలవుల్లో పాఠశాల నడప వద్దంటూ అధికారులు చెప్తున్నా మరోపక్క ఈ ఆదేశాలు తో మాకేమి పని అంటూ సెలవుల్లో సైతం పాఠశాల నడుస్తున్న సంగతి తుంగతుర్తి మండలంలో నెలకొంది. విద్యార్థులు తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని క్రిస్టియన్ పాఠశాల జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలను రేఖాతరు చేస్తూ క్లాసులు నిర్వహిస్తున్నారు. ఇదేమంటే మాది క్రిస్టియన్ పాఠశాల మాకు దసరా తో సంబంధం లేదని చెప్తున్నారు. క్రిస్టియన్ పాఠశాల అయినప్పటికీ అందులో బోధిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ క్రిస్టియన్ వాళ్ళు కాదు కదా అంటే వారి దగ్గర సమాధానం లేదు. సెలవులు వచ్చాయని సంబరపడుతున్న విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక తరగతులు నిర్వహించడం ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం విద్యాశాఖ అధికారులకు తెలిసినప్పటికీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారని జోరుగా ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. జరుగుతున్న సంఘటనపై జిల్లా కలెక్టర్ జిల్లా డీఈవో పూర్తి స్థాయిలో విచారణ జరిపి, పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి తండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు కోరుతున్నారు.

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి పాఠశాలకు దసరాకు సెలవులు వర్తిస్తాయి.

సూర్యాపేట జిల్లా విద్యాధికారి అశోక్

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు దసరా సెలవులు ప్రతి పాఠశాల తప్పనిసరిగా ఇవ్వాలని ఉన్నది. కానీ మేరీ మదర్ పాఠశాల లో స్టడీ అవర్స్ పేరుతో క్లాసులు జరిపినట్లు నా దృష్టికి వచ్చింది. పూర్తిస్థాయిలో విచారణ జరిపి ,చర్యలు తీసుకుంటాం...

# ధరలు ఇలా పెరిగితే... పండుగ చేసేది ఎట్టా...!

- పోటా పోటీగా పెరుగుతున్న బియ్యం
- నూనెలు కూరగాయల ధరలు
- ఫైన్ రకం బియ్యం కిలో 70 రూపాయలు పైన..
- ఇప్పటికే 60 రూపాయలకు చేరిన ఉల్లిగడ్డ తర..
- ఇంకా దిగిరాని వెల్లుల్లి..
- టమాట కిలో 100 రూపాయలు..
- అల్లాడిపోతున్న పేద మధ్యతరగతి ప్రజలు...



పెన్ పహాడ్ అక్టోబర్ 5 నిజం చెపుతాం:

జిల్లాలో పండుగల ముందు నిత్యవసరాల ధరలు చుక్కలను తాకుతున్నాయి., రోజురోజుకు నూనెలు, బియ్యం ,కూరగాయల ధరలు పోటాపోటీగా పెరుగుతున్నాయి. రాష్ట్రమంతా ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగ, దసరా సందర్భంగా ధరల పెరుగుదల సామాన్య జనంలో ఆందోళన రేపుతుంది. బియ్యం ధరలు రోజురోజుకు పెరిగిపోతూనే ఉంటే... నూనెలు. కూరగాయల ధరలు గత వారంలోనే ఒక్కసారిగా 20/ నుండి 30 శాతం వరకు పెరగడం ఇబ్బంది గా మారుతుంది ఇలా పెరుగుతున్న నిత్యవసరాల ధరలను బ్లాక్ మార్కెటింగ్ ను నియంత్రించడంపై గాని... సామాన్యులకు తక్కువ ధరలో సరుకులు అందించడంపైన గాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదు, దృష్టి పెట్టకపోవడంతో పలు విమర్శలు వస్తున్నాయి.. సన్న బియ్యం బంగారమైపోతుంది పప్పులతో పోటీపడుతూ రేటు పెరుగుతుంది. జైశ్రీరామ్. సోనా మసూరి. హెచ్ఎంటి రకాల బియ్యం రేటు కిలోవో 70కి పైగా పలుకుతోంది.. వంట నూనెల పై దిగుమతి సుఖాన్ని కేంద్ర ప్రభుత్వం 20% పెంచుతున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో వాటి ధరలు ఒక్కసారిగా పెరిగాయి. పొద్దు తిరుగుడు (సన్ ఫ్లవర్) సోయాబీన్.12.5 శాతం నుంచి 32.5 శాతానికి కేంద్రం ఈనెల 14న ఉదయం ప్రకటన చేయగా అదే రోజు సాయంత్రానికి నూనెల ధరలు 20 రూపాయలకు పైగా పెరిగాయి ఇటీవల వరకు లీటరు105 గా ఉన్న పొద్దు తిరుగుడు నూనె ధర ప్రస్తుతం130–14%శీ% కి చేరింది పామ్ ఆయిల్ రేటు 95 రూపాయల నుండి 120 దాటిపోయింది నిజానికి కొత్తగా దిగుమతి అయ్యే నూనెల పైన పన్ను కానీ ఇప్పటికే దిగుమతి అయ్యి నిల్వ ఉన్న స్టాక్ కేనా అధిక రేటు వసూలు చేస్తుండటం గమనార్యం అంతేకాదు ప్రభుత్వ ఆధ్వర్యంలోని విజయ వంటనూనె ధరలను అమాంతం పెంచేశారు రాష్ట్ర ప్రభుత్వం విజయ వంట నూనెలను తక్కువ ధరకు అందించే అవకాశం ఉన్న ఆ దిశగా చర్యలేవి చేపట్టడం లేదని విమర్శలు ఉన్నాయి.. అందుబాటులో లేని ఉల్లి వెల్లుల్లి భారీ వర్షాలు వరదల నేపథ్యంలో ధరలు భారీగా పెరిగినాయి ప్రస్తుతం రాష్ట్రంలో వెల్లుల్లి కిలో 350 రూపాయలు నుంచి 400 రూపాయల వరకు ఉండగా ఉల్లి ధర కిలో 60 నుంచి 70 వరకు పలుకుతుందని వెల్లుల్లి ఇతర రాష్ట్రాల ఎగుమతి చేసుకుంటున్నారు. వాతావరణ పరిస్థితులు కలిసి రాక దిగుబడి తగ్గిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి ముందు ముందు ఉల్లిగడ్డ ధర 100 కు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పప్పులు కూరగాయల మోత కూడా మోగుతుంది కందిపప్పు. పెసర. మినుములు. శనగ.. ఇలా పప్పుల పెరిగాయి కందిపప్పు ధర నాణ్యతను బట్టి కిలో 150 నుంచి 180 వరకు ఉండగా. పెసరపప్పు 130 నుంచి 150 వరకు ధర పలుకుతుంది. శనగపప్పు ధర గత పది రోజుల్లోనే 85 నుంచి 105 వరకు పెరిగింది మినప పప్పు 150 పైన పలుకుతుంది మరోవైపు కూరగాయల ధరలు కూడా కొండెక్కుతున్నాయి కిలోకు క్యాలీఫ్లవర్ 150 కి పైగా. పచ్చిమిర్చి టమాట కిలో 80 రూపాయలకు పైగా ఉంది బీరకాయ దోసకాయ పొట్లకాయ బెండకాయ వంకాయ కిలో 60 నుంచి 80 దాటిపోయాయి చిక్కుడు బీన్నీస్ అయితే కిలో 120 కి తగ్గడం లేదు..

### సర్కార్ స్పందన ఏది

అడ్డగోలుగా ధరలు పెరిగిపోతున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన కానరావడం లేదని. పెరుగుతున్న ధరలపై కనీస సమీక్ష కూడా లేకపోవడం ఏమిటని విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం కాస్త దృష్టి పెడితే.. ధరలను కాస్తయినా నియంత్రించవచ్చని నిపుణులు చెప్తున్నారు. మార్కెటింగ్. పౌర సరఫరాల శాఖల ద్వారా నిత్యవసరాలను తక్కువ ధరల తో వినియోగదారులకు అందించవచ్చని వివరిస్తున్నారు. గతంలోనూ ఇలా ధరలు పెరిగినప్పుడు రేషన్ దుకాణాలు. రైతు బజార్ల ద్వారా తక్కువ ధరలు ఉల్లిగడ్డలు ఉప్పు పప్పులు విక్రయించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో సంచార మార్కెట్లతో కాలనీలో కూరగాయలు ఇతర నిత్యవసరాలను విక్రయిస్తే కొంత మేర ఉపయోగకరంగా ఉంటుందని అంటున్నారు ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తప్ప పండుగల విషయంలో సామాన్యులు ఇబ్బందుల పాలు కావలసి వస్తుందని స్పష్టం చేస్తున్నారు..

పెన్ పహాడ్ చెరుకుపల్లి నాగేశ్వరరావు

## 13వ వార్డులోఅన్నదాన కార్యక్రమం



హుజూర్ నగర్ అక్టోబర్ 5 నిజం చెపుతాం

13వ వార్డులో అన్నదాన కార్యక్రమాన్ని కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి

అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన 13 వ వార్డ్ కౌన్సిలర్ తేజావత్ రాజా నాయక్దుర్గా నవరాత్రల లో భాగంగా మూడవరోజు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు అన్నదాన కార్యక్రమం లో భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులుఇట్టి కార్యక్రమంలో 12 వ వార్డ్ కౌన్సిలర్ సరితవీరారెడ్డి 11 వ వార్డ్ కౌన్సిలర్ కస్థాల శ్రవణ్ కుమార్,16 వ వార్డ్ కౌన్సిలర్ విజయ వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు

## గీతా కార్మికులకు ప్రమాదాలు జరగకుండా సూచనలు

పెన్ పహాడ్ అక్టోబర్ 5 నిజం చెప్తాం:

ప్రమాదాలు నివారించుటకు కాటమయ్య రక్షణ కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు పెన్పహాడ్ మండల కేంద్రంలోని సత్య గార్డ్ ఫంక్షన్ హాల్ లో శనివారం గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ శిక్షణ గీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగించే గీత కార్మికులుకు ప్రమాదాలు నుండి రక్షించుట కొరకు రాష్ట్ర ప్రభుత్వం గాయాలు కాకుండా నివారించేందుకు రక్షణ కిట్టు ఏర్పాటు చేసిందని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి గీత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ గీతా కార్మికులకు ఎంతో ఉపయకరమైందని దీనిని ఉపయోగించుకోవడం వల్ల ప్రమాదాలన్నీ నివారించవచ్చని ఈ రక్షణ కిట్టు ఉపయోగించుకోకుండా తాటి చెట్టు ఎక్కి కిందపడితే ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇవ్వదని అందుకని రక్షణ కిట్టు ప్రతి గీత కార్మికుడు ఉపయోగించుకోవాలని అన్నారు. సోసైటీ అధ్యక్షులు మామిడి వెంకన్న, దొంతగాని రాంబాబు, పందిరి సైదులు, మామిడి కృష్ణయ్య, మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అనిల్, నర్మద బిసి వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్లు భుజంగం, రాంబాబు, మరియు ట్రైనర్స్ అబ్బగాని కాశయ్య, ఆకుల రమేష్ ,అనంతుల చంద్రయ్య గీత కార్మిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి నెమ్మాది వెంకటేశ్వర్లు



పెన్ పహాడ్ అక్టోబర్ 5 నిజం చెపుతాం:

అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్వాడి వర్కర్లకు వేతనం 18000 ఇవ్వాలని అధికారంలో వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని కనీస వేతనం 18000 ఇస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్గాలకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించిందని వాటిని వెంటనే అమలు చేయాలని అంగన్వాడీలతో సర్వేల పేరిట వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఆరకూర వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్న నిత్యం విధి నిర్వహణలో ఉంటూ అనారోగ్యం పాలవుతున్నారని ఆయన అన్నారు రిపోర్టుల పేరిట అధికారులు అంగన్వాడీలను వేధిస్తున్నారని దానిని మానుకోవాలన్నారు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గతంలో ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరినారు. అంగన్వాడీల వ్యవస్థను నిర్వీర్యావం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకోవాలన్నారు అంగన్వాడి కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని నాణ్యమైన పౌష్టికాహారం సక్రమంగా అందేలా ప్రభుత్వం కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా భవిష్యత్తులో బలమైన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు..

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## దేవి శరన్నవరాత్రులు ఆధ్యాత్మికత కు ప్రతీకలు

కోదాడ, అక్టోబర్ 05(నిజం చెపుతాం)

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజం సుభిక్షంగా ఉంటుందని సర్వేజనా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బండారు కవిత అమరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని నయా నగర్ లో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదానానికి దాతగా నిలిచి అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు ఆధ్యాత్మికతకు ప్రతీకలన్నారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని ముందస్తుగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్న నయా నగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త బాణాల వసంత వెంకటరెడ్డి, బండారు అమరేందర్ రెడ్డి, నారాయణరెడ్డి నయా నగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి మృతి బాధాకరం

మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు.

ఖమ్మం జిల్లాకు బంగ్లా పక్కన పురుషోత్తం గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి మృతి బాధాకరమని మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు . మృతి చెందిన నరేష్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని ,బడుగు బలహీన వర్గాల ప్రజల వారి సంక్షేమానికి అహర్నిశలు పని చేశారని వారు మృతి చాలా బాధాకరమని కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి కార్ బోల్తా వ్యక్తి మృతి

మద్దిరాల అక్టోబర్ 5 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా....

మద్దిరాల మండల పరిధి రెడ్డిగూడెం చివారు లో బ్రీజా కార్ బోల్తా వర్షం కారణంగా స్పీడ్ గా వెళ్తూ కారు అదుపుతప్పి బోల్తా కారు లో నలుగురు వ్యక్తులు ఉండగా ఒకరు మృతి ముగ్గురికి గాయాలు మహబూబాద్ జిల్లా పట్టణానికి చెందిన రవీందర్ గౌడ్ వయసు 60 హైదరాబాద్ లో తన నూతన బోర్వెల్ బండిని తీసుకురావడానికి కారు లో నలుగురు బయలుదేరి వెళ్తుండగా కారు అదుపుతప్పి బోల్తా రవీందర్ గౌడ్ అక్కడికక్కడే మృతి క్రేన్ సహాయంతో కారును వెలికి తీసి తుంగతుర్తి పోస్టుమార్టం తరలించిన మద్దిరాల పోలీసు

## ఫోన్ కు అందని విద్యుత్ సిబ్బంది

....... సాగునీరుకై రైతులకు విద్యుత్ అవస్థలు

...పట్టించు కొని ఉన్నతశ్రేణి విద్యుత్ అధికారులు

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)అక్టోబర్ 6: ఫోన్ లు చేసిన అందని విద్యుత్ అధికారులు నిద్ర అవస్థలో బలభద్రపురం సబ్ స్టేషన్ ఉద్యోగులు.ఇది ఎక్కడో మారుమూల గ్రామం లో అనుకుంటే పొరపాటే తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం లో పరిస్థితి నెలకొంది. ఫోన్ చేసిన పలకని గ్రామ లయన్ మెన్ ఎవరికీ మొర పెట్టుకోవాలో తెలియని పరిస్థితి లో బలభద్రపురం గ్రామ ప్రజలు పలు ఊరువుంటున్నారు. గ్రామ సర్పంచ్ ఒక లెక్క, అయితే స్థానికంగా ప్రతి సమస్యలు పలు సమస్యలు వందల కొలిదిలో ఉన్నా చూసుకొనే బుజ్జి ఒక పరిస్థితి అని స్థానిక నేతల బొగట్ట...ఇక మండల గ్రామం అయినా బిక్కవోలు కరెంటు ఏఈ విషయానికి వస్తే డ్యూటీ విషయంలో స్థానిక నేతల ప్రాద్భాలంతో వ్యవహారం చేస్తున్నారని స్థానికుల వినికిడి..సంభందించిన విద్యుత్ శాఖకు కి ఫోన్ చేసిన మొగడం, తప్ప ఫోన్ ఎత్తి సమాదానం చెప్పని స్థితి లో బిక్కవోలు ఏఈ నడుస్తున్నారు. బిక్కవోలు మండలం గ్రామం లో కరెంటు పోయిన ఏఈ కి తెసంబంధం లేకుండా తేలియని పరిస్థితి నెలకొంది. వైనం లేని స్విఫ్ట్ ఆపరేటర్ డ్యూటీ లో ప్రవేట్ వ్యక్తులు పని చేసే పరిస్థితి ఇటు బలభద్రపురం అటు రాయవరం సబ్ స్టేషన్ పరిధిలో జరుగుతుంది. ఇన్ని జరిగి "నిమ్మకు నీరు ఎత్తనట్టు అధికారులు "చోద్యం చూస్తున్నారు. దీన్ని బట్టి చుస్తే బిక్కవోలు మండలం లో విద్యుత్ వేవస్థ నిద్రావ్యస్థలో ఉన్నట్టు అర్ధం అవుతుంది. ఇక బిక్కవోలు మండలం లో లయన్ మెన్ విషయాలుకు వస్తే జేబులో నోటు పడితే కానీ, ప్రజల సమస్యలు తీరడంలేదు. లైన్ మాన్ లేకుండా కరెంటు పోలు ఎక్కని పరిస్థితి బిక్కవోలు మండలం గ్రామాల్లో నెలకొంది. స్థానిక నేతల ప్రాద్భాలం, స్థానిక విలేకరుల ఆగడాలు కొండెక్కి కూర్చుంటుంటే, దీనిపై ప్రజలు ఎవరికి చెప్పు కోవలో తెలియని ఆందోళనలో పడిపోయారు. దసరా మాములుకి మాత్రం ప్రభుత్వం ఇచ్చే జీతం సరిపోక గ్రామంలో ప్రజలు వద్దకు లయన్ మెన్, ప్రైవేట్ లయన్ మెన్, లు కరెంటు బిల్లులు తీసే ఉద్యోగి వరకు కూడా పుస్తకాలు పట్టుకుని తిరిగి డబ్బులు వసూలు చేసే పరిస్థితి బిక్కవోలు మండలంలో జరుగుతుంది. దీనిపై ఇకపైన సబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారో, లేదో వేచి చూడాలి. ఈ విషయంలో అనపర్తి ఏడిఈ స్పందిస్తారో - - - లేదో వేచి చూడాలి.....?

## నేషనల్ లెవల్ కరాటే పోటీలకు సెలెక్టయిన మోడరన్ విద్యార్థి అక్షయ్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)అక్టోబర్ 5..నిజం చెపుతాం న్యూస్..

అండర్ -19 కరాటే పోటీలలో తమ మోడరన్ జూనియర్ కాలేజీ నందు ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఎం. అక్షయ్ నేషనల్ లెవెల్ కి సెలెక్టయినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి. వి. రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేషనల్ లెవెల్ పోటీలలో కూడా అక్షయ్ మెరుగైన ప్రదర్శన చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అక్షయ్ ని మోడరన్ అధినేత జి.వి.రావు, ప్రిన్సిపాల్ సి.హెచ్. రాజేష్,కరాటే కోచ్ బి. కె. రత్నం, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్. ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్,మోడరన్ స్టాఫ్ అభినందించారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి



నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)అక్టోబర్ 6: ఉమ్మడి తూర్పు గోదావరి, అనపర్తి నియోజకవర్గం, అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలం, బలబద్రపురం గ్రామం కటకం నగేష్ మనవరాలు సర్వ గ్రేస్ మొదటి పుట్టినరోజు వేడుకకుఅనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి సర్వ గ్రేస్ ను ఆశీర్వదించారు. మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి వెంట గ్రామ శాఖ అధ్యక్షులు కొవ్వూరి వెంకట రామారెడ్డి, మాజీ శాప్ డైరెక్టర్ గుబ్బల అలేఖ్య లాజర్ బాబు, ఎంపీటీసీ సబ్బెళ్ళ సుజాత, వీర్రాఘవ రెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి (%బా×జ), వా.ఎ. ఎ% సత్యనారాయణ రెడ్డి (సొసైటీ), ఎంపీటీసీ మేడపాటి ఆనందరెడ్డి, మండ వీర్రాఘవ రెడ్డి, వార్డ్ మెంబర్ కోనాల రామకృష్ణారెడ్డి, దోకుబుర్ర సత్యనందం, బలబద్రపురం మాదిగ పేట యూత్ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ నూకసాని బాలాజీలి



నిజం న్యూస్ అక్టోబర్ 5 (ఎర్రగొండపాలెం ప్రతినిధి )ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ శ్రీ నూకసాని బాలాజీ ని పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ రాష్ట్ర బీసీ విభాగ అధికార ప్రతినిధి నల్లగాటి చిన్న మల్లికార్జున నాయుడు .రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు ముత్తలూరి మల్లికార్జున చారి . ఎర్రగొండపాలెం మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బోడ చిన్న వీరయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు నలగాటి మల్లయ్య.

## సానిగూడెం పంచాయతీ కార్యదర్శి గా ఎన్.రవి కిషోర్ బాధ్యతల స్వీకరణ



ఏలూరు అక్టోబర్ 5( నిజం పత్రిక ప్రతినిధి) :ఇటివల జరిగిన సాధరణ బదిలీలో భీమడోలు మండలం గుండుగొలను గ్రామ పంచాయతీ నుండి దెందులూరు మండలం సానిగూడెం గ్రామ పంచాయతీ లో ఎన్.రవి కిషోర్ , శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారిని గ్రామ నాయకులు సానిగూడెం మాజీ సర్పంచ్ ఎలమర్తి శ్రీనివాసరావు, గ్రామ టిడిపి నాయకులు మద్దా రమణ, అమర్తల ఆంజనేయులు సమక్షములో మర్యాదపూర్వకముగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లడుతూ.....పంచాయతీ కార్యదర్శిగా గ్రామ అభివృద్ధికి గౌరవ ఎమ్మెల్యే గారి యొక్క ఆసీసులతో స్థానిక నాయకులతో కలిసి పై అధికారుల అధేశాలకు అనుగుణముగా గ్రామ ప్రజలకు మరి%శీ%త సేవలు అందించటానికి తన వంతు కృషి చేస్తానని అయన తెలిపారు.

## శ్రీశైలం కొత్త రైల్వే పనులను వెంటనే ప్రారంభించాలి: వీర శైవ జంగం హక్కుల సంఘం డిమాండ్




ఆదోని అక్టోబర్ 05 (నిజం చెబుతాం)

దేశంలో ఉన్న 12 జ్యోతిర్లింగాలలో ప్రసిద్ధిగాంచినటువంటి రెండో జ్యోతిర్లింగమైన శ్రీశైల క్షేత్రం అలాగే అష్టాదశ పీఠాలలో ఒకటైన భ్రమరాంబాదేవి వెలసినటువంటి శ్రీశైలమహా పుణ్య క్షేత్రమునకు గతంలో మార్కాపురం నుండి శ్రీశైలం రైలు మార్గానికి 65 కిలోమీటర్ల మేర సర్వే చేసి గాలికొదిలిపెట్టారు ఇప్పటివరకు ఎటువంటి పురోగతి లేదు గత కేంద్రం ప్రభుత్వంలో శ్రీశైలం క్షేత్రానికి కారిడార్ వ్యవస్థ కల్పించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కూడా రైలు మార్గం పనులు ఇప్పటికీ నెరవేరలేదు సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని రైల్వే శాఖ మంత్రులను మరియు మన కర్నూల్ ఎంపీ అయినటువంటి

బస్తీపాటి నాగరాజును ప్రత్యేకంగా కోరుచున్నామని వీరశైవ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు కన్నె జగదీష్ గాజుల చంద్రశేఖర్ ఆనంద్ స్వామి తదితరులు డిమాండ్ చేశారు

## వాసువాడ గ్రామంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 5) గూడెం కొత్త వీధి మండలం లో శంకడా పంచాయతీ పరిధిలో గల వాసువాడ గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవం తొమ్మిది రోజులు పాటు మండపం, విగ్రహం ఏర్పాటు చేసిఎంతో ప్రతిష్టాత్మకంగా రోజుకో అలంకరణలో భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు తో అన్నదాన కార్యక్రమాలతో అమ్మవారి, ఉత్సవాలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో వాసువాడ గ్రామస్తులు మరియు గ్రామ మహిళలు యూత్ వారి ఆర్థిక సహాయ సహకారంతో నిర్వహిస్తున్నారు

## అక్రమ రేషన్ తరలిస్తున్న ఆటో పట్టివేత.



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)5- అక్టోబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం బ్రాహ్మణకోడూరు అడ్డరోడ్డు శనివారం తెల్లవారుజామున అక్రమంగా తరలిస్తున్నరేషన్ బియ్యం ఆటోను పొన్నూరు రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు రూరల్ పోలీసులు మీడియాకు తెలిపారు.

## పౌష్టికాహారాన్ని అందించకుంటే సహించేది లేదు



అంగన్వాడీ కేంద్రం తనిఖీలో అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, అక్టోబర్ 05(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాలో గల అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం, సరైన విద్యా బోధన అందించకుంటే సహించేది లేదని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను హెచ్చరించారు. సీతానగరం మండలం చిన భోగిలి అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలోని హాజరుపట్టీని, స్టాక్ రిజిష్టర్లను పరిశీలించి నిల్వ ఉన్న గ్రుడ్లు, బియ్యం, పప్పు, ఆయిల్ తదితర సామాగ్రిని పరిశీలించారు. పిల్లల బరువు, ఎత్తులను చూసిన ఆయన కేంద్రానికి పూర్తి స్థాయిలో పిల్లలు హాజరుకాకపోవడం పట్ల ఆరా తీశారు. ప్రతి రోజూ పిల్లల వివరాలను నమోదు చేయాలని, కేంద్రానికి పిల్లలందరూ తప్పక హాజరయ్యేలా చూడాలన్నారు. పిల్లలతో కాసేపు ముచ్చటించిన కలెక్టర్ పిల్లలకు నాణ్యత ప్రమాణాలు కలిగిన పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. పౌష్టికాహారం తీసుకున్న పిల్లల్లో వయసుకు తగిన బరువు,ఎత్తు ఉండేలా చూడాలని,ఆహారం తీసుకునే విధానం పట్ల తల్లితండ్రులకు అవగాహనా కల్పించాలని చెప్పారు. చిన్నారులు చదువు పట్ల శ్రద్ధ చూపే విధంగా అంగన్వాడి కేంద్రాల్లోనే సరైన బీజాలు పడాలని ఆయన ఆదేశించారు. చిన్నారులకు ఆట పాట విధానంలో విద్యా బోధన జరపాలని, అక్షర జ్ఞానం పొందుటకు ప్రధాన కేంద్రాలుగా అంగన్వాడీలు నిలిచిపోవాలని ఆకాంక్షించారు. చిన్నారుల ఆరోగ్యానికి ప్రధమ కేంద్రాలుగా నిలవాలని, చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ పర్యటన కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి ప్రభుత్వం వంద రోజులు పాలన నుంచి దారి మళ్లించేందుకు తిరుపతి లడ్డు వివాదం తెరమీదకి



జీకే వీధి మండల కార్యదర్శి వర్గ సభ్యులు జి సత్యనారాయణ

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా జగ్గయ్య వీధి మండలం( అక్టోబర్ 5) గూడెం కొత్త వీధి న్యూస్ మంచి ప్రభుత్వం వంద రోజులు పాలన నుంచి దారి మళ్లించడకె తిరుపతి లడ్డు వివాదం తెరమీదకి తీసుకొచ్చారని, సిపిఎం జికెవిదిమండ,కార్యదర్శివర్గ సభ్యులు, గడుతూరిసత్యనారాయణ విమర్శించారు, శనివారం జికెవిది మండలంలోని పెదవలస పంచాయితీ రంపులు గ్రామంలో, రంపులు, మంగళపాలెం, సిపిఎం పార్టీ శాఖ మహాసభల సందర్భంగా, జెండా ఆవిష్కరణ, ఇటీవల మరణించిన సిపిఎం పార్టీ అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, సిపిఎం నాయకులుకొర్రబాలయ్య బాబురావు.మూర్తి సత్తిబాబు కెశవ్వరావు ,బిమరాజు అధ్యక్షతనమహాసభ జరిగింది, ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యనారాయణ మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం అని రాష్ట్ర మహాకూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన ప్రకటించి ముందుకు వెళుతున్న తరుణంలో గ్రామసభలలో ప్రజలకి సూపర్ సిక్స్ లో పింఛన్లు తప్ప ఏ ఒక్కటి అమలు చేయకపోవడంతో వ్యతిరేకతను చూసి తిరుపతిలో లడ్డు వ్యవహారం తెరమీదకి తీసుకొచ్చారని మండిపడ్డారు, సుప్రీంకోర్టు స్పష్టమైన ప్రకటన చేసిందని స్వాగతించారు, రాజకీయాల కోసం దేవుని ముందుకు లాగడం హర్షించదగ్గ విషయం కాదని మండిపడ్డారు, వందరోజుల పాలన ప్రజల సమస్యలు వరదలు, గిరిజన ప్రాంతంలో సమస్యలు పక్కకు పోయి, వారం రోజులుగా తిరుపతి లడ్డు చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయని ప్రజల సమస్యలు గాలికి వదిలేసారని మండిపడ్డారు, ఎవరికి వారు వ్యక్తిగత మనోభావాలు దేవుళ్ళ సెంటిమెంటును గాయపరసవద్దని సూచించారు, గిరిజన సమస్యలు పరిష్కారం కోసం ప్రజల్ని సమీకరించి సిపిఎం పోరాటం చేస్తుందని అన్నారు, నూతన శాఖ కార్యదర్శిగా, కొర్రబాలయ్య, (మంగళపాలెం) సత్యనారాయణ ఎన్నికయ్యారు,,శ్రిను .సోమలింగం.కిరన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లక్కవరపు పేట పంచాయితీ గ్రామసభలో పంచాయితీ రాజ్ వ్యవస్థ గ్రామసభ విధివిధానాల పై మాట్లాడిన బోండ్ల చిరంజీవి.



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం ఆలూరు సీతారామరాజు జిల్లా అక్టోబర్ (అల్లూరి 5) సీతారామరాజు జిల్లా న్యూస్.

గ్రామ స్వపరిపాలన పంచాయితీ రాజ్ వ్యవస్థ 1994 సెక్షన్ 6 జివో ఎస్ నెంబర్ 791 ప్రకారం క్లాజ్ 73 సవరణ ద్వారా పంచాయితీ లో పలు అంశాలతో కూడిన గ్రామసభ నిర్వహణ జరుగుతుంది. చిరంజీవి మాట్లడుతూ గ్రామసభలు సంవత్సరంలో నాలుగు సార్లు నిర్వహిస్తూ పంచాయితీ పరిది గ్రామాల సుస్థిర అభివృద్ధిపై చర్చించి దిశగా జరిగిన పనులపై పంచాయితీనీ వివరణ కోరి జరగవలసిన పనులకు నివేదిక పరమైన గ్రామ సభ తీర్మానాలు ప్రవేశపెట్టి గ్రామాలు అభివృద్ధి సాధికారత సాధించి స్వర్ణ గ్రామాలుగా తీర్చి దిద్దుకునే లక్ష్యాలను సాధించడంలో లక్కవరపు పేట పంచాయితీ ముందుకెళ్లాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో సచివాలయంసిబ్బందిలో ఉత్సాహం పెరిగిందని సచివాలయం సిబ్బంది పనితీరును చిరంజీవి ప్రశంసించారు .తదనంతరం బదిలిపై వెళుతున్నా సెక్రెటరీ కిట్లంగి బాలకృష్ణ దుసాలువతో కూటమి సభ్యులు సన్మానించి బాలకృష్ణగారు పంచాయితీ ప్రజలపై చిత్తశుద్ధి తో నమ్మకం కలిగిన ఉద్యోగిగా పనిచెసి మరువలేని సేవలు అందించారు ప్రతి ఒక్కరిని ఆప్యంగా పలకరించే బాలకృష్ణ బదిలీపై వెళ్ళడంభాదకలిగించినప్పటికివృత్తి పరంగా ఉద్యోగుల బదిలీలను అంగీకరించాల్సింది అని సెక్రెటరీ తో పంచాయితీకి తమకు వున్న బంధాన్ని చిరంజీవి గుర్తుకు చేసుకున్నారు . ఇ య్నెక్క గ్రామసభలో కూటమి సభ్యులు.శెట్టి రామారావు సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్ ఎంపీటీసీ.సత్యనారాయణ. వైస్ సర్పంచ్ గంగాధర్ ఎక్స్ ఎంపీటీసీ రామారావ్ వార్డు మెంబర్లు. సచివాలయం సిబ్బంది. మెడికల్ సిబ్బంది వివిధ శాఖల అధికారులు. లక్కవరపు పేట పదహారు గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న సెక్రెటరీ బాలకృష్ణకు ఘనంగా సన్మానించిన సర్పంచ్ ఎంపీటీసీ



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 5)

గూడెం కొత్త వీధి మండలం లకవరపుపేట పంచాయతీలో శుక్రవారం నాడు జరిగిన గ్రామసభలో పంచాయితీ సెక్రటరీకు సన్మానం ఎన్నో సంవత్సరాలు నుండి విధులు నిర్వహించి మంచి సేవలందించిన అలాగే పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న సెక్రెటరీ బాలకృష్ణ కు పంచాయతీ సర్పంచ్ కంటిపాటి వీరేంద్ర ప్రసాద్ అలాగే ఎంపీటీసీ సత్యనారాయణ ఉప సర్పంచ్ గంగాధర్ వార్డు మెంబర్స్ ఘనంగా సన్మానించడం జరిగింది అలాగే ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోవడం జరిగినది అలాగే ఆయన ఇంకెన్నో ఉన్నతమైన స్థానాల కు ఎదగాలని లకవరపు పేట పంచాయతీ ప్రజల తరఫున కోరుకుంటున్నామని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు పంచాయతీ కూటమి నాయకులు అలాగే ప్రజలు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న వీఆర్వో గంగ భవానికి ఘనంగా సన్మానం



నిజం న్యూస్ జీకే వీధి అల్లూరి సీతారామరాజు జిల్లా,(అక్టోబర్ 5)

గూడెం కొత్త వీధి మండలంలో పెదవలస పంచాయతీ పరిధిలో విధులు నిర్వహించి బదిలీపై వెళు న్న వీఆర్వో గంగాభవానికి ఘనంగా సన్మానించిన సర్పంచ్ దంపతులు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ జీకే వీధి మండలం పెదవలస పంచాయతీలో ఎనలేని సేవలు అందించారు ముఖ్యంగా ఆర్వేర్ పట్టలు విషయంలో అర్హుడైన ప్రతి లబ్ధిదారుడికి పట్టాలు పంచడం జరిగింది ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేసారని ఆయన కొని ఆడారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంశీ కృష్ణ జికే వీధి మండల వైస్ ఎంపీపీ ఆనంద్ వార్డ్ మెంబర్ దొరబాబు త్రినాథ్ గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## అభ్యంతరాలను ఆధారాలతో తెలియజేయండి



నిజం న్యూస్ జి కే విధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, (అక్టోబర్ 05(: జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి కా ర్యా ల య ం ం ఫరిధిలోమిషన్ శక్తి పధకం, వన్ స్టాప్ కేంద్రం క్రింద మంజూరైన పోష్టులుకు ధరఖాస్తు చేసుకున్నవారుఅభ్యంతరాలు ఉంటె టం దృష్టికి తీసుకురావాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి ఎన్. సూర్య లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అందరి అభ్యర్ధుల పూర్తి వివరముల (అర్హులు మరియు అనర్హుల)తో జాబితాను రూపొందించి సమాచార నిమిత్తం జిల్లా వెబ్ సైటు (హటీపీపీ ://అల్లూరిసితారామరాజు .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ ) నందు పొందుపరచడమైనదని, అదేవిధంగా జాబితాను జిల్లా కలెక్టర్, సబ్- కలెక్టర్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి వారి కార్యాలయముల నోటీస్ బోర్డు నందు అతికించడమైనదని తెలిపారు. అభ్యర్ధుల యొక్క విద్యార్హత, ఉత్తీర్ణతశ్రేణి, పనిచేసిన అనుభవంలను పరిగణనలోకి తీసుకొని, మెరిట్ ఆధారంగా 1:5 నిష్పత్తిలో అభ్యర్ధులను ఇంటర్వ్యూకు పిలవబడుతారని వివరించారు. అభ్యర్ధుల జాబితాను పరిశీలించుకొని, అభ్యంతరములు ఉన్నచో సంబందిత ఆధారాలతో (ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో) ఈ నెల తొమ్మిదవ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి వారి కార్యాలయం, తలారిసింగి, పాడేరు, అల్లూరి సీతారామరాజు జిల్లా నందు సమర్పించి, సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ఆమె స్పష్టం చేసారు.

## ఆ పార్టీలో పని చేసే వాళ్లకు గుర్తింపు లేదు: రోశయ్య



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి )5- అక్టోబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు వైయస్సార్ పార్టీలో కష్టించి పనిచేసే వారికి గుర్తింపు లేదని అందుకే జనసేన పార్టీలో చేరానని పొన్నూరు మాజీ ఎమ్మెల్యే, జనసేన నేత కిలారి రోశయ్య అన్నారు. శనివారం పొన్నూరులో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరై మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జనసేన నేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి శ్రేణుల సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఐదేళ్ల వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ఇప్పుడు జనసేన పార్టీలో చేరి వైసిపి ని విమర్శించడం ఎంతవరకు సమంజసం అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు ఉంటాయని వాటిని పట్టించుకోకూడదు అని సూటిగా మాట్లాడారు. మరో ప్రశ్నగా గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు పదవి కట్టబెట్టేందుకు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుందని ప్రశ్నించగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు పనిచేస్తానని సమాధానం చెప్పారు. కార్యక్రమంలో పొన్నూరు మండల, పట్టణ అధ్యక్షులు నాగిశెట్టి సుబ్బారావు, షేక్ కరిముల్లా తో పాటు జనసేన నాయకుడు, మాజీ నాయకులు పాల్గొన్నారు

## జాతీయ రహదారి భూసేకరణ, అటవీ అనుమతులు పూర్తి చేయండి



- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

నిజం న్యూస్ జీకే వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, (అక్టోబర్ 05:) జిల్లా గుండా నిర్మిస్తున్న జాతీయ రహదారి 516-ఇ నిర్మాణానికి అ వ స ర ం వె ై న భూసేకరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో భూసేకరణ అధీకృత అధికారులు, జాతీయ రహదారుల అధికారులు, అటవీ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రంపచోడవరం నుండి కొయ్యూరు, కొయ్యూరు నుండి పాడేరు, పాడేరు నుండి అరకు సెక్షన్ల మధ్య నిర్మిస్తున్న జాతీయ రహదారుల ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా సెక్షన్లలో ఎనిమిది ప్రాంతాలలో సుమారు 6.30 కిలోమీటర్ల మేర రహదారి అటవీ ప్రాంతం గుండా వెల్తున్నందున 18.22 హెక్టార్ల భూమి అవసరమని, అందుకు అనుగుణంగా సమర్పించిన ప్రతిపాదనలను వెంటనే ఆమోద0 జరిగిలే తగు చర్యలు తీసుకోవాలని, రంపచోడవరం, చింతూరు, చింతపల్లి డిఎఫ్.ఓ లను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా అవసరమైన భూ సేకరణ వేగవంతం చేయాలని, ఆయా భూములలో ఉన్న నిర్మాణాల సర్వే త్వరితగతిన పూర్తి చేసి నష్ట పరిహారం అందజేయానికి చర్యలు తీసుకోవాలని మూడు డివిజన్ల సబ్ కలెక్టర్లను కలెక్టర్ ఆదేశించారు. రహదారి నిర్మాణానికి అభ్యంతరం లేని ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా ప్రాంతాలలో రహదారి నిర్మాణాలను వేగవంతం చేయాలని జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్లను ఆదేశించారు.ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్లు సౌర్యమాన్ పటేల్,కల్పశ్రీ, అపూర్వ భరత్, డిఆర్ఓ బి. పద్మావతి, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్లు గుల్షన్, రవిషేక్, ఇ.ఇ శ్రీనివాస్, చింతపల్లి, చింతూరు, రంపచోడవరం డిఎఫ్ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీల సహకారం అవసరం



జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్

నిజం న్యూస్ జీకే విధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజుల జిల్లా పాడేరు( అక్టోబరు 5 : )

లిఓటరుజాబితా సిద్ధం చేయడానికి రాజకీయ పార్టీలు సహకారం అందించాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్ స్పష్టం చేసారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా లో మార్పులు చేర్పులుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు వ్యాలీ నియోజక వర్గంలో 97.68 శాతం, పాడేరు నియోజక వర్గంలో 96.63, రంపచోడవరం లో 98.21 శాతం ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు నివేదికల మేరకు డూప్లికేట్ ఓటర్లు, మృతి చెందిన ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగిస్తామన్నారు. ఓటరు రేషనలైజేషన్ ప్రక్రియ పక్కాగా జరుగుతోందన్నారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణకు నోడల్ అధికారిని నియమిస్తామన్నారు.18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరులు నమోదు చేసుకోవాలని సూచించారు.ఫారం 6- 861, ఫారం 7-853, ఫారం 8 - 786 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు.ఈ సమావేశంలో ఆర్. ఓ. బి. పద్మాపతి, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి %ష% సానాయి గంగరాజు, వైసిపి వి.రాంబాబు, సిపి ఐ ఎం వి.హెచ్ దాస్, కాంగ్రెస్ వి. కృష్ణారావు, టిడిపి ప్రతినిధి వి. జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణమ్మకు నివాళులర్పించిన వైసీపీ నేత అంబటి. ..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)5- అక్టోబర్

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం మంచాల గ్రామంలో ఇనుకొల్లు అన్నమ్మ శనివారం మృతి చెందారు. వైయస్సార్సీపి పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నమ్మ గృహానికి వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## కాపు వర్గ అభ్యున్నతికి కృషి చేయాలి:

లిలివంగవీటి శంతన్ కుమార్

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)5- అక్టోబర్

గుంటూరు జిల్లా, పెదకాకాని మండల కేంద్రంలో శనివారం కాపు కార్యాలయ నూతన భవనాన్ని కాపు నాయకుడు వంగవీటి శంతన్ కుమార్ ప్రారంభించారు. అనంతరం వంగవీటి మాట్లాడుతూ కాపు సామాజిక వర్గం ఆర్థిక, రాజకీయంగా ఎదిగేందుకు కార్యాలయం ఉపయుక్తంగా ఉండాలని సూచించారు. కాపు హక్కుల పరిరక్షణ సమితి జాతీయ నాయకుడు కాళీశెట్టి రోశేశ్వరరావు, దాసరి రాము, పాకనాటి రమాదేవి, చదలవాడ వెంకటేష్ నాయుడు, వీరిశెట్టి లక్ష్మీనారాయణ, ఫణి కుమార్ కాపు, జనసేన నాయకులు పాల్గొన్నారు

## మూడు సంవత్సరాల కిందట మంజూరైన ఇల్లులో జియో టాకింగ్



నిజం న్యూస్ కూడా కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా ( అక్టోబర్ 5)

గూడెం కొత్తవిది మండలంలో లక్కవ రపుపేట తూరు మామిడి గ్రామాలలో ఈ మూడు సంవత్సరాలలో 854 ఇల్లు ల వచ్చాయి వాటికి ఇప్పుడూ జియో టాకింగ్ చేస్తున్న హౌసింగ్ డిపార్ట్మెంట్ ఈ కార్యక్రమం ఈ రోజు రేపు ఎల్లుండు ఈ మూడు రోజులలో సర్వే చెయ్యడం జరుగుతుంది హౌసింగ్ పేర్లు వచ్చిన లబ్ధి దారులు ఈ సర్వే కి హౌసింగ్ డిపార్ట్ మెంట్ వారికి అలాగే ఇంజినీరింగ్ అసిస్టెంట్ వారికి సర్వే కి పూర్తిగా సహకరించి వారి వివరములు ఆన్ లైన్ లో పొందు పరచటం జరుగుతుంది ఈ సర్వే పూర్తీ అయినా తరువాత వారికి బిల్లు మంజూరు చెయ్యటం జరుగుతుంది ఈ ఎన్టీఆర్ హౌసింగ్ సర్వే లో పాల్గొన్నవారు హౌసింగ్ ఎ ఈ సెగ్గే సూరిబాబు లక్కవరపుపేట పంచాయితీ కూటమి నాయకులు శెట్టి రామారావు గబులంగి నాగేశ్వరావు పాల్గొన్నారు

## అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన జనసేన నేత కిలారి.



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి )5- అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణ శివారు జి బి సి రోడ్డు వద్ద శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ,జనసేన నేత కిలారి వెంకట రోశయ్య ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో కలిసి మెలిసి జీవించాలని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కిలారి రోశయ్యకు శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులతో పాటు మాజీ జెడ్పిటిసి సభ్యుడు కోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## యువ మేధో శక్తులను పరిశోధనల వైపు మళ్లించాలి:

ప్రొఫెసర్ డాక్టర్ ఏ. గీతా కిరణ్.

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)5- అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు యువ మేధో శక్తులైన విద్యార్థులందరినీ పరిశోధనల వైపు మళ్లించాలని కర్ణాటక %-% హసన్ ప్రాంతంలోని ఎమ్ఈ%-% ఆర్ఐఐఎస్ఈ ఫౌండేషన్ సీఈవో, మల్నాడ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కార్పొరేట్ అఫైర్స్ డీన్, ప్రొఫెసర్ డాక్టర్ ఏ. గీతా కిరణ్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్%-% అకడమిక్స్, అసెస్మెంట్ అండ్ అవార్డ్స్ ఆధ్వర్యంలో మూడో సంవత్సరం బీటెక్ విద్యార్థుల కోసం "ఇగ్నైటింగ్ యంగ్ మైండ్స్ ఫర్ రీసెర్చ్" ప్రోగ్రామ్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల్లో ఇంటర్%-%డిసిప్లినరీ పరిశోధన సామర్థ్యాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఏ.గీతా కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పరిశోధనలకు రోజు రోజుకు ప్రాధాన్యత మరింత పెరుగుతుందన్నారు. యువతలో ఉన్న సృజనాత్మకత, జిజ్ఞాస, శక్తిని పరిశోధన వైపు మలచడం అనేది దేశాభివృద్ధికి కీలక అంశమన్నారు. ఈ నేపథ్యంలో యువ మేధో శక్తులను రగిలించ

## పొన్నూరు ప్రజలు అలర్ట్...



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి )5-అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు అయ్యప్ప ,మాలలు వేసుకుని దొంగలు వస్తున్నారు .ప్లీజ్ జాగ్రత్తగా ఉండండీ.

ఇది మేము చెబుతున్న మాట కాదు రాష్ట్రవ్యాప్తంగా కొన్ని జిల్లాలలో అయ్యప్ప మాల వేషధారణలో ముఠాలుగా ఏర్పడి చోరీ దొంగలు సంచరిస్తున్నారని మీడియా, పత్రికల ద్వారా మనం రోజూ చూస్తూనే ఉన్నాం.వాళ్ళు సింగిల్ గా ఉన్న వాళ్ళని టార్గెట్ చేసి ఏదో ఒకటి చెబుతూ డబ్బులు వసూలు చేస్తున్నారు.

శనివారం గుంటూరు జిల్లా పొన్నూరు మండలం తాళ్లపాలెం, కట్టెంపూడి, ఆలూరు గ్రామంలో అయ్యప్ప మాల వేసుకుని ఒక ముఠా తిరుగుతూ మేము చారిటబుల్ ట్రస్ట్ నడుపుతున్నాము మాకు డబ్బులు కావాలి అని గ్రామాలలో ఇంటింటికి తిరుగుతున్నారు. పట్టణ, గ్రామ ప్రజలకు విజ్ఞప్తి వీళ్ళ టార్గెట్ ఒంటరిగా ఉన్న మహిళలు, తాళాలు వేసి ఉన్న ఇళ్లు టార్గెట్ చేస్తున్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండండి అనుమానం వస్తే తక్షణమే పోలీస్ వారికి సమాచారం తెలియజేయండి.

(ఇది పవిత్రమైన అయ్యప్ప స్వామి మాల వేసుకున్న వారిని మాత్రం కాదు అంవిధా భావించకండి హెచ్చరిక మాత్రమే..).

## పొన్నూరు: అగ్ని ప్రమాదంలో 2పూరిళ్లు దగ్ధం.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)5- అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం దొప్పలపూడి గ్రామంలో శనివారం అగ్నిప్రమాదంలో రెండు పూరిళు దగ్ధమైన ఘటన చోటుచేసుకుంది. వీఆర్వో బోసుబాబు తెలిపిన వివరాల మేరకు.. గ్రామంలోని కావూరు పూర్ణచంద్రరావు ఇల్లు పూర్తిగా దగ్ధమైందని, కొంత నగదు కూడా కాలిపోయిందన్నారు. అలాగే జున్ను శివపార్వతికి చెందిన గుడిసె పాక్షికంగా కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులో తీసుకొచ్చారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 05 (నిజం చెపుతాం)శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలియజేశారు.కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది వనపర్తి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు,నిరసనలు,ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు,సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా,ప్రజా ధనానికి నష్టం కల్గించే,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారుజిల్లా ప్రజలు,ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## అధికారులు ప్రభుత్వ వారదులుగా పని చేయాలి

### -వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి



వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 05(నిజం చెపుతాం)జిల్లా పరిషత్ ప్రత్యేక సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా పనిచేయాలని ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీఓ లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.ప్రత్యేకంగా రాయితీ గ్యాస్ సిలిండర్ల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరికి రాయితీ అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.గృహజ్యోతి పథకం కింద చేపట్టిన కరెంట్ జీరో కరెంట్ బిల్లును సైతం ప్రతి ఒక్క వినియోగదారునికి ఉపయోగపడేలా మండల స్థాయిలోని ఎంపీడీవోలందరు దృష్టారించి లబ్ధిదారులకు రాయితీ అద్దెల చూడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పంచాయతీరాజ్, జిల్లా పరిషత్ ల ఆధ్వర్యంలో చేపట్టిన పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని ఈఈ మల్లయ్య, డిఈ బండారి శ్రీనివాస్ లను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు అంశాలపై అధికారులతో చర్చించారుకార్యక్రమంలో ఎంపీడీవోలు ఎంపీలు పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



### - ప్రపంచ పూల పండుగగా బతుకమ్మ నిలిచింది ప్రిన్సిపాల్ రామిరెడ్డి.
### - తెలంగాణ సాంస్కృతిక చైతన్యం బతుకమ్మ - లెక్చరర్ సదానందం గౌడు.

కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 5 ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా కొనసాగాయి . ప్రిన్సిపాల్ రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెచ్చిన రకరకాల పువ్వులైన తంగేడు, గునుగు, బంతి, చామంతి, మందార, గడ్డిపూలు ,రోజా పువ్వులలతో అందమైన బతుకమ్మలను తయారు చేశారు . కళాశాల ప్రిన్సిపల్ రామిరెడ్డి సార్ గౌరీదేవి పూజ చేసి టెంకాయ కొట్టి పూజా కార్యక్రమాలు పూర్తి చేసినారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామిరెడ్డి సార్, జేఏసి చైర్మన్ సదానందం గౌడు మాట్లాడుతూ ఆడబిడ్డల అపురూపమైన పండుగ, పుడమి మెచ్చిన పూల పండుగ బతుకమ్మ , ఫ్లవర్ ఆఫ్ ఫెస్టివల్ గా , జీవవైవిధ్యానికి నిదర్శనం, ఆంధ్ర ఆదిపత్యానికి నిదర్శనం మన బతుకమ్మ అంటు పేర్కొన్నారు.అనంతరం బతుకమ్మ పాటలతో ప్రాంగణం మునిగిపోయింది డీజే పాటలు విద్యార్థుల బతుకమ్మలతో కళాశాల ప్రాంగణం ఆనంద ఉత్సవాలతో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంల కళాశాల అధ్యాపకులు వేణు సార్ , సదానందం గౌడ్, మల్లేష్ భీమేష్, బాలరాజ్, రాజేష్, మల్లికార్జున్,మహబూబ్ అలీ , జుబేర్ ,లక్ష్మి కాంత్ సాగర్ , లక్ష్మయ్య , నర్సింహులు, హైమద్ తో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అండర్ 14 క్రికెట్లో రాష్ట్ర స్థాయికి ఎంపిక



కోనరావుపేట, అక్టోబర్ 05(నిజం చెపుతాం) శనివారం రోజున జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ గేమ్ పోటీలో అండర్ 14 విభాగంలో కోనరావుపేట మండలం, నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఎం.డి మునీర్ పాల్గొని జిల్లా జట్టును మొదటి స్థానంలో నడిపించారు.ఎండ్. మునీర్, మహబూబ్ నగర్ జిల్లా, గద్వాల్ లో జరిగే రాష్ట్రస్థాయి జట్టు కు ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి షాబుద్దీన్, ఫిజికల్ డైరెక్టర్ సుంకటి అజయ్ కుమార్ తెలియజేశారు. పాఠశాల సిబ్బంది, గ్రామానికి చెందిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జగిత్యాల్ శ్రీ పిల్లి రామచంద్ర గౌడ్, పాఠశాల చైర్మన్ శ్రీమతి మంగ, గ్రామ పూర్వ విద్యార్థుల సంఘం, గ్రామ పెద్దలు మరియు క్రీడాభిమానులు క్రికెట్ జట్టుకు ఎన్నికైన ఎండి మున్నీరుని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు

# యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### - మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి:

తంగళ్లపల్లి, అక్టోబర్ 5, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో క్రీ"శే నిప్పు జ్ఞాపకార్థం కాంగ్రెస్ నేత మాందాటి తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ఛైర్మన్ క్రీడాకారులను పరిచయం చేసుకొనీ టాస్ వేసి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన నేతలు, ఆటలు శారీరక దృఢత్వంతో పాటు మానసికొల్లాసాన్ని కలిగిస్తాయని, ఆటల్లో గెలుపోటములు సహజమని, ముఖ్యంగా గ్రామీణ యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్న స్వరూప తిరుపతి రెడ్డి,

### ఆటల్లో గెలుపోటములు సహజం:...
### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే





### టోనీ:...

బేధాభిప్రాయాలకు పోకుండా స్నేహ పూరిత వాతావరణంలో ఆడాలని, క్రీడలు మానసికొల్లసాన్ని కలిగించడంతో పాటు జీవితంలో ఎదురయ్యే ఒడిదొడుకలను ఎదుర్కోవడం నేర్పుతాయని, సామాజిక మాధ్యమాల వినియోగం తగ్గించి క్రీడల్లో పాల్గొని ఆరోగ్య వంతమైన భారతదేశాన్ని నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ, పిలుపునిచ్చారు.

### హైమస్ లైట్ల ప్రారంభం...

రామన్నపల్లె గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన హైమస్ లైట్లను ప్రారంబించిన ప్రజాప్రతినిదులు, కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏఎంసి వైస్ చైర్మన్ తో పాటు డైరెక్టర్లు, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు, యువకులు గ్రామస్థులు, పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నవోదయ మరియు ఎన్.ఎన్.ఎం.ఎస్ పరీక్ష ఉచిత అవగాహన సదస్సు

### - మండల కేంద్రంలోని వేదశ్రీ డిగ్రీ కళాశాలలో ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహణ
### - ప్రశ్న పత్రాన్ని అందజేసిన మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు నీషాని మహేందర్, బిగుల్ల బాబు,మంద అనిల్ కుమార్

ఇల్లంతకుంట, అక్టోబర్ 05(నిజం చెపుతాం)ల్లంతకుంట మండల కేంద్రంలోని వేదశ్రీ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం రోజున నవోదయ మరియు ఎన్.ఎమ్.ఎమ్. ఎస్ పరీక్ష ఉచిత అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ప్రశ్న పత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం నిషాని మహేందర్ ,బిగుల్ల బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్య విషయంలో ఎలాంటి సమయం వృధా చేయొద్దని అన్నారు. అలాగే విద్యార్థులకు నవోదయ మరియు ఎన్ఎంఎంఎస్ సంబంధించినటువంటి ఉచిత పరీక్ష అవగాహన నిర్వహించడం అలాగే విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూనే విద్య హక్కుల కోసమే ఉద్యమిస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులకు ప్రత్యేక అభినందనలన్నారు. గతంలో మోడల్ పాఠశాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా చేస్తే కేసులు పెట్టారని అయినప్పటికీ విద్యార్థుల పక్షాన నిలబడి తలబడి కొట్లాడి రోడ్డు నిర్మాణం చేపట్టే వరకు ఉద్యమించి రోడ్డు సౌకర్యం కల్పించినటువంటి విద్యార్థి ఎస్ఎఫ్ఐ నాయకులు అని కొనియాడారు. విద్యార్థులకు విద్యా పరంగా ఎలాంటి డౌట్స్ ఉన్న ప్రతి సబ్జెక్టు పరంగా విద్యార్థులకు అందుబాటులో ఉంటామని అన్నారు. విద్యార్థులు పై చదువులకై ఆర్థిక సౌకర్యం లేనియెడల పేద విద్యార్థులకు మా వంతుగా సహాయ సహకారాలు కు కృషి చేస్తామని అన్నారు. %చీఎ%6 యూట్యూబ్ ఛానల్ లో %శీఅశ్రీఱఅవ% క్లాస్ లు నిర్వహించటం జరుగుతుంది విద్యార్థులు వినియోగించుకోగలరని అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న అలాగే వివిధ పోటీ పరీక్షల నిమిత్తం వారికి సహాయ సహకారాలు అందిస్తూనే మా వంతుగా కృషి చేస్తాం అన్నారు. ఎస్ఎఫ్ఐ యొక్క నినాదం చదువుతూ పోరాడు - చదువుకై పోరాడు అనే నినాదంతో విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. విద్యార్థులు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గారి ఆశయ సాధనలో ముందుకు




సాగాలని అంబేద్కర్ గారు చూపిన బాటలో నడవాలని కామ్రేడ్ భగత్ సింగ్ స్ఫూర్తితో భవిష్యత్ తరాలకు ఆదర్శంగా విద్యార్థులు నిలవాలని అన్నారు. అలాగే భవిష్యత్తులో విద్యార్థులకు ఇలాంటి ఉచిత అవగాహన సదస్సులు పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. ఇట్టి పరీక్షకు హాజరైన విద్యార్థులకు స్నాక్స్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు చిగుర్ల అనిల్ కుమార్ సొల్లు చింటూ మరియు రమణ సార్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల కళాశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు

సిరిసిల్ల, అక్టోబర్ 05(నిజం చెపుతాం ) సిరిసిల్ల పట్టణంలోని స్థానిక సెస్ ప్రభుత్వ బాలికల కళాశాల యందు తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగ సంబరాలు చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.విద్యార్థినులు అందమైన బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో హోరెత్తించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై . శ్రీనివాస్ విచ్చేసి అందమైన బతుకమ్మలను పేర్చిన విద్యార్థినిలను అభినందించారు.దుర్గాదేవి ఆశీస్సులతో విద్యార్థినులు చదువులలో చక్కగా రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకొనిరావాలని అన్నారు.చక్కని బతుకమ్మలను పేర్చిన విద్యార్థినులకు బహుమతులు అందించారు.కళాశాల ప్రిన్సిపాల్ జి .వనజ కుమారి మాట్లాడుతూ ప్రకృతిని దేవతగా కొలిచే తెలంగాణ ఆడబిడ్డల పండుగ అయిన బతుకమ్మ పండుగను ప్రతి యేటా మా బాలికల కళాశాలలో ఘనంగా నిర్వహిస్తామని,మన ఆచార సంప్రదాయాలను, సంస్కృతి వైభవాలను కొనసాగించే భాధ్యత విద్యార్థినుల పై ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల



లెక్చరర్స్ మురళీ, సీతారాము, సునీత,శ్రీనివాస్,ప్రవీణ్ కుమార్,నవీన్



రెడ్డి, ఆఫ్రోజ్ సుల్తానా,ఎం .సునీత, జబీఉల్లా, గంగరాజు, భూపాల్, అనిత మరియు ఆఫీస్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మహిళను కాపాడిన డిస్టిక్ గార్డ్ కానిస్టేబుల్ దేవరాజు, సిరిసిల్ల టౌన్ పోలీసులు

### - అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.,ఐపిఎస్:

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 5, (నిజం చెపుతాం) సిరిసిల్ల పట్టణం అంబేద్కర్ నగర్ కి చెందిన సిరిగిరి లక్ష్మి, (51) అనే మహిళ కుటుంబ కలహాల వలన శనివారం ఉదయం ఆత్మహత్య చేసుకోవడానికి మానేరు వాగులో దుకగా అటువైపు నుండి వస్తున్న డిస్టిక్ గార్డ్ కానిస్టేబుల్ దేవరాజు, సిరిసిల్ల టౌన్ పోలీసులు వెంటనే స్పందించగా దేవరాజు వెంటనే వాగులోకి దూకి మహిళను రక్షించి, సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి లక్ష్మి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించి వాగులో దూకి మహిళను కాపాడిన డిస్టిక్ గార్డ్ కానిస్టేబుల్ దేవరాజుని సిరిసిల్ల టౌన్ పోలీస్ వారిని జిల్లా ఎస్పీ అభినందించారు.



## కాకా జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి



వెల్గటూర్ అక్టోబర్ 05(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ కేంద్ర మంత్రి కీ.శే గడ్డంవెంకట స్వామి జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కాకా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మాజీ కేంద్ర మంత్రి వెంకట స్వామి తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమ పార్టీలు పనిచేస్తున్న సమయంలో వారికి అన్ని విధాలా అండగా ఉండి రాష్ట్రం వస్తే ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందని భావించిన మహనీయుడు కాకా అని , సింగరేణి కాలరీస్ మూసివేస్తమని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసిన సందర్భంలో అప్పుడు కేంద్ర మంత్రి ఉన్న కాకా అప్పటి ప్రధాన మంత్రి తో మాట్లాడి నిధులను విడుదల చేయించిన గొప్ప వ్యక్తి అని,హైదరాబాద్ లోని నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తుంటే వెంకట స్వామి అప్పటి ప్రభుత్వంతో పోరాడి ముఖ్యమంత్రి తో మాట్లాడి సుమారు 70 వెల మంది నిరుపేదలకు పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని,ఎవరికి ఎటువంటి కష్టం వచ్చిన ముందుండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే మహనీయుడు కాకా అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శైలందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు పూదారి రమేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక, జితేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి,మెరుగు మురళి, సందీప్ రెడ్డి,రాంమోహన్ రావు,బందెల ఉదయ్, గాజుల విజయ్,కోటయ్య,గుమ్ముల వెంకటేష్,ప్రవీణ్, హరీష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన నేత కాకా



### - ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు
### - కాకా ఆశయాలను ముందుకు తీసుకువెళ్తాం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5 (నిజం చెపు దాం):- పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఓదెల మండలం కొలనూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో మాజీ కేంద్ర మంత్రి, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వెంకటస్వామి (కాకా) గ 95వ జయంతి సందర్భంగా పేషెంట్లకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాకాది కీలక పాత్ర అని వారు బతికున్నంత కాలం పేదల ప్రజల కోసం పరితపించేవారని పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అనుక్షణం ప్రజల బాగోగులు చూసుకుంటూ ఏ కష్టం వచ్చినా అండగా ఉండేవారని అన్నారు రాజకీయాల్లో అంచలంచలుగా ఎదిగి ఎందరికో ఆదర్శంగా నిలిచారని , వారి కుటుంబం కూడా వారి అడుగుజాడల్లో నడుస్తూ అనునిత్యం పెద్దపెల్లి పార్లమెంట్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ ముందుచూపుతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఢిల్లీ శంకర్ , కుంచెం మల్లయ్య నాయకులు గాజుల శివశంకర్ , బొంగాని రాజయ్య , జంగం కొమురయ్య , మేకల సమ్మయ్య , గడ్డం రాజ్ కుమార్ , కర్క లక్ష్మారెడ్డి , బండారి చంద్రయ్య , సిరిశెట్టి ఓదెలు , కర్కమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కాకా జయంతి వేడుకలు



రామగుండం అక్టోబర్ 5 (నిజం చెపుతా%శీ%) కేంద్ర మాజీ మంత్రివర్యులు గడ్డం వెంకట స్వామి జయంతి వేడుకలు పురస్కరించుకొని, రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్,రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్,శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో.. కాక చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తాఫా,దొంత శ్రీనివాస్,కొమ్ము వేణుగోపాల్,శంకర్ నాయక్,నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, సలీం,నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్,ఇ ఇ రామన్,సెక్రెటరీ రాజు, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా సి ఓ ఊర్మిళ, తదితరులు పాల్గొన్నారు.

### రామగుండం అక్టోబర్ 5 (నిజం చెపుతాం)




తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా..ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ మంత్రి వర్యులు,వేంకట స్వామి(కాకా)జయంతి వేడుకలు.తేదీ 05-10-2024, శని వారం స్థానిక గోదావరిఖని లోని, జనక్ భవన్ యందు ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో వేంకట స్వామి(కాకా)జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్,జనక్ ప్రసాద్ మాట్లాడుతూ...దేశ సేవకు అంకితమైన రాజనీతిజ్ఞుడు కె. వెంకటస్వామి అని, కార్మికులు కాకా అని ముద్దుగా పిలుచుకునే వారని,అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి, ముఖ్యంగా కేంద్ర కార్మిక,జౌళి,గనుల శాఖ మంత్రిగా ఆయన చేసిన కృషి మనకు స్ఫూర్తి అనీ,కాంగ్రెస్ పార్టీ కి అత్యంత నమ్మకమైన వ్యక్తి గా ఆయన పని చేశారని, కార్మికుల మూడవ హక్కు అయిన కాంట్రిబ్యూట్ పెన్షన్ అమలు కోసం కృషి చేశారని,వారు కార్మికులకు చేసిన సేవలకు గాను సింగరేణి వ్యాప్తంగా వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారని తెలియచేశారు. అర్జీ-1 వైస్ సదానందం అధ్యక్షతన,జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి,సెంట్రల్ సీనియర్ వైస్ ధర్మపురి,జనరల్ సెక్రెటరీ లక్ష్మీపతి గౌడ్, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్,జిల్లా అధ్యక్షులు దాస్, సెంట్రల్ డెప్యూటీ జనరల్ సెక్రెటరీ లైసన్ శ్రీనివాస్,సెంట్రల్ నాయకులు గడ్డం కృష్ణ,బత్తుల పోచయ్య,బేబీ శ్రీను, బ్రాంచ్ నాయకులు శ్రీనివాస్,అన్వేష్, నాయిం, ఆంజనేయులు,పుట్ట రమేష్,అల్లావుద్దీన్, వెంకటేష్ ,కుశనపల్లి శంకర్,కుమార్, బుచ్చయ్య,రమేష్, రాజశేఖర్,సుధాకర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఏటూరునాగారం(ములుగు) అక్టోబరు5 నిజం చెపుతాం

ములుగు జిల్లా బ్యూరో:ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ కార్యాలయంలో అధికారికంగా కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, డిడబ్లు ఓ ఇంచార్జి శిరీష,డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు.



## సామాన్యుడికి అందనంత దూరంలో ధరలు

### - కలెక్టరేట్లో ఘనంగా జి.వెంకటస్వామి జయంతి వేడుకలు.



ఏటూరునాగారం(ములుగు) అక్టోబరు5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ కార్యాలయంలో అధికారికంగా కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, డిడబ్లు ఓ ఇంచార్జి శిరీష,డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు.

## మానుకోట ఎమ్మెల్యేను కలిసిన గురుకుల 1:2 అభ్యర్థులు.

### - తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నపం.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 5,( నిజం న్యూస్ మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ను గురుకుల 1:2 అభ్యర్థులు శనివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఇటీవల నియామకాలు చేస్తున్న గురుకుల ఉద్యోగాల్లో డిగ్రీ, జూనియర్ లెక్చరర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులకు సంబంధించిన రాత పరీక్షలు కామన్ పేపర్లతో నిర్వహించడం వలన ఒక్కొక్కరూ రెండు, మూడు ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగింది. అయితే వీటికి పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చే క్రమంలో పై స్థాయి ఉద్యోగాల నుండి కింది స్థాయి ఉద్యోగాలకు డిసెండింగ్ ఆర్డర్ పాటించకపోవడం వలన నోటిఫికేషన్ లో ఇచ్చిన 9210 ఖాళీలకు దాదాపు 3000 పైచిలుకు పోస్టులు బ్యాక్లాగ్ పోస్టులుగా మిగిలే అవకాశం ఉంది. దానితో 1:2 లో ఉన్న తమలాంటి మెరిట్ వాళ్లకు అన్యాయం జరుగుతుంది అని విన్నవించారు. సంబంధిత అధికారులకు ఈ విషయాన్ని తెలియజేస్తూ ఏ ఒక్క పోస్ట్ మిగలకుండా అన్నింటినీ డౌన్మెరిట్ లిస్ట్ ఇస్తూ, రీలింక్విష్మెంట్ అమలు చేస్తూ పూర్తి స్థాయి ఖాళీలు నింపి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అలాగే కోర్టు ద్వారా కూడా దాదాపు పది కేసుల్లో తమకు అనుకూలంగా మధ్యంతర ఉత్తర్వులు వచ్చాయని, వాటిని అమలు జరిగేలా చూడాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు తూము విజయ్ మనోహర్, యెర్రం శ్రీనివాస్, గుగులోత్ కిషన్ నాయక్, బాల్నే నరేష్, బాణోత్ శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట ఇరిగేషన్ అధికారి డి ఈ ఈ కిషోర్ కుమార్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు...

**- నిజాం చెరువు నిర్మించిన దగ్గరి నుండి 2010 వరకు మొత్తం విస్తీర్ణం48.39.**

**- 2011లో కొన్ని పట్టా భూములు కలుపుకొని వాటిని ఎఫ్ టి ఎల్ అంటూ నిజాం చెరువు విస్తీర్ణాన్ని 67. 29 ఎకరాములుగా పెంచారు.**

**- 2022 వ సంవత్సరంలో సదరు డి ఈ ఈ తప్పుడు మ్యాపును తయారు చేసి ఆ మ్యాప్ లో నిజాం చెరువు విస్తీర్ణా న్ని 72. 28 గా చూపించడం జరిగింది.**

**- 2023లో ఇదే డి ఈ ఈ మరొక తప్పుడు మ్యాప్ ను తయారు చేసి నిజాం చెరువు విస్తీర్ణాన్ని 76. %ూ%5 ఎకరాలుగా చూపించడం జరిగింది.**

**- నిజాం చెరువు నిర్మాణం జరిగినప్పుడు 2010 వరకు 48. 39 ఎకరాలు ఉన్న చెరువు 2023 వచ్చే వరకు ఎకరాలు ఎలా అభివృద్ధి చెందింది?.**

**- దాదాపుగా 28 ఎకరాలు ఎక్కడినుండి తెచ్చి ఈ డి ఈ ఈ కిషోర్ కుమార్ కలిపాడు. ఇంత విస్తీర్ణం ఎలా పెరిగింది?.**

**- తప్పుడు మ్యాపులు సృష్టించి తనకు లంచం ఇవ్వని వారి భూములను ఎఫ్టిఎల్లో బఫర్ జోన్లలో శిఖం భూ ము లలో చూపిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ కిషోర్ కుమార్ పై ఇప్పటివరకు ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు.?**

**- ఇతనిపై ఎన్ని ఆరోపణలు వచ్చినా ఏ అధికారి ఎంక్వయిరీలు చేసిన ఆ ఎంక్వయిరీలు బుట్ట దాఖలు అవు తున్నాయా?.**







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5,( నిజం న్యూస్) మహబూబాబాద్ పట్టణానికి ఆనుకుని ఉన్న నిజాం చెరువు లో తప్పుడు మ్యాపులు తయారుచేసి చుట్టూ ఉన్న పట్టా భూములను కలుపుకుంటూ 48 ఎకరాలు ఉన్న చెరువును 76 ఎకరాలుగా చూపిస్తూ తనకు లంచాలు ఇవ్వని వారి పట్టా భూములను కూడా ఎఫ్టిఎల్లో బఫర్ జోన్లలో శిఖం చెరువులలో చూపిస్తూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్న ఇరిగేషన్ డి ఈ ఈ అధికారి కిషోర్ కుమార్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశా నని తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా 2010లో 48 ఎకరాలు ఉన్న చెరువు 2023 వచ్చేవరకు 76 ఎకరాలుగా ఎలా మారిందో మ్యాపులతో సహా వివరించిన అహ్మద్ ఖాన్మహబూబాబాద్ లోని 'నిజాం చెరువు విస్తీర్ణంమొత్తం48.39ఎకరములు". చెరువునిర్మించిన దగ్గరనుంచి 2010 వరకు దీని విస్తీర్ణం 48.39. 2011లో ఏ కారణం చేతనో పక్కనే ఉన్న కొన్ని పట్టాభూములను కలుపుకొని, వాటిని ఎఫ్టిఎల్ అంటూ,' నిజాం చెరువు విస్తీర్ణాన్ని 67.29 ఎకరాములుగా పెంచారు."ఆ నిజాం చెరువుపక్కనే ముస్లింలకు చెందిన 669 సర్వేనెంబర్ భూమి పట్టా భూమి. ఈ భూమి చెరువులో గాని, శిఖంలో గాని లేదు. ఈ సర్వే నెంబర్ భూమిలో "ముస్లిం పేద అమ్మాయిల పెళ్లిళ్ల కొరకు షాది ఖానా నిర్మాణానికై' ఎం ఓ సి కొరకు దాదాపు రెండున్నరకితం అప్లై చేయడం జరిగినది. అప్పటినుండి 'లంచం కోసం ఇరిగేషన్ శాఖ అధికారులు" ఎన్.ఓ.సి. ఇవ్వకుండా నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయమై గతంలో కలెక్టర్ కి, ఇరిగేషన్ఉన్నత అధికారులకు డి.ఈ.ఈ కిషోర్ కుమార్ గారి పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఆయనపై ఫిర్యాదు చేసినందుకు మాపై కక్ష కట్టి,మా భూమి నిజాంచెరువులోఉందంటూ,2022సంవత్సరంలో ఒక తప్పుడు మ్యాపు తయారుచేసి ఆ మ్యాపు విస్తీర్ణం 72.28 గాచూపించడం జరిగినది. ఆ తర్వాత 2023లో మరో "మ్యాప్ తయారుచేసి దాని విస్తీర్ణం 76.05 ఎకరాలుగా చూపించడం జరిగినది. అసలు" 2010 వరకు 48.39 ఎకరాలు ఉన్న చెరువు 2023 వచ్చేవరకు 76.05 ఎకరాలుగా ఎలా అభివృద్ధి చెందింది? దాదాపు 28 ఎకరాలు ఎక్కడి నుంచి వచ్చాయి? మహబూబాబాద్ లోని బంధం, జనాల, కంబాల, కృష్ణస్వామి కుంట, గుండ్లకుంట, పోతరాజు కుంట ఈచెరువులలోఅక్రమానిర్మాణాలుజరిగిన' స్పందించని ఇరిగేషన్శాఖఅధికారులువారికిఎన్.ఓ.సి.లు ఇచ్చి, నిర్మాణాలు జరుగుతున్న చూసిచూడనట్టువ్యవహరించి,మహబూబాబాద్ లోని చెరువు నాశనం కావడానికి సహకరించి, కేవలం ముస్లింల మీద కోపంతో లంచం ఇవ్వలేదని కసితో చుట్టుపక్కలపేద, మధ్య తరగతి వారు పట్టా భూములు కొనుక్కుంటే వారికి ఎన్.ఓ.లు ఇచ్చి, ఇప్పుడు ఆ భూమి కూడా " చెరువు శిఖం"లో ఉన్నట్టు తప్పుడు మ్యాపు తయారు చేయడం, ముస్లింల భూమి నిజాం చెరువులో ఉందన్నట్టు తప్పుడు మ్యాపుతయారుచేసి, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కి, ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి తప్పుదోవ పట్టిస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. నిజాం చెరువు చుట్టూ ఉన్న పట్టా భూములను "చెరువు భూమి"గాచూపించి,పేదవాళ్లను నానాఇబ్బందులకు గురి చేస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులు ఇప్పటికైనా తమ తీరు మార్చుకోవాలి. లేని పక్షంలో ముస్లింలతో, చుట్టూ ఉన్న పట్టా భూమి యజమానులతో ఇరిగేషన్ ఆఫీసులో, కలెక్టర్ ఆఫీసులో ఆందోళనలు చేసిన మా భూములనుమేముకాపాడుకుంటాం.

## నా భూమి కబ్జాకు గురి కాకుండా ప్రభుత్వ అధికారులు కాపాడి నాకు న్యాయం చేయండి

### భూక్యా శ్రీను ఆవేదన.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 05,( నిజం న్యూస్). మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శనిగాపురం శివారు లో భూక్య శ్రీను తండ్రి కస్న 263 సర్వే నెంబర్ 3.20 మూడు ఎకరాల 20 గుంటల పట్టా భూమినీ కటకం భిక్షం అను వ్యక్తి ఇది నా భూమి అంట్టూ కబ్జా కు చేయడ మే కాకనాపైదాడులుకుపాల్పడుతున్నాడు. ఇట్టి భూమి కోర్టు కేసులో ఉన్నందున ఈ భూమిని ఎవరు కొనడం గాని, అమ్మడం గాని చేయరాదు ఇట్టి భూమిపై ఎలాంటి పనులు చేయకూడదని భూమిలో బోర్లు నిర్మించడం జరిగింది. అయినా కానీ కోర్టు తీర్పును ధిక్కరిస్తూ కటకం బిక్షం అను తాను బోర్లునంత ఇరగకొట్టి ఎక్కడో పారేసి మొత్తం భూమి చుట్టూ హద్దురాల్లు పెట్టడం జరిగిందని బాధితుడు భూక్య శ్రీను అన్నారు. మా నాన్న కస్న 1975 వ సంవత్సరంలో జగన్మోహన్ రెడ్డి దగ్గర భూమిని కొన్నారని గతంలో మాకు దీనిపై పట్టా కాగితాలు కూడా ఉన్నాయని చెప్పిన గాని పలుమార్లు ఇట్టి భూమి నాదేనంటూ కటకం బిక్ష భూమిపైకి వస్తూ నాపై (భూక్య శ్రీను) కొన్ని సార్లు వేరే వ్యక్తుల తో దాడి చేయించడం కోసం తిరుగుతున్నారని మరి కటకం బిక్షం వలన నాకు ప్రాణ హాని ఉందని భూక్యా శ్రీను అన్నారు. ఇట్టి భూమిని పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు సర్వే చేసి మా భూమి మాకు ఇప్పించి నాకు న్యాయం చేయాలని మీ అందర్నీ కోరుతున్నానని భూక్య శీను వేడుకుంటున్నాడు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ క్యాంపెయిన్ క్యాలెండర్ ఆఫ్ యాక్టివిటీస్




ఏటూరునాగారం అక్టోబరు 5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:టీజీ టీ డబ్ల్యూ ఆర్ డి సి గర్ల్స్ ములుగు ఏటూరు నాగారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ క్యాంపెయిన్ క్యాలెండర్ ఆఫ్ యాక్టివిటీస్ లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు 2024లో జరిగినటువంటి వివిధ కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ రాధిక కె కార్యక్రమాల అన్నిటి గురించి వివరించడం జరిగింది . ఇందులో భాగంగా సెప్టెంబర్ 17న చారిత్రకమైన ప్రదేశాలను శుభ్రపరచడం జరిగింది. సెప్టెంబర్ 18 నుండి 19 వరకు గ్రామాలలో లోకల్ కాలనీలో కూడా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ క్లీన్ అండ్ గ్రీన్ చేయడం జరిగింది. సెప్టెంబర్ 20 విద్యార్థులతో ర్యాలీ తీయడం జరిగింది దాంతోపాటు స్లోగన్స్ చేస్తూ ర్యాలీ చేయడం జరిగింది. సెప్టెంబర్ 21 ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ స్వతంత్ర సమరయోధులను కలవడం జరిగింది. విలేజ్ లో ఉన్న పెద్దలతో వాళ్లకు ఎలాంటి సౌకర్యాలు కల్పించాలి ఎలాంటి సౌకర్యాలు లేవు అని విద్యార్థులు విలేజి లో ఉన్న పెద్దలతో మాట్లాడడం జరిగింది. అదేవిధంగా ఏరియా హాస్పిటల్ ఎటునాగారం లో ఉన్న అనారోగ్యంతో బాధపడుతున్న రోగులతో మాట్లాడడం జరిగింది. సెప్టెంబర్ 26 న మార్కెట్ లోకల్ ఏరియాలో శుభ్రత పరిశుభ్రత గురించి వివరించడం జరిగింది. అదేవిధంగాగ్రామపంచాయతీలో అవేర్నెస్ ప్రోగ్రాం శుభ్రత పరిశుభ్రత క్లీన్ అండ్ గ్రీన్ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. మరియు చదువు యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అదేవిధంగా అమరవీరుల ప్రాముఖ్యత గురించి వాళ్ళు చేసిన త్యాగాల గురించి ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ వివరించడం జరిగినది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాధికా.కే సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ మెంబర్స్ అయినటువంటి మంజుల మరియు సవిత అదేవిధంగా టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పాల్గొనడం జరిగింది.

## సిబ్బందితో కారు శుభ్రం చేయించుకుంటున్న వెటర్నరీ డాక్టర్

గూడూరు ప్రతినిధి అక్టోబర్ 05 (నిజం చెబుతాం) మహబూబాబాద్ జిల్లా గూడూరుమండలం భూపతి పేటలో పనిచేస్తున్న వెటర్నరీ డాక్టర్ రాము ఆఫీసులో పనిచేసే సిబ్బందితో తన కారును శుభ్రం చేయించుకుంటున్నారు. ఆఫీసులో పని చేయడానికి వచ్చిన సిబ్బందితో తన కారు శుభ్రం చేయించుకుంటూ హేళనగా చూడడం సరైనది కాదని మండల ప్రజలు మండిపడుతున్నారు.. ఆఫీస్ సిబ్బంది ఆఫీసులోనే పనిచేయాలని, సొంత పనులకు వాడుకోకూడదని ప్రభుత్వ నిబంధనలో ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించి కారు కడిగించుకోవడం సరైనది కాదు అంటున్నారు.. ఆఫీసులో పనిచేసే సిబ్బందిపై చిన్న చూపు చూడకుండా ఉండాలంటే సరైన విధంగా చర్యలు చేపట్టాలని కిందిస్థాయి సిబ్బంది కోరుతున్నారు. సిబ్బందితో కారు కడిగించే విషయాన్ని డాక్టర్ను ప్రశ్నించగా రోడ్డుపై వెళ్తుంటే బర్లు రావడం వలన పెండ పడిందని దాన్ని బకెట్తో శుభ్రం చేస్తున్నట్టు దర్జాగా తెలిపాడు . సంబంధిత శాఖ ఉన్నత ఆఫీసర్లు ఈ విషయంపై ఏలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి మరి..

## కాకా వెంకటస్వామి కి నివాళు లు అర్పించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం అక్టోబర్ 5 ( నిజం చెపుతాం)స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి,పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు గడ్డం వెంకటస్వామి (కాకా) 95వ జయంతిని పురస్కరించుకొని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో.. స్థానిక జిఎం కాలనీ మూలమలుపు వద్ద గల,కాకా విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్ ఆధ్వర్యంలో చౌరస్తాలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి, భోజనాలను వడ్డించిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు %d% రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి. వెంకటస్వామి కృషి ఎంతో ఉందని అన్నారు.తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమంలో వెంకటస్వామి ప్రత్యక్షంగా,పరోక్షంగా కీలక పాత్ర పోషించారని చెప్పారు. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధి నాయకత్వాన్ని ఒప్పించడంలో తనదైన శైలిలో కృషి జరిపారని చెప్పారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారిని సైతం ఎదిరించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆరాటపడిన వ్యక్తి వెంకటస్వామి అని కొనియాడారు. పేద ప్రజల కోసం,బడుగు బలహీన వర్గాల కోసం వెంకటస్వామి చేసిన కృషిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని ఎమ్మెల్యే అన్నారు. అందుకే ఆయన రాజకీయ వారసులుగా అటు వివేక్ వెంకటస్వామి,వినోద్ లను ఎమ్మెల్యేలుగా,మరోవైపు మనువడు వంశీకృష్ణని ఎంపీగా ప్రజలు గెలిపించారని తెలిపారు. వారి గెలుపే వెంకటస్వామికి మనమిచ్చే నిజమైన నివాళి అని,ఎమ్మెల్యే అభివర్ణించారు. బడుగు,బలహీన వర్గాలను బాగు చేయాలన్న వెంకటస్వామి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ %d% తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

### - సి ఐ శ్రీనివాస్.

ఏటూరునాగారం అక్టోబర్ 5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:హోప్ స్వచ్ఛంద సంస్థ మంగపేట వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ములుగు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఏటూరు నాగారం సి ఐ శ్రీనివాస్ ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అని, క్రీడల తో స్నేహ సంబంధాలు పెంచుకోవచ్చని తెలిపారు. హోప్ స్వచ్ఛంద సంస్థ వారు నిర్వహిస్తున్న ఈ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం గా పూర్తి అవడానికి క్రీడాకారులు సహకరించాలని కోరారు. హోప్ స్వచ్ఛంద సంస్థ వారు ప్రజల కి ఉపయోగ పడే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హోప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఖలీద్,ఏటూరు నాగారం, మంగపేట యస్ ఐ లు తాజుద్దీన్, టి వి ఆర్ సూరి , జిల్లా మైనారిటీ అధ్యక్షులు అయ్యూబ్ ,మండల అధ్యక్షులు చిట్టమట రఘు జిల్లా కో ఆప్షన్ మెంబెర్ వాలియాబీ సలీం ,హోప్ ప్రధాన కార్యదర్శి ఫయాజ్ ,ఉపాధ్యక్షులు మినహాజ్ ,హోప్ సభ్యులు ప్రశాంత్ ,రవితేజ ,రియాజ్ ,అన్వార్ ,షారు ,ఇర్ఫాన్ ,తరుణ్ ,షహీద్ సుమన్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం కెవిపిఎస్ ప్రతిఘటన పోరాటాలు

## - ఘనంగా 26వ వసంతాల ఆవిర్భావ దినోత్సవం.
## - జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5,( నిజం న్యూస్)సామాజిక న్యాయం కోసం కెవిపిఎస్ ప్రతిఘటన పోరాటాలు నిర్వహిస్తుందని జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర మహేష అన్నారు. శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు 29. 30.వార్డులలో కెవిపిఎస్ 26వ వసంతాల ఆవిర్భావ సందర్భంగా కెవిపిఎస్ జండాలను.రాయి కంటి సమ్మయ్య వేమూరి సర్వయ్య ఆవిష్కరించారు.మాట్లాడుతూ, అంటరానితనం మహా నేరమని గాంధీ ఇచ్చిన స్ఫూర్తితో 1998 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఆత్మగౌరం! సమానత్వం!! కుల నిర్మూలన!!! లక్ష్యంగా కెవిపిఎస్ ఏర్పడిందన్నారు. కెవిపిఎస్ పోరాటాల ఫలితంగా అనేక హక్కులను సాధించుకున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి చంద్రబాబు పాలనలో కుల దురహంకారం పేచ్చరేగిపోయిందని గ్రామాలలో దళితులను రచ్చబండల వద్ద కూర్చొని ఇవ్వకుండా తాగటానికి మంచి నీళ్లు ఇవ్వకుండాఅడుగడుగునా అవమానాలు గురి చేసిన సంఘటనలు అనేక ఉన్నాయన్నారు. ఆనాటి అసమానతల నుండి పుట్టిందే "పొలికేక" కెవిపిఎస్ అన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, కమిషన్ చైర్మన్, ప్రతి గ్రామంలో స్మశానవాటికలు కావాలని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని, పోరాడి అనేక జీవోలు సాధించుకున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా నేటికీ దళిత మహిళల పైన దాడులు దౌర్జన్యాలు వేధింపులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. అంతేగాక బిజెపి అధికారంలోకి వచ్చినంక దళితుల పైన ఎస్సీ ఎస్టీ బీసీ అట్టడుగు వర్గాల ప్రజల పైనభౌతిక దాడులకు పాల్పడుతుందనివిమర్శించారు. భారత రాజ్యాంగాన్ని మార్చి పేదలకు రిజర్వేషన్ సౌకర్యం లేకుండా చేయాలని కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా మనువాదులు పెట్రేగి పోతున్నారు. మనువాదాన్ని మట్టి పెట్టాలని సామాజిక న్యాయం దక్కాలని కెవిపిఎస్ దేశవ్యాప్తంగా అన్ని దళిత సంఘాలతో కలిసి ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు.. చీపిరి యాకయ్య .వేముల సర్వయ్య.మచ్చ వెంకన్న రాయి కంటి సమ్మయ్య నూనె శ్రీనివాస్ బేతమల్ల విజయ దైద సురేందర్ మట్టి నరేష్. చాగంటి భాగ్యమ్మ వేమూరి సర్వయ్య మాదాసు రాజు శంకర్ సుమలత అయోధ్య స్వరూప గుత్తమ్మ యాగలక్ష్మి చింటూ శ్రావణి సునీత వీరన్నతదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలి : వైద్యాధికారి డాక్టర్ సరోజ



చెన్నరావుపేట్ రిపోర్టర్ అక్టోబర్ 5(నిజం చెపుతాము ) శనివారం మండలంలోని పుల్లయ్య పోడు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా అంటూ వ్యాధులకు దూరంగా ఉండవచ్చని, ఇంటి చుట్టు ఉన్న పరిశుభ్రత పట్ల నిర్లక్ష్యంగా ఉండటం వల్లనే దోమలు వృద్ధి చెంది జ్వర పిడుతులు పెరుగుతున్నారని అన్నారు. ఇంటి చుట్టూ ఉన్న పాత సామాన్లు, కొబ్బరి చిప్పలు నీరు నిల్వ ఉండే ఎలాంటి వస్తువు అయిన పదవేయాలని సూచించారు. గ్రామాలలో ఉన్న నీటి గుంతలు పూడ్చివేయాలన్నారు. వైద్య సిబ్బంది నిత్యం ప్రజలను చైతన్యం చేయాలని, గ్రామ పంచాయితీ సిబ్బంది కూడా నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీవాణి, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ భవాని, సిహెచ్ఓ భద్రయ్య, ఎంపిఓ శ్రీధర్ రాజు, హెల్త్ సూపర్ వైజర్ కీర్యా, వైద్య సిబ్బంది కాంతి, సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలి

## - జన్మదిన వేడుకలకు హాజరవుతున్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్



గూడూరు ప్రతినిధి అక్టోబర్ 05 (నిజం చెబుతాం) గూడూరు మండలం లో నేడు మధ్యాహ్నం 1:00 గంటలకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ జన్మదిన సందర్భంగా గూడూరు పట్టణ బస్టాండ్ ఆవరణలో జన్మదిన వేడుకలు జరుగును.. అనంతరం ప్రభుత్వ హాస్పటల్ లో రోగులకు పండ్ల పంపిణీ మరియు రక్తదానం కార్యక్రమం జరుగును కావున కార్యకర్తలు మండల నాయకులు జిల్లా నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మండల అధ్యక్షులు చిట్టి వెంకన్న పిలుపునిచ్చారు

# నూకల నరేష్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బయ్యారం సొసైటి చైర్మన్



బయ్యారం:అక్టోబర్. 05.(నిజం చెపుతాం )కాంగ్రెస్ ముఖ్య నాయకుడు మృతుడు నూకల నరేష్ రెడ్డి పార్థివ దేహాన్ని వారి స్వగ్రామం పురోషోత్తాయిగూడెం లో సందర్శించి నివాళులు అర్పించినట్లు బయ్యారం సొసైటి అధ్యక్షుడు మూల మధూకర్ రెడ్డి శనివారం తెలిపారు.ఈ సందర్భంగా అబిషేక్ రెడ్డి వారి కుటుంబసభ్యులకు ధైర్యం కల్పించి ఓదార్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముసలయ్య ,చాపల శ్రీను రాసమల్ల నాగేశ్వరావు తమ్మిశెట్టి వెంకటపతి తదితరులు ఉన్నారు.

# సేన్సిటివ్ జోన్ నివేదికలు అందించాలి



ఏటూరునాగారం(ములుగు)అక్టోబరు 5 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం ఎకో సెన్సిటివ్ జోన్ పరిది కి సంబంధించిన నివేదికలు ఈ నెల 10 వ తారీకు లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., డిఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ తొ కలసి ఏటూరునాగారం కు సంబంధించి ఎకో సెన్సిటివ్ జోన్ పరిది నిర్ధారించడానికి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన్య ప్రాణి విభాగం ఏటూరునాగారం కు సంబంధించి ఎకో సెన్సిటివ్ జోన్ పరిది నిర్ధారించడానికి సంబంధిత శాఖల అధికారులు ఈ నెల 10 వ తారీకు వరకు పూర్తి వివరాలరో కూడిన నివేదిక సమర్పించవలసింధిగా దిశ నిర్ధేశం చేసినారు. అనంతరం ఎకో సెన్సిటివ్ జోన్ కు సంబంధించిన నోటిఫికేషన్ తయారు చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తెలిపినారు.ప్రకృతి సంపదను పరిరక్షిస్తూ, పర్యాటకులను ఆకర్షించేందుకు ఎకో టూరిజం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని, పర్యావరణ హితం, సంరక్షణలో భాగంగా ఎకో టూరిజం పర్యాటక ప్రాంతాల్లో కొత్త ఆశలను నింపుతోందని, పర్యాటకులకు సహజమైన అరణ్యాలు, పచ్చని చెట్ల వృక్షాలు, జలపాతాలు, కొండలు వంటి ప్రదేశాలు ముఖ్య ఆకర్షణగా నిలుస్తున్నాయని అన్నారు.ఎకో టూరిజం పర్యాటకులను ప్రకృతికి దగ్గర చేస్తూ, పర్యావరణాన్ని రక్షించే దిశగా కొత్త మార్గాలను ప్రసరించడమే లక్ష్యంగా పని చేస్తోందని, పర్యాటకులు ఈ ప్రాంతాలలో ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు అవగాహనతో కూడిన పర్యటనలు చేయడం వల్ల సాంప్రదాయ జీవన విధానాలను కూడా గౌరవించవచ్చని తెలిపారు.ఈ సమావేశంలో ఎఫ్డిఓ వజ్రారెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేష్, ఇర్రిగేషన్ ఈ ఈ నారాయణ, జగదీష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ జయరాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంధంపల్లిలో అందని మిషన్ భగీరథ నీరు

## -స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



బయ్యారం:అక్టోబర్. 05.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలోని గంధంపల్లి-కొత్తపేట పంచాయితి పరిదిలో పలు కాలనీ వాసులకు మిషన్ భగీరథ నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య తన సొంత నిధుల నుంచి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించి శనివారం పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్షిత మంచినీటి పైపులైన్ పనులకు 5 లక్షలు నిధులు వెచ్చించి పనులను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై స్పందించిన కాలనీ వాసులు గ్రామ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కారు పోతుల రామ్మూర్తి, ధనసరి వీరభద్రం, బొమ్మగంటి రాంబాబు, పుల్లూరు బాలరాజు, పసుపులేటి సతీష్, గట్టు శీను, సంతోష్, లింగయ్య, మిస్సు రామయ్య, అశోక్ రెడ్డి, జలగం ఉపేంద్ర, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 5000 రూపాయలు ఆర్థిక సాయం.



కల్వకుర్తి కడ్తాల్ ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 5 (నిజం చెపుతాం ):- కడ్తాల్ మండలం పరిధి లోని గానుగుమర్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన ఇస్లావత్ మోతి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే గానుగు మర్ల తండా కు చేరుకొని మోతీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మోతి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి మోతి కుటుంబ సభ్యులకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000/-వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శారద పాండు, మాజీ వార్డు సభ్యులు శ్రీను, భీమన్, చందు నాయకులు సూర్య, కిషన్,రవి,మహేష్, చందర్, అంజి,జగన్,దేవుల, లక్ష్మణ్, నవీన్, దేశీయ, బాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి పనులను పరిశీలించిన అధికారులు



కల్వకుర్తి తలకొండపల్లి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 5 (నిజం చెపుతాం ): తలకొండపల్లి మండలం నుండి మిడ్జిలు వెళ్లే రహదారిలో ఉన్న అసంపూర్తి గా ఉన్న బిడ్జ్ లా దగ్గర మిగిలిపోయిన పనులను కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ఆర్ అండ్ బి.ఏ.ఈ రవితేజ ఈ సందర్భంగా ఏ. ఈ మాట్లాడుతూ ఈ వారం రోజులలో ఈ యొక్క పనులను పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెల్జల్ మాజీ ఎంపీటీసీ మల్లెకిడి అంబాజీ, వెల్జాల్ మాజీ ఉపసర్పంచ్లు, బి నర్సింలు, ఎంఏ అజీజ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డిగ్రీ కృష్ణ, తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు తుమ్మ నరసింహులు,రవి, తది తరులు పాల్గొన్నారు.

# మొహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నర్సింగ్ ఆనంద్ ను వెంటనే శిక్షించాలని డిమాండ్

- కల్వకుర్తి ముస్లిం జేఏసీ.
- ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం మౌనం గా ఉంది ఎందుకు?
- దైవ ప్రవక్త మహమ్మద్ పై అన్చిత వ్యాఖ్యలు చేసి ముస్లింల మనోభావాలను దెబ్బతీసిన నర్సింగ్ ఆనంద్.
- ముస్లింల మనోభావాలను దెబ్బ తీస్తే అది ఎవరైనా సరే చట్టపరంగా శిక్షించ పడాలి.
- సెప్టెంబర్ 29 ఘజియాబాద్ లో హిందీ భవన్ లో ముస్లింల దైవ ప్రవక్త మహమ్మద్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నర్సింగ్ ఆనంద్.
- నర్సింగ్ ఆనంద్ పై కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లోని ఎస్సై మాధవరెడ్డి కి ఫిర్యాదు.
- ఈ దేశంలో అని మతాల వారు సమానమని హక్కు కల్పించింది భారత రాజ్యాంగం.



కల్వకుర్తి పట్టణం ప్రతినిధి సిద్దిక్ అక్టోబర్ 5 ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణంలోని ముస్లిం జేఏసీ మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని జామా మస్జిద్ నుండి మహబూబ్ నగర్ చౌరస్తా వరకు నిరసన వ్యక్తం చేస్తూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. నర్సింగ్ ఆనంద్ అనే స్వామి ముస్లింల మతానికి చెందిన ప్రవక్త మహమ్మద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యల పై కఠిన చర్యలు తీసుకోవాలని మహబూబ్ నగర్ చౌరస్తా వద్ద ముస్లిం యువకులు రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో నిర్వహిస్తూ నిరాశన తెలిపారు . ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని పలువురు వ్యాపారస్తులు దుకణాలను బందు చేస్తూ నిరసన తెలిపారు.అనంతరం నర్సింగ్ ఆనంద్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం జేఏసీ నాయకులు మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని దాసన్ దేవి ఆలయ ప్రధాన పూజారి నర్సింగ్ ఆనంద్ సెప్టెంబర్ 29న ఘజియాబాద్లోని లోహియా నగర్లోని హిందీ భవన్లో ప్రసంగించారు, దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా ముస్లింలు దీనిని తీవ్రంగా ఖండించారు. నర్సింగ్ ఆనంద్ తన ప్రసంగంలో మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త పై చేసిన అనుచిత వ్యాఖ్యల పై కల్వకుర్తి ముస్లిం యువకులు తీవ్రంగా ఖండించారు. మొహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. మత ప్రచారాలలో భాగంగా ఇతర మతాల పై మాట్లాడే నైతిక హక్కు ఎవరికీ లేదు, ఎవరి మతాలను వారు గౌరవించుకోవాలని సూచించారు. ఇతర మతాల పై మత పెద్దల పై అసభ్యంగా పదజలం వాడే హక్కు ఎవరికీ లేదని అన్నారు. ఇది భారతదేశం ఈ దేశంలో అన్ని కులాల మతాల వారు సమానం ఇక్కడ ఇతర మతాల మనోభావాలను దెబ్బ తీసే హక్కు ఎవరికీ లేదు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించి నిందితుడు నరసింహానందు పై కఠిన చర్యలు తీసుకొని ఉరిశిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయస్థానం ఇలాంటి వారిపై కొత్త చట్టాలు అమలు చేసి ఇంకా ఒక సారి ఎవరి మనోభావాలను దెబ్బతీయకుండా చేయాలని కోరారు. ఇలాంటి ప్రసంగాలు మతాల మధ్యల చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారు ఇది సరికాదని తెలియజేశారు. మొహమ్మద్ ప్రవక్త గురించి మాట్లాడే స్థాయి నర్సింగ్ ఆనంద్ కు లేదు అని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లింలను ముస్లింల ప్రవక్తలను కేవలం రాజకీయ లబ్ధి కొరకు మతపరమైన ప్రసంగాలు చేసి మనుషుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుంటే ఉత్తరప్రదేశ్ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం మౌనం పాటించడం సరికాదు, ఈ దేశంలో భారత రాజ్యాంగం కల్పించిన హక్కు భారతదేశంలో అని మతాల వారు సమానం అయినప్పుడు మరి ఇలా ఒక ముస్లిం దైవ ప్రవక్త మొహమ్మద్ సల్లలాహు అలైహి వ సల్లం పై అనుచిత వాక్యాలు చేయడం భారత రాజ్యాంగానికి విలువ ని ఇవ్వకపోవడం. దీని పై న్యాయస్థానం పూర్తిగా విచారణకు ఆదేశాలు జారీ చేసి వెంటనే నర్సింగ్ ఆనందును అరెస్ట్ చేసి న్యాయపరంగా శిక్షించాలి అని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కల్వకుర్తి పట్టణ పోలీస్ స్టేషన్లో నర్సింగ్ ఆనంద్ చేసిన అనుచిత వ్యాఖ్యల పై కల్వకుర్తి సబ్ ఇన్స్పెక్టర్ మాధవ రెడ్డి కి ముస్లిం జేఏసీ నాయకులు వినతి పత్రం అందజేసి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మక్సూద్, షేక్ ఏజాజ్, పప్పు, మక్బూల్,తహర్ అలీ, అసిఫ్,మక్సుద్,ఇంతియాజ్ ఖాన్,సత్తార్,యాహియా ఖాన్, సోఫి, ఖాజా,కరోనా ఖాదర్, విక్కీ,సలాం, గౌస్, ఖుద్దుస్,సోహైల్,నాసర్ ఖాన్,బిలాల్,ఖలేద్, పర్వేజ్, చోటు, మొహ్సిన్, అబూబాకర్,షాబీర్,రియాజ్,ఉమర్ ఖాన్, ఖాదర్ ఖాన్, అవేస్ ఖాన్, ముస్లిం యువకులు, ముస్లిం జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీలు తొలగించినంతా మాత్రాన నిరంజన్ రెడ్డి పై ఉన్న అభిమానాన్ని ఎవ్వరు చెరపలేరు

## -మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్

వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 05 (నిజం చెపుతాం)ఫ్లెక్సీలు తొలిగించినంత మాత్రాన ప్రజల గుండెల్లో నిరంజన్ రెడ్డి పట్ల ఉన్న అభిమానాని,చేసిన అభివృద్ధిని మర్పించలేరు.నిరంజన్ రెడ్డి మీద కోపంతో దసరా దీపావళి కోసం ఏర్పాటు చేసిన నూతన వాణిజ్య వర్గాల ఫ్లెక్సీలు కూడా తొలగించడం అన్యాయం.కాంగ్రెస్ పార్టీ కక్ష్యపూర్తి చర్యలతో రాజకీయ వైషమ్యాలను సృష్టిస్తుంది.నిరంజన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను 24గంటలు గడవకముందే తొలగించడం వికృత చర్య అని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు.. గౌరవ నిరంజన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి మరచి ఇచ్చిన వాగ్దానాలు మరచి పొద్దున లేస్తే నిరంజన్ రెడ్డి నీ తిట్టడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు గౌరవ నిరంజన్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో అభివృద్ధి తప్ప కక్ష్యపురిత చర్యలకు పాల్పడలేదని అన్నారు.బి.ఆర్.ఎస్ పార్టీ బి. ఫాం మీద గెలిచి కనీస మర్యాద లేకుండా నిరంజన్ రెడ్డి ఫ్లెక్సీలు తొలగించడం నీతిమాలిన చర్య అని దుయ్యబట్టారు.గతములో ఫ్లెక్సీలు ఎవరు ఏర్పాటు చేసిన మినిమం వారం రోజులు వాళ్లకు సమయం ఇచ్చామని అన్నారు.కనీస సమాచారం ఇవ్వకుండా ఫ్లెక్సీలు తొలగించడం కాంగ్రెస్ పార్టీ పరాకాష్టకు నిదర్శనం అని అన్నారు.డబ్బుల సంచులతో,కన్నతల్లి లాంటి పార్టీని మోసం చేసి అదికారధాహముతో పదవులు పొందిన వారికి ప్రజల మనసులో చోటు వుండదని ఇకనైనా కక్ష్య పూర్తి చర్యలు మానుకోవాలని హితవు పలికారు.పట్టణ అధ్యక్షులు పి రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌరవ నిరంజన్ రెడ్డి జన్మదినం అభిమానులు,శ్రేయోభిలాషులు ఘనంగా నిర్వహించి 125యూనిట్ల రక్తం సేకరించారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.వనపర్తిలో రాజకీయ పార్టీలు హుందాగా వ్యవహరించేవని కానీ నేటి పాలకులు కక్ష్యపూర్తిగా 24 గంటల్లో నిరంజన్ రెడ్డి అభిమానులు కట్టిన ఫ్లెక్సీలు తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు.గతములో మేము కూడా ఛైర్మెన్ పదవి చేశామని ఈవిధంగా చేయడం దురదృష్టకరం అని అన్నారు.వాకిటి.శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వైషమ్యాలను సృష్టిస్తుంది అని మేము ఏనాడు ఇటువంటి చర్యలకు పాల్పడలేదని అన్నారు.వివేకానంద విగ్రహం దగ్గర మేము ఏర్పాటు చేసుకున్న హోర్డింగ్ నందు ఎం.ఎల్.ఏ ఫ్లెక్సీ కట్టినా మేము హుందాగా వున్నామని అన్నారు.ఫ్లెక్సీలు తొలగించడం అనాగరిక చర్య అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం,పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి, ఉంగ్లమ్.తిరుమల్,స్టార్.రహీమ్,కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్,సూర్యవశం.గిరి, జోహెబ్ హుస్సేన్,చిట్యాల.రాము, సునీల్ వాల్మీకి,వజ్రాల.రమేష్,తోట.శ్రీను పాల్గొన్నారు.నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్



# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి

## - నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5 (నిజం చెపు తాం):- పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కాల్వశ్రీరాంపూర్ మండలంలో రెడ్డి ఫంక్షన్ హాల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 52 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ?52,06,032 రూపాయల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ..ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. దసరా పండుగ తర్వాత ఇంటి స్థలం ఉన్న ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. వానాకాలం పంటకు ప్రభుత్వం సన్న వడ్లకు ?500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. ఇంకో 15 రోజుల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైతాయని కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి కటింగ్ లేకుండా చూడవలసిన బాధ్యత స్థానిక నాయకుల పై వుందన్నారు..ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారానికి బాసటగా నిలుస్తా...

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5 (నిజం చెపు దాం):- పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఓదెల మండలం, పొత్కపల్లి గ్రామంలో శనివారం రోజున కోటి రూపాయలకు పైగా నిధులతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనం మరియు గోదాంను కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరి రవీందర్ రావు గారితో మరియు సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి తో మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం పోత్కపల్లి వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే విజయరమణ రావు గారిని ఘనంగా సత్కరించారు...ఈ సందర్భంగా మాట్లాడుతూ..తాను రైతులకు ఇచ్చిన మాట ప్రకారంగా ధాన్యం కొనుగోలు విషయంలో ఇలాంటి తరుగు లేకుండా రైతులకు న్యాయం జరిగేలా చేశానని ఇకముందు కూడా ఆవిధంగా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన రుణమాఫీ ఒక చరిత్రగా మిగిలిపోతుందని రుణమాఫీ కానీ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారంగా పెద్దపల్లి నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవడం జరిగిందని ఇకముందు కూడా ఇసుక రవాణా కాకుండా తాను ముందు ఉంటానని పేర్కొన్నారు. మండలంలోని ఓదెల, కొలనూరు, కనగర్తి, గుంపుల గ్రామాలలో గోదాముల నిర్మాణానికి తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అట్టి నిర్మాణాలకు ఆయా గ్రామాల్లో వెంటనే ప్రభుత్వ భూమిని గుర్తించి సూచించాలని ఎమ్మెల్యే తహసీల్దార్కు ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల , స్థానిక సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్యతో పాటు సింగల్ విండో సెక్రెటరీ అంజిరెడ్డి, తహసీల్దార్ యాకన్న ఎంపీడీవో తిరుపతి, మరియు ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సుల్తానాబాద్ మాజీ సింగల్ విండో పాలకవర్గంతో పాటు పలువురు పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఆదాయ సృష్టిపై ప్రత్యేక దృష్టి సారించాలి....

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**
**- మహిళా సంఘాలు రుణాలను సకాలంలో చెల్లించాలి.**
**- మౌలిక వసతుల ప్రతిపాదనలు సమర్పించాలి.**
**- జిల్లా మహిళా సమాఖ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5 (నిజం చెపుతాం ):- జిల్లాలోని మహిళా సంఘాలు ఆదాయం సృష్టించే కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం పెద్దపెల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో జిల్లా మహిళా సమైక్య నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. మహిళా సంఘాలకు అందిస్తున్న స్వసక్తి రుణాలు రుణాల రికవరీ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు మహిళా సంఘాలకు ఉన్న సమస్యలు మొదలగు అంశాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. జిల్లాలోని మహిళా సంఘాలు వారికి అందించిన స్వశక్తి బ్యాంకు లీంకేజీ రుణాలు, స్త్రీ నిధి రుణాలు సకాలంలో చెల్లింపులు రికవరీ చేయాలని ఎన్ పి ఏ తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాలు తమకు అందుతున్న బ్యాంకు లింకేజీ రుణాలను వినియోగించుకుంటూ ఆదాయం సృష్టించే కార్యక్రమాలు అమలుపై శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు పెట్రోల్ బంకు కళ్యాణ మండపం నిర్వహణ మొదలగు వివిధ ఆదాయం సృష్టించే కార్యక్రమాలను మహిళా సంఘాలు చేపట్టడంపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాలకు అందించే బ్యాంకు రుణాలను వినియోగించుకుంటూ వాణిజ్య వ్యాపార రంగాల్లో మహిళలు వృద్ధి సాధించాలని ప్రభుత్వం సంకల్పించి ఆ దిశగా చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం అందించే అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా స్థిరపడాలని కలెక్టర్ కోరారు. జిల్లా మహిళా సమాఖ్య సంఘానికి ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. మహిళా సమైక్య కార్యాలయానికి అవసరమైన ఫర్నిచర్ టాయిలెట్స్ మరమ్మత్తులు నూతన టాయిలెట్ నిర్మాణం మొదలగు ప్రతిపాదనలు అందించాలని వాటిని వెంటనే మంజూరు చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతీ, కార్యదర్శి కోమల తదితరులు పాల్గొన్నారు.






# అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5( నిజం చెబుతాం) ఉప్పల్ భగయత్ హెచ్ఎండి లేఔట్ నందు స్వయంబుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవంలో భాగంగా శుక్రవారం భక్తులకు అమ్మవారు అన్నపూర్ణదేవి అవతారంలో దర్శనమిచ్చారు, పూజల అనంతరము మహిళా భక్తుల చేత కుంకుమార్చన జరిగింది, అనంతరం అన్నదాత కొంగరి శంకర్ రెడ్డి, మల్లేపల్లి శ్రీధర్ రెడ్డి కలిసి ఏర్పాటు చేస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో అశేష భక్తజనం పాల్గొని ఆలయ అర్చకులు చిర్వ సుమన్ శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచమీది శివయ్య ముదిరాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు, కమ్మ లక్ష్మణ్, షామీర్పేట వినోద్ రెడ్డి, పొట్లూరి ఉపేందర్, రమాకాంత్ రెడ్డి, బొమ్మల సుధాకర్, రాకేష్ రెడ్డి, పూజల ప్రభాకర్ చింతల నరసింహారెడ్డి, రెడ్డి గారి సంజీవరెడ్డి, బెల్లంకొండ మల్లేష్, రెడ్డి గారి నరసింహారెడ్డి, ఏలూరు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# సఖి జాతీయ మహిళా మండలి రెండు నిరుపేద కుటుంబాలకు సహాయం

**- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**

భద్రాచలం అక్టోబర్ 5 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖమ్మం సెంట్రల్ ఆఫీసులో ఖమ్మం జిల్లాకు చెందిన నిరుపేద కుటుంబాలు పరిణి వెంకటమ్మ, షేక్ రజియా కుటుంబాలకు 25 కేజీల చొప్పున రెండు బియ్యం దిక్కిలు 25కేజీలు, 25కేజీలు చొప్పున 50 కేజీలు సహాయం చేయడం జరిగినది.సఖి నిరుపేద కుటుంబాలకు సహాయం చేస్తుంది. సఖి వృద్ధులను ఆదుకుంటుంది. సఖి అనాధ బాలబాలికలను ఆదుకుంటుందిసఖి జాతీయ మహిళా మండలి ఎక్కడ ఆపద ఉంటే అక్కడ ఉంటుంది. సఖీ జాతీయ మహిళా మండలి సేవా దృక్పథంతో ఏర్పడినది. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలను ఆదుకుంటూ జాతీయస్థాయిలో,జాతీయస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రముఖుల ప్రశంసలు అందుకుంటుందిసఖి సేవాపరంగా భవిష్యత్తులో శాకోప శాఖలుగా, మహా వృక్షములా మహాసముద్రం లాఖండంతరాలు దాటి అంతర్జాతీయ ఖ్యాతిని అర్జించాలని, ప్రతి మహిళా సోదరీమణి కుటుంబం ఉజ్వల భవిష్యత్తును అందుకునే దాకా,ప్రతి సోదరీమణి ఆర్థికంగా ముందుకు పోయే దాకా సఖి అందరి సంక్షేమం కోసం, శ్రేయస్సు కోసం ముందుకు పోతుందని పౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు ఈ కార్యక్రమంలో నేషనల్ ట్రెజరర్ రాయల సంధ్య, నేషనల్ కన్వీనర్ దండమూడి గిరిజ, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిక గౌరీ, నేషనల్ కోకన్వీనర్ షేక్ సోనీ, నేషనల్ కో- కన్వీనర్ పత్రి అనసూయ,నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రణబోతు ఉమా,నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దుగ్గిరాల కోటేశ్వరి, నేషనల్ జాయింట్ సెక్రెటరీలు మహేశ్వర పుమాధవి, ఊటుకూరు సింధు, నేషనల్ కార్యదర్శి సిహెచ్ నాగమణి, నేషనల్ కమిటీ మెంబర్స్ గంగుల శ్రీదేవి, కేశవపట్నం రాజ్యలక్ష్మి, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బల్లం స్వరూప, డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల శాంతి, షేక్ సఫీయ, సరోజ, అనసూయ, సుదిష్ణ తదితరులు పాల్గొన్నారు.




# జూనియర్ కళాశాలలో.. బతకమ్మ సంబరాలు




చర్ల అక్టోబర్ 5 (నిజం న్యూస్) జూనియర్ కళాశాలలో దసరా సెలవులను పురస్కరించుకొని వర్కింగ్ డే సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ పర్యవేక్ష ణలో మహిళా అద్యాపకులు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. రకరకాల పూలతో శోభాయ మానంగా అలంకరించి సరస్వతి విగ్రహం వద్ద మొదట పూజ చేసి అనంతరం గౌరమ్మ పూజ చేసి బతకమ్మ చుట్టూ ప్రదక్షణలు చేస్తూ బతకమ్మ పాటలతో కోలాహలంగా బతుకమ్మను ఆడడం జరిగింది ఈ ఉత్సవంలో కళాశాల అధ్యాపకులు. బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పేదల ఆర్థిక అభివృద్ధి నా లక్ష్యం

**- ముధోలే ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**

నిర్మల్ బ్యూరో అక్టోబర్ 5 ( నిజం చెబుతాం ప్రతినిధి ) పేదల ఆర్థిక అభివృద్ధి తమ ముందున్న లక్ష్యమని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు శనివారం రోజున ఆయన నివాసంలోని ఎస్ఎస్ ఫ్యాక్టరీలో లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలకు 1,43,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు మంజూరు చేయడంలో ముందు ఉంటానని ఆయన అన్నారు రైతు సంక్షేమానికి తన వంతు ప్రోత్సహం ఎప్పుడు ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్య,వైద్యం పట్ల కనీస సౌకర్యాలను తమ సొంత నిధులతో పనులు చేపడుతున్నామని ఆయన అన్నారు ప్రతి పేద కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ఇప్పిస్తానని సోయపంటలు చేతికందిన సమయంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు ఆయన అన్నారు వరి ధాన్యాన్ని కూడా సకాలంలో కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి కొనుగోలు ప్రారంభమయ్యే విధంగా చర్యలు చేపడతానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా నిర్మల్ జిల్లా అధ్యక్షులు దడిగే భోజన్న మాజీ సర్పంచ్ సత్యం నాయకులు అల్లోళ్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# భట్టి విక్రమార్క ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు



బోనకల్, అక్టోబర్ 5. నిజం చెబుతాం: విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని మర్యాదపూర్వకంగా కలిసి, బోనకల్ మండలంలో ఉన్నటువంటి సమస్యలను వివరిస్తున్న పి.సీ.సీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మాజీ జడ్పిటిసి సభ్యులు మోదుగు సుధీర్ బాబు .మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, చోపకట్లపాలెం మాజీ సర్పంచ్ సుబ్బారావు , మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు

# మనం ఫౌండేషన్ అధినేత చక్రవర్తి గారిని మర్యాదపూర్వ కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్




సత్తుపల్లి అక్టోబర్ ...5.(నిజం చెప్తాం) ఈరోజు హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ దగ్గరలో ఉన్న మనం ఫౌండేషన్ లో ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తేలూరి చిన్న ఏసు అదే విధంగా హ్యూమన్ రైట్స్ లో పనిచేస్తున్నటువంటి విధి విధానాలను పరిశీలన చేసినటువంటి మన ఫౌండేషన్ అధినేత చక్రవర్తి గారు మరియు సినిమా యాక్టర్ వరుణ్ తేజ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాడు దాసు తెలంగాణ స్టేట్ అధ్యక్షురాలు శ్రీమతి ఎనుముల రుక్మిణి ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదురు కృష్ణవేణి విజయవాడ వర్కింగ్ ప్రెసిడెంట్ ఝాన్సీ శారద జగ్గారెడ్డి అర్చన వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి ఈ యొక్క ప్రోగ్రాం లో పాల్గొని తెలంగాణ స్టేట్ లో అవేర్నెస్ మీటింగులు మానవ హక్కులపై అవగాహన చేస్తున్నటువంటి హ్యూమన్ రైట్స్ టీం కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో రాష్ట్రాలలో జిల్లాలలో మండలాలలో అవేర్నెస్ మీటింగ్ పెట్టు జనాలలో ఒక చైతన్యవంతం తీసుకురావాలనే ఒక ఆలోచనతో ఉన్నటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీంకు హైదరాబాదులో సన్మానం చేయడం జరిగినది

# దసరా పండుగ వేళ ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తగా ఉండండి

**- జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్**



అక్టోబర్ 5(నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధిపైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం అన్ని గ్రామాల ప్రజలకు జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్ మాట్లాడుతూ దసరా పండగ సమయంలో ఇంట్లో దొంగతనాలు జరగకుండా కాపాడుకోవడంపై పోలీసులు జాగ్రత్తలు సూచించారు దసరా సెలవుల సమయంలో ఊరికి వెళ్లే వారు ఈ సూచనలను పాటించాలంటూ ఎస్ఐ రాణా ప్రతాప్ హెచ్చరికలు జారీ చేశారు.. విలువైన ఆభరణాలు, డబ్బులను బ్యాంక్ లాకర్లలో భద్రపరచండి లేదా రహస్య ప్రదేశాల్లో దాచుకోండిసెక్యూరిటీ అలారం లేదా మోషన్ సెన్సర్లను ఏర్పాటు చేయడం మంచిదిసెంట్రల్ లాక్ సిస్టమ్ ఉన్న తాళాలు ఉపయోగించండి ఊరికి వెళ్లేముందు పోలీసు స్టేషన్లో సమాచారం ఇవ్వండిఅనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా100 నెంబర్కు సమాచారం ఇవ్వండి వా హనాలను ఇంటి ఆవరణంలోనే భద్రంగా పార్కు చేయండి నమ్మకమైన వాచ్ మెన్లను మాత్రమే నియమించుకోండి సీసీ కెమెరాలను ఆన్లైన్లో ఎప్పటికప్పుడు పరిశీలించండి ఇంటి ముందు చెత్త,పేపర్లు జమ కాకుండా చూసుకోండిఇంటిలో కర్టెన్స్,లైట్లు ఉపయోగించండి,పక్కవారికి గమనించమని చెప్పండి మీ ఇంటికి సీసీ కెమెరాలు అమర్చుకొని డీవీఆర్ను రహస్య ప్రదేశంలో ఉంచండిసామాన్య ప్రదేశాల్లో తాళాలు ఉంచకుండా రహస్య ప్రదేశాల్లో ఉంచండి బంగారం ధరించి బయటకు వెళ్తున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోండిబయటకు వెళ్ళే విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకోవద్దు అనుమానం ఉంటే100 నెంబర్కు లేదా 8712682041నెంబర్కు కాల్ చేయండి.

# కొత్త కాలనీ అభివృద్ధిపై దృష్టి సారించిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు



భద్రాచలం అక్టోబర్ 5 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డితో కలిసికొత్త కాలనీ ఏరియాను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, కొత్త కాలనీ వాస్తవ్యురాలురాజ్యం అభ్యర్థన మేరకు సిసి రోడ్లు డ్రైన్లు సమస్యను సంబంధింత అధికారులతో మాట్లాడి వెంటనే మంజూరు చేశారు రెండు మూడు రోజుల్లో ఆ పనుల శంకుస్థాపనకు మరల వస్తానని ఆయన తెలిపారు.కొత్త కాలనీ నందు ఉన్న ముత్యాలమ్మ తల్లి వారి ఆలయ గోపుర నిర్మాణానికి శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు విరాళాన్ని ఆలయ కమిటీ వారికి అందజేశారు.

# మహిళా కాపునాడు అధ్యక్షురాలుగా విష్ణు మొలకల వరలక్ష్మి

భద్రాచలం అక్టోబర్ 5( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అరుకు పార్లమెంట్ మహిళా కాపునాడు అధ్యక్షురాలుగా విష్ణు మొలకలవరలక్ష్మినియమితులయ్యారు.ఈ మేరకు మహిళా కాపునాడు రాష్ట్ర అధ్యక్షురాలు సుహాసిని కృష్ణ నియామకపు ఉత్తర్వులు అందజేశారు. విష్ణు మొలకల వరలక్ష్మి డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గా ఉన్న విషయం విధితమే.భద్రాచలం రోటరీ క్లబ్ సభ్యురాలుగా ఆమె సామాజిక సేవలో పాల్గొంటున్నారు. వీరి నాన్నగారు డాక్టర్ పాలరాజు వేమూరు శాసనసభ్యులుగా, భద్రాచలం సంఘ సేవకులుగా అందరికీ సుపరిచితులే. విష్ణు మొలకల వరలక్ష్మి కాపునాడు అరకు పార్లమెంట్ అధ్యక్షురాలుగా నియమితులు కావటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు.






# మహాసభలను జయప్రదం చేయాలి

## - ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి.సీత లక్ష్మి



భద్రాచలం అక్టోబర్ 5 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 5నెల 21 ,22 ,23 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణం రాజుపేట కాలనీలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆమే మాట్లాడారు. ఐద్వా రాష్ట్ర మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్నాయని ,ఈ మహాసభల కు అన్ని మండలాల్లో, అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని, ప్రతి ఇంటికి డోర్ టు డోర్ కరపత్రాలు పంచాలని అలానే 21న జరిగే మహిళా బహిరంగ సభకు పెద్ద ఎత్తున మహిళలు బయలుదేరాలని వారు పిలుపు ఇవ్వటం జరిగింది. మహాసభల్లో మహిళలపై జరిగే దాడులను ,హత్యాచారాలు అరికట్టే దానిలో నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు.మహిళలందరూ పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ ను జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాదేళ్ల లీలావతి, జిల్లా కమిటీ సభ్యులు జీవన జ్యోతి, మచ్చ రమ, గౌతమి ఏ జే, ఎం సుబ్బ లక్ష్మి ,ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు ఎస్ కే చోటమ్మ, కనక, డి. నాగ లక్ష్మి,పి.లక్ష్మి కాంతం,పి. ఇంద్రజ,పి దేవి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించండి రుణమాఫీని వినియోగించుకోండి

## - అంతర్జాతీయ గాంధీథం అధ్యక్షులు డా.బుసిరెడ్డి శంకర్ రెడ్డి



భద్రాచలం అక్టోబర్ 5 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీని ఇప్పటివరకు రుణమాఫీ పరిధిలోకి రాని రైతులు ఈనెల 7వ తారీఖు లోగా రైతులందరూ వినియోగం వినియోగించుకోవాల్సిందిగా అంతర్జాతీయ గాంధీపథం అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి కోరారు ఇప్పటివరకు రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ శాఖ అధికారుల వద్ద ఆధార్ కార్డు, సంబంధిత బ్యాంకు అకౌంట్ నెంబరు తదితర వివరాలను సమర్పించి ఫోటో దిగి రుణమాఫీకి అర్హులు కావాల్సిందిగా డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు లక్షల రుణమాఫీ చరిత్ర ఆత్మకమని ఈ సదవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకుని, రుణమాఫీకి అర్హులు కావాల్సిందిగా అంతర్జాతీయ గాంధీథం అధ్యక్షులు డా.బుసిరెడ్డి శంకర్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి కార్యక్రమం



భద్రాచలం అక్టోబర్ 5 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శనివారం మాజీ కేంద్ర మంత్రి వర్యులు దళిత బిడ్డ అమరజీవి గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి సందర్భంగా భద్రాచలం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్విట్స్ పంచడం జరిగింది అనంతరం భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో బాలింతలకు రొట్టెలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పౌల్ రాజు మాట్లాడుతూ వెంకటస్వామి సేవలు మరువలేనివని ఆయన నిరుపేదల పక్షాన నిలిచిన మహానుభావుడు దళిత జాతి గౌరవాన్ని పెంచిన గొప్ప నాయకులు అని అన్నారు, ఆయన స్పూర్తితో నేటి యువత ముందుకు నడవాలని రాజకీయ పరంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డేగల వంశీ, డేగల శివ, ఎ వి రావు, జె పి, అంకం కొండ, ప్రసాద్, పతకముడి లక్ష్మణ్ రావు, పలువురు కాకా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీకి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఐటీసీ సంస్థ



భద్రాచలం అక్టోబర్ 5 (నిజం చెపుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఇటీవల యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని ఇండియాకు బంగారు పతకం తీసుకురావడం జరిగింది. కాగా అక్టోబర్ 4 నుంచి 13 వరకు సౌత్ ఆఫ్రికాలో ని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు మోడెం వంశీ ఎంపిక అవడం జరిగింది. ఈ పోటీలకు రానుపోను ఖర్చులకు కాను1,60,000 రూపాయలను పవర్ లిఫ్టింగ్ ఇండియాకు చెల్లించవలసి ఉంది.రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి చొరవతో పట్నం అనుష రెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.కాగా రోజు ఐటీసీ సంస్థ తరఫున ఐటిసి హెడ్ చంగల్ రావు 50వేల రూపాయలను జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారు ఐటీసీ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ హెడ్ చంగల్ రావు టి ఎన్ టి యు సి యూనియన్ ప్రెసిడెంట్, కనక మేడల హరిప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, ( జీవన్ హాస్పిటల్), కోశాధికారి మహంతి వెంకట కృష్ణాజి ( నేషనల్ పవర్ లిఫ్టర్) తదితరులు పాల్గొన్నారు.

# హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ/బస్తీ అభివృద్ధే లక్ష్యంగా పక్క ప్రణాళికతో ముందుకు సాగుతం శ్రీమతి.శ్రీ.వి.పూజిత జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 ( నిజం చెపుతాం ) : - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని,శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోనే హాఫీజ్ పెట్ డివిజన్ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చూపుతామని,డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్,ఈరోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్ పెట్ గ్రామం వార్డ్ కార్యాలయం నుండి కైదమ్మ కుంటా చెరువు వరకు రు.46.50లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులు,ప్రజలతో కలిసి నూతనంగా పరిశలించారు,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,ముజీబ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# ఎన్ టి ఆర్ భవన్ నందు ప్రకాష్ రెడ్డి అద్వర్యం లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు



జూబ్లీహిల్స్ అక్టోబర్ 05 నిజం ప్రతినిధి గడ్డి పద్మావతి అద్వర్యంలో బతుకమ్మ కార్యక్రమ సన్నాహక సమావేశం పార్టీ కార్యాలయం ఎన్ టి ఆర్ భవన్ నందు రాష్ట్ర పార్టీ నాయకురాలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో అత్యంత వైభవంగా జరిగే బతుకమ్మ వేడుకలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ వేడుకలు తెలంగాణ అత్యంత వైభవంగా జరుపుతున్నామని అలాగే ఈ సంవత్సరం కూడా జరుగు వేడుకలకు సర్వం సిద్ధం చేశామని అన్నారు ఇట్టి సమావేశంలో శ్రీమతి తిరునగరి జ్యోత్స్న కుర్రా దన లక్ష్మి ప్రమీల ఎస్. ఝాన్సీ సుభాషిని అశాబిందు సునిత సరస్వతి మాదవి యామిని లక్ష్మి అజ్మీరా రాజు నాయక్ శేక్అరిఫ్ తెలుగుదేశం ప్రకాష్ రెడ్డి గోపాల్ రెడ్డి పోలంపల్లి అశోక్ వెజండ్ల కిశోర్ బాబు శ్రీశైలపు మహానంది తామోదన్ రావు రాఘవులు తదితరులు పాల్గొన్నారు సమావేశంలో పాల్గోన్న అందరితో చర్చించి వారీ అభిప్రాయాల మేరకు తేది 08.10.2024 మంగళవారం రోజున సాయంత్రం 5 గంటలకు బతుకమ్మ వేడుకలు రాష్ట్ర పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో నిర్వహించుటకు నిర్ణయించడమైనది తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులందరూ పాల్గోని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మనవి

# బి.ఆర్ఎస్ రవి యాదవ్ ను కలసిన ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు సాయి నందన్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి లోని పాపి రెడ్డి కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సాయి నందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు శనివారం రోజున గ్రేటర్ హైదరాబాద్ బీ ఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ను ఆయన కార్యాలయం లో కలసి సంఘంలో ఉన్న సమస్యల గురించి పాపి రెడ్డి కాలనీ సమస్యల గురించి చర్చించడం జరిగింది. మురికి కాలువలు వీధిలైట్లు డ్రైనేజీలు ఎవరు పట్టించు కోవడం లేదని ఎన్నిసార్లు మున్సిపల్ దృష్టికి తీసుకెళ్లిన ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్టు ప్రభుత్వం అధికారుల పని ఉందని చెప్పుకొచ్చారు సత్వరం చర్య తీసుకోవాలని సంఘ%శీ% వారు తెలిపారు. ముదిరాజ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ బి ఆర్. ఎస్ పార్టీ కి రవి యాదవ్ కి సంఘ%శీ% తరపున ఎప్పుడు సపోర్ట్ చేస్తూ ముందుకు సాగుతూ రవియాదవ్ నాయకత్వాన్ని బలోపేతం చేస్తామని సంఘ%శీ% అధ్యక్షుడు సాయి నందన్ ముదిరాజ్ చెప్పుకొచ్చారు. రవి యాదవ్ మాట్లాడుతూ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎటువంటి సమస్యలు ఉన్నా మీకు ఎల్లపుడు తోడుగా నీడగా మీకు మా బీ ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని మారబోయిన రవి యాదవ్ అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సాయి నందన్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, మందల కృష్ణ ముదిరాజ్, గణేష్, అశోక్, శివాజీ, ఉమేష్, దిలీప్, టిల్లు, గోవర్ధన్,వెంకటేష్, చెన్ని, బాలు, రాజు, వినోద్, కార్తీక్, బాలరాజ్ ముదిరాజ్, బబ్లు, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 ( నిజం చెపుతాం ) : - దేవి నవరాత్రి వేడుకల్లో భాగంగా మూడవ రోజు అన్నపూర్ణ మాత అవతారంలో, విశేష అలంకరణలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి అమ్మవారిని శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ బ్లాక్ సి, తారానగర్ మరియు పలు అమ్మవారి మండపాలను సందర్శించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..3వ రోజు అమ్మవారు ప్రాణకోటి ఆకలి తీర్చే అన్నపూర్ణ మాతగా దర్శనమిస్తారని తెలిపారు. ఆ తల్లి ఆసిస్సులు ప్రజలందరిపై ఉండాలని, సుఖసంతోషాలతో వెదజిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, గోపాల్ యాదవ్, తారానగర్ దుర్గా మాత ఉత్సవ కమిటీ రాంచందర్, భరత్, సాయి, శాంతి భూషణ్, నగేష్ రెడ్డి, రంగనాథ్, అజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు. శ్రీరామ్ నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్ గౌడ్, జనరల్ సెక్రటరీ రాజేందర్ గుప్త, గౌరవ సలహాదారులు నర్సింహా చార్యులు, టెంపుల్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి, రంజిత్ సాగర్, బాలగౌడ్, రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయం...

## - చైర్ పర్సన్ బరిగల హేమలత రాజు గౌడ్.



మహేశ్వరం, అక్టోబర్ 5 నిజం, న్యూస్ ప్రతినిధి:తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని చైర్ పర్సన్ బరిగల హేమలత రాజు గౌడ్ అన్నారు. శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డులో సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించడం జరుగుతుందని అని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్ గౌడ్, జాపాల భావన సుధాకర్, రాజమౌళి రాజు ముదిరాజ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి ప్రత్యేక పూజలో సతీసమేతంగా పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

జూబ్లీహిల్స్ అక్టోబర్ 05 నిజం ప్రతినిధి: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 3వరోజు అనపూర్ణ దేవి అలంకరణ లో అమ్మ వారు భక్తులకి ప్రత్యేక దర్శనం ఇచ్చారు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ దసరా దేవి నవరాత్రుల 3వరోజులో భాగంగా కుటుంబ సమేతంగా వేద పండితులతో శ్రీచక్ర అర్చన పర్వాక మాల మహామంత్ర చండి హావనం జరిపించి గోపూజ లో పాల్గొనడం జరిగింది దుర్గా దేవీ ఆశీస్సులతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని కోరుకున్నామని ఎమ్మెల్యే గారు తెలిపారు

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



నిజం న్యూస్ నందిగామ నందిగామ మండలం పరిధిలోనీ గాంధీ సెంటర్లో శివాజీ యూత్ ఆధ్వర్యంలో దుర్గమాత నవరాత్రి వేడుకల్లో భాగంగా మూడవ రోజు శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు.. అనంతరం షాద్ నగర్ పట్టణానికి చెందిన రవికుమార్ పంతులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల్ల రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు జాకీర్, ధార యాదయ్య, రవి కుమార్ గౌడ్, బోద్ర రమేష్, శివాజీ యూత్ తదితరులు పాల్గొన్నార

# కేటీఆర్ కు స్వాగతం పలికిన తుక్కుగూడ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షుడు సామెల్ రాజు



మహేశ్వరం, అక్టోబర్ 5 నిజం, న్యూస్ ప్రతినిధి: తుక్కుగూడ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షుడు సామేల్ రాజు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సామేల్ రాజు మాట్లాడుతూ .. టిఆర్ఎస్ పార్టీలోనే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతోనే నియోజకవర్గ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ పార్టీతోనే సంక్షేమ రాజ్యం సాధ్యమని ఆయన తెలిపారు.

# వీర మరణం చెందిన ఆర్టీసీ కార్మికులకు నివాళులు అర్పించిన ఆర్ టీ సి సిబ్బంది



గండిపేట్, అక్టోబర్ ఐదు (నిజం చెపుతాం): వీరమరణం చెందిన ఆర్టీసీ కార్మికులకు మెహిదీపట్నం డిపో ఆర్టీసి సిబ్బంది నివాళులు అర్పించారు. శనివారం తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీఎంజేయూసి) వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి హనుమంతు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆర్టీసి ఉద్యోగులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, పేస్కేల్ చేయాలని,రావలసిన బకాయిలు ఇవ్వాలని,పొదుపు చేసుకున్న డబ్బులు చెల్లించాలని, రిటైర్మెంట్ అయిన వారికి అన్ని బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని కోరారు. 2019 అక్టోబర్ 5వ తేదీ నుంచి 55 రోజులు సమ్మె చేసిన సమయంలో సుమారు 38 మంది ఆర్టీసీ కార్మికులు అమరులైనట్లు గుర్తు చేశారు. సెక్రటరీ బుల్లెట్ పాండు మాట్లాడుతూ డిపోలో అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని కష్టపడి పనిచేసిన గుర్తించడం లేదని తెలిపారు. మెహిదీపట్నం డిపోలో పనిచేస్తున్న సిఐ నమ్రత వేధింపులు ఎక్కువయ్యాయని, ఒక్కరోజు కూడా లీవ్ ఇవ్వకుండా, బస్సు ఫెయిల్ అయిన గంటల తరబడి ట్రాఫిక్ జామైనా పూర్తి చేయిస్తూ వేధింపులకు గురి చేయడం తో పాటు ఎంత పని చేసినా గుర్తించకపోవడం సరైన విధానం కాదన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ రీజినల్ సెక్రటరీ బుల్లెట్ పాండు, డిపో నాయకులు ఉమర్, జీఎన్ రావు,హనుమంతు రావు శ్రీనివాస్,తోతారామ్, నజీర్, సురేష్, శ్రీనివాస్, ప్రవీణ్, వినోద్ సింగ్, శ్రీకాంత్, మల్లేష్, అనిల్, నవీన్,రమేష్, బాబురావు, విజయ్, హనుమంతు, డీఎన్ రావ్, నారాయణ, లక్ష్మన్, నర్సింలు, జంగయ్య, హనుమంతు, వీరయ్య డిపో నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దసరా నవరాత్రులు



శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 ( నిజం చెపుతాం ) : - దసరా పండుగ దేవి నవరాత్రుల సందర్భంగా ఈరోజు శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని చందానగర్, పాపిరెడ్డి కాలనీలో మూడవరోజు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శించుకోవడం జరిగింది. స్థానిక బిజెపి సీనియర్ నాయకులు, సహోదరులు మరియు ఆలయ కమిటీ సభ్యులు అందరితో కలిసి తీర్థప్రసాద్ తీసుకొని అమ్మవారి కృపకు పాత్రులై అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. శ్రీ దుర్గా దేవి అమ్మవారి ఆశీస్సులు ప్రతీ ఒక్కరిపై ఉండాలని కోరుకుంటూ జై మాతాకీ. ఈ కార్యక్రమంలో కర్చర్ల ఎల్లేష్ శేరిలింగంపల్లి 106 డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ పాలుగోన్నారు.

# భగీరథ నీరే సురక్షితమైనది



## - వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి

వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 5 (నిజం చెపుతాం)మంచినీటి సహాయకులు ప్రజలకు అవగాహన కల్పించాలి. శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే తాగునీరు ఎంతో ఆరోగ్య దయకమని మిషన్ భగీరథ నీరు తాగడం వలన మనందరం ఆరోగ్యంగా ఉంటామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుశనివారం వనపర్తి మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ మంచినీటి సహాయకుల నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమంలో చేతిపంపులనిర్వహణబోరు మోటర్లమరమ్మత్తులు, జాగ్రత్తలు,పైపులైన్ల పరిశుభ్రత అంశాలపై సహాయకులకు మిషన్ భగీరథ అధికారులు నాలుగు రోజుల పాటు శిక్షణ ఇవ్వడం. జరిగిందని, ఇందులో మినరల్ వాటర్ బాటిల్, మన ఇంటిలోని,తాగునీరు, మిషన్ భగీరథ నీరు, బోరుబావినీరుకు ఉన్న వ్యత్యాసాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు పరిశోధనాత్మకంగా వివరించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు

# చెక్ డ్యామ్ కట్టారు రైతులను మరిచారు




(నిజం చెప్పుతాం) అక్టోబర్ 5 పెద్దమందడి మండలం చిలుకటోని పల్లి గ్రామ శివారులో గల బుర్రవాగు చెక్ డ్యామ్ అంచున ఉన్న రైతుల పొలాలు నీట మునిగాయి. వివరాల్లోకి వెళితే 400 కెవి సబ్ స్టేషన్ నుంచి వరద నీరు వట్టికుంట రైతుల పొలాల నుంచి (మీదుగా) వచ్చి బుర్రవాగులో చేరేది ఇంతకు ముందు. కానీ ఇప్పుడు బుర్రవాగు మీద చెక్ డ్యామ్ కట్టడంతో వరద నీటికి దారి లేకుండా పోయింది. రైతులు ఈ విషయంపై చెక్ డ్యామ్ పనులు జరుగుతున్న సమయంలో కాంట్రాక్టు గారితో మాట్లాడగా అయితే కట్ట అంచునుంచి ఒక డ్రైన్ కాలువ తీసి చెక్ డ్యామ్ అలుగుక్రింది భాగంలో కలుపుతామని అన్నారు. తర్వాత అలాంటి నిర్మాణాలు ఏవి చేయలేదు. అతి త్వరలో డ్రైనేజీ కాల్వ పనులు పూర్తిచేస్తే వచ్చేసీజన్లో పంట సాగు చేసుకుని బ్రతుకుతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఈ యొక్క చెక్ డాం పైన చర్యలు తీసుకోవాలనిగ్రామ ప్రజలు రైతులు కోరుతున్నారు.

# మెగా రెడ్డి అభయ హస్తం ద్వారా ఆర్థిక సహాయం



వనపర్తి మండలం రిపోర్టర్ 05 (నిజం చెపుతాం) 6వ వార్డు మెట్టుపల్లి కి చెందిన తెలుగు ముదిరాజ్ కీ.శే రంగం మాసన్న కుటుంబానికి వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే మేఘ రెడ్డి అభయ హస్తం తెలుగు రంగం మాసన్న రైతు నిన్న రాత్రి హైదరాబాద్ ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని నందిమల్ల చంద్రమౌళి వనపర్తి జిల్లా వై కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ కన్వీనర్... వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పేదల పాలిట పెన్నిధి మెగా రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వారు మాసన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల చందర్ గారి ద్వారా ఆర్థిక సహాయం 5000 అయిదు వేల రూపాయలు పంపించడం జరిగింది. 5000 రూపాయలను నందిమల్ల చంద్రమౌళి మృతదేహానికి పూలమాల సమర్పించి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది అదేవిధంగా మృతుడి కుటుంబానికి భరోసా ఇస్తూ ఎమ్మెల్యే మెగా రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ మీకు ఎప్పుడు అండ గా ఉంటుంది అని భరోసా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రంగం అద్దాల బాలయ్య రంగం మన్యం జింకల ఏదన్న బాల పేరు రంగం చిన్నకృష్ణ కిరాణం రంగం రాములు నందిమల్ల నిఖిల్ చంద్ర తదితరులు పాల్గొనడం జరిగింది

# రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి...

## - ట్రీ బు ల్ ఆర్ అలైన్మెంట్ మార్చడానికి కోమటిరెడ్డి ప్రయత్నిస్తున్నారు.
## - మాజీ మంత్రి, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె .తారక రామారావు.



మహేశ్వరం, అక్టోబర్ 5 నిజం, న్యూస్ ప్రతినిధి:రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని మాజీ మంత్రి ,టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని కందుకూరు లో జరిగిన రైతు ధర్నాలో మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలన చేస్తున్నారని ఆయన విమర్శించారు. ట్రీ బుల్ ఆర్ అలైన్మెంట్ మార్చడానికి మంత్రి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. అట్టి ప్రయత్నాలను విరమించుకోవాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసి సుందరీకరణ పేరుతో కమిషన్లను కొట్టేయాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా మూసి నదిని సుందరీ కరణ చేస్తామనడం విడ్డూరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామంటేనే ప్రజలు ఓట్లు వేశారని ఉన్న ఇండ్లను కూలగొట్టడం సరికాదని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకే భయం పడలేదని, చిట్టి నాయుడుకి భయపడతామా అని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఇండ్లు కూలగొట్టాలంటే మా ఇళ్లను కూలగొట్టాలి కానీ, పేదల ఇండ్లకు జోలికి వెళ్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. నీకు చిత్తశుద్ధి ఉంటే కొడంగల్ లోని రెడ్డి కుంటలో ఉన్న నీ ఇల్లును కూల్చాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు దసరా పండగ మాదిరిగా లేకుండా చేస్తున్నారని ఆయన తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర అదనంగా వరికి 500 రూపాయలు ఇస్తామని చెప్పి రైతులను మోసం చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందని ఆయన ధ్వజమెత్తారు. ఒక రైతు పక్షపాతిగా మాజీ సీఎం కేసీఆర్ రైతులకు ఎంతో మేలు చేశారని ఆయన చెప్పారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ పై ఇచ్చిన హామీలను నెరవేర్చేదాక ఉద్యమాలను కొనసాగిస్తామని ఆమె హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డికి మైకు ఉంటే కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావును తిట్టడమేగా పనిగా పెట్టుకున్నారని ఆమె అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, క్యామ మల్లేష్ ,మాజీ హోంమంత్రి మహమ్మద్ అలీ, మాజీ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, యాదవ్ జైపాల్, అంజయ్య యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్తీక్ రెడ్డి, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు చిలకమర్రి నరసింహ, మహేశ్వరం, కందుకూరు పిఏసిఎస్ చైర్మన్లు మంచే పాండు యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జయేందర్, ఆంగోత్ రాజు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, నాయకులు హనుమగల్ల చంద్రయ్య,




జెల్లల లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సామెల్ రాజు, కరోల్ల చంద్రయ్య ముదిరాజ్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయులది ప్రత్యేక స్థానం

## - 317 జీవో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులకు అతి తొందరలోనే న్యాయం చేస్తాం
## - డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పినాం.. నిర్వహించాం
## - ఉపాధ్యాయుల సంక్షేమానికి సంబంధించిన వాటిని ఒకటి తర్వాత ఒకటి అమలు చేసే కార్యచరణ తీసుకుంటాం
## - ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





చేవెళ్ల, అక్టోబర్ 05 (నిజం న్యూస్) : ఉపాధ్యాయులకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉంటుందని, ఎవరికీ దొరకని గౌరవం ఒక ఉపాధ్యాయుడికే దొరుకుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ గేట్ సమీపంలోని పద్మావతి కన్వెన్షన్ హాలులో చేవెళ్ల నియోజకవర్గంలోని ఐదు మండలాల ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమాన్ని కళాకారులచే ఆటపాటలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు హాజరయ్యారు. వీరు మొదటగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలంకరణ చేశారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయులకున్న గౌరవం ఎవరికి ఉండదని, ఒక ఉపాధ్యాయుడే అన్ని రంగాలలో గొప్ప వ్యక్తులను తయారు చేస్తాడని, అదేవిధంగా ఉపాధ్యాయుడే మరో ఉపాధ్యాయుడిని తయారు చేస్తారన్నారు. ఆఖరకు మమ్మల్ని (ప్రజాప్రతినిధులను) కూడా ఉపాధ్యాయులే తయారు చేశారని ఉపాధ్యాయులను కొనియాడారు. నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో బలోపేతం చేసే దిశగా విద్యాశాఖ సమీక్ష చేస్తుందన్నారు. ప్రపంచ దేశాలకు సంబంధించిన ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరిసమానంగా ఉండే విధంగా మన కరిక్యులమ్ ఉండాలి, దానితో పాటు విద్యాబోధన ఉండాలి, దానితో పాటు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉండాలనే ఆలోచన దృక్పథంతో క్యాబినెట్ సబ్ కమిటీ ముందుకు నడుస్తుందన్నారు. ఉపాధ్యాయులు కూడా వారి వారి ఆలోచనలతో సబ్ కమిటీ ముందుకు రావాలన్నారు. అదేవిధంగా 317 జీవోతో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులకు అతి తొందరలోనే న్యాయం చేస్తామన్నారు. అధికారంలోకి రాగానే కొత్తగా డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పినామని, చెప్పిన మాట ప్రకారం డీఎస్సీ నిర్వహించామన్నారు. పండగ తర్వాత పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులు రానున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి సంబంధించిన వాటిని ఒకటి తర్వాత ఒకటి అమలు చేసే కార్యచరణ తీసుకుంటామని, ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం ఎక్కడ కూడా నిర్వహించలేదని ఇటువంటి మంచి ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి మనోహన్ రెడ్డిలు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు కనీసం 150 నుంచి 200 గజాల స్థలాన్ని ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి మంత్రి తీసుకు వెళ్లాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులందరికీ శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీవో సాయిరాం, తహశీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, ఆయా మండలాల తహశీల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పామెన భీం భరత్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి, జడ్పీటీసీ మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, పీఎసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మర్పల్లో కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు వీరెందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, డైరెక్టర్ నరేందర్, నాయకులు పడాల రాములు, టేకులపల్లి శ్రీనివాస్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఐదు మండలాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బహుజన బతుకమ్మను విజయవంతం చేద్దాం

## - గద్దర్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీఎల్ యాదగిరి.



మహేశ్వరం, అక్టోబర్ 5 నిజం, న్యూస్ ప్రతినిధి:రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ బహు జన బతుకమ్మ ఉత్సవాలను విజయ వంతం చేయాలని అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, గద్దర్ అభిమానుల సంఘం, జజ్జనక కళా మండలి,గద్దర్ దళం కోరుతున్నాయని గద్దర్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీఎల్ యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న హత్యచారాలను నిరసి స్తూ స్త్రీలు గౌరవ%శీ%గా జీవించే హక్కును చాటి చెబుతు బహుజన బతుకమ్మను పాటలతో పేదల పెద్దక్క,అరుణోదయ విమలక్క సాంస్కృతి క సమాఖ్య బహుజన నిర్మాణ కమిటి వివిధ ప్రజా దళిత సంఘాల ఆధ్వర్యం లో బహుజన బతుకమ్మను ప్రారంభిచ డం జరిగిందనీ ఆయన తెలిపారు. అందుకే చైతన్యవంతమైన తెలంగాణ సమాజం వివక్ష నుంచి స్త్రీలను పర్యావరణ విధ్వంసం నుంచి రక్షించడానికి సాగుతున్న బహుజన బతుకమ్మ ఉద్యమ%శీ%లో భాగం కావాల ని విజ్ఞప్తి చేస్తూన్నా మనీ ఆయన తెలిపారు. ఇప్పటికే 2010లో తెలంగాణ బిల్లు పెట్టాలనే అంశంతో మొదలైన వనరుల విధ్వసాంన్ని చేరు వులు,కుంటలు,మద్యం,మత్తును అంట రానితనాన్ని,యూరేనియంతవ్వకాలను పకృతి వ్యవసాయాన్ని,ఎత్తి పడుతూ వచ్చిందే బహుజన బతుకమ్మ అని ఆయన చెప్పారు. స్త్రీలపై లైంగిక హత్యాచారాలకు నిరసన గా గుండెలు బాదుకొకమ్మ - గుతుపలం దుకోవమ్మ " బహుజన బతుకుకమ్మ



అంటే " పూల కావాత్ - స్త్రీల కావాత్ " అంటూ పిలుపునిస్తుందనీ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కే.డి.రమేశ్, జి.రాజయ్య, సి.యల్. కృష్ణ, బంటు వెంకటేష్, రైల్వే బాలరాజ్, ఏ. అవిలయ్య, వరంగల్ గద్దర్ సాంబ య్య డోలాక్ విజయ్,నల్లమల్ల మురళి, మెదక్ సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.